
సాక్షి 24|7 హైదరాబాద్
మంగళవారం 29-8-2017

జలవెల!



నీరు లేక ఎండిపోయిన హిమాయత్‌సాగర్

- నిండని జంట జలాశయాలు
- ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లలోకి ఇన్‌ఫ్లో నిల్
- ఎగువ ప్రాంతాల్లో 20 శాతం తక్కువ వర్షపాతం నమోదు
- ఒక్క అడుగే చేరిన నీరు...
- నాగార్జునసాగర్‌కూ పెరగని ఇన్‌ఫ్లో..

దశాబ్దాలుగా చారిత్రక హైదరాబాద్ నగర దాహార్తిని తీరుస్తోన్న జంటజలాశయాలు దయనీయంగా మారాయి. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లు జల సిరులు లేక వెలవెలబోతున్నాయి. ఈ ఏడాది జూన్ తొలి వారం నుంచి ఇప్పటి వరకు ఈ జలాశయాల్లో కేవలం ఒక్క అడుగే నీరు చేరింది. ఎగువ ప్రాంతాల్లో 20 శాతం వర్షపాతం తక్కువగా ఉండడమే ఇందుకు కారణం. ఉస్మాన్‌సాగర్ గరిష్ట మట్టం 1790 అడుగులు కాగా ప్రస్తుతం 1776.720 అడుగుల మేర నీటి నిల్వలున్నాయి. హిమాయత్ సాగర్‌లో గరిష్ట మట్టం 1763.500 అడుగులు కాగా ప్రస్తుతం 1745.240 అడుగుల మేర నీరుంది. ఈ జలాశయాల్లో పూర్తిస్థాయిలో నీటిమట్టాలు లేనందున నగర తాగునీటి అవసరాలకు నీటిని తరలించడం లేదు. జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలోనూ నీటినిల్వలు తగ్గాయి. - సాక్షి, సిటీబ్యూరో

- వివరాలు 6లో



కాజల్..

ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగిన ఓ ఈవెంట్‌లో అందాల తార కాజల్ తళుక్కుమంది

- సెంటర్‌స్ప్రెడ్‌లో

భళా.. బోడుప్పల్!

- కొత్త మున్సిపాలిటీలో ప్రగతి పరుగులు
- మౌలిక సదుపాయాల కల్పనలో ముందంజ
- ఆన్‌లైన్‌లో పారదర్శకంగా పౌరసేవలు
- ఆదర్శప్రాయంగా బోడుప్పల్ మున్సిపాలిటీ



సుందరంగా మారిన బోడుప్పల్‌లోని అంబేడ్కర్ చౌరస్తా

నగర శివార్ల రూపురేఖలు మారిపోతున్నాయి. మున్సిపాలిటీలుగా అవతరించిన గ్రామాలు పట్టణాలుగా మారుతున్నాయి. మౌలిక వసతులు పెరగడం..రోడ్లు, పార్కులు, మంచినీటి వసతులు మెరుగుపడడంతో ఏడాదిలోనే ఎంతో అందంగా తయారయ్యాయి. వీటిలో బోడుప్పల్ మున్సిపాలిటీ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. సోషల్ మీడియాను ఉపయోగించడం.. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించడం, పారిశుధ్యం తదితర రంగాల్లో గణనీయమైన మార్పులు సాధించడం ద్వారా బోడుప్పల్ మున్సిపాలిటీ ప్రగతికి ప్రతీకగా మారింది. - సాక్షి, సిటీబ్యూరో

- వివరాలు 9లో

ఫీవర్..

నగరంలో వ్యాధులు విజృంభిస్తున్నాయి. జ్వరం, జలుబు, దగ్గు తదితర రోగాలతో జనం ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. దోమలు తీవ్రంగా ఉండడంతో డెంగీ, మలేరియా ప్రబలుతున్నాయి. నల్లకుంటలోని ఫీవర్ ఆస్పత్రికి సోమవారం రోగులు పోటెత్తారు. గంటల తరబడి ఓపీ వద్దే పడిగాపులు కాశారు.

2లో



సోషల్ మీడియాను వినియోగించుకోవాలి

సుల్తాన్‌బజార్: ప్రభుత్వం సోషల్ మీడియా సహాయంతో ప్రజలకు సేవలందిస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్‌రావు అన్నారు. బీజేవైఎం ఆధ్వర్యంలో సోమవారం హనుమాన్‌టేకిడిలోని శ్రీప్రగతి మహావిద్యాలయంలో సోషల్ మీడియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ సత్తా చాటేందుకు సోషల్ మీడియాను విరివిగా ఉపయోగించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. మీడియా బీజేపీని మతతత్వ పార్టీగా చిత్రీకరిస్తోందని ఆరోపించారు. విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ ట్విటర్ ద్వారా ఎన్నో సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు. బీజేపీ కార్యకర్తలు సామాజిక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిషన్ తెలంగాణ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలకు సోషల్ మీడియాపై శిక్షణనిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజాసింగ్‌లోథ, బీజేవైఎం జాతీయ కార్యదర్శి మహిపాల్, రాష్ట్ర అధ్యక్షులు భరత్‌గౌడ్, నగర అధ్యక్షులు వినయ్‌కుమార్, శైలేందర్ యాదవ్, రాకేశ్, పాండుయాదవ్, అరుణ జ్యోతి, గౌతం, పవన్ పాల్గొన్నారు.

పెండింగ్ కేసులపై జారీ చేసిన సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలి


మాట్లాడుతున్న సంఘం ప్రతినిధులు

సుల్తాన్‌బజార్: 2012కు ముందునాటి పెండింగ్ కేసులన్నింటినీ 2018 మార్చి నాటికి పూర్తి చేయాలని ఉమ్మడి హైకోర్టు జారీ చేసిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని భారత ప్రజా న్యాయవాదుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి న్యాయవాది డి.సురేశ్‌కుమార్ డిమాండ్ చేశారు. దీనిని వ్యతిరేకిస్తూ మంగళవారం అన్ని కోర్టుల్లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపాలని పిలుపునిచ్చారు. హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ కేసులను సత్వరమే ముగించాలని ఉమ్మడి హైకోర్టు జారీ చేసిన సర్క్యులర్‌తో సుదీర్ఘకాలంగా ఎన్నో కారణాలతో పెండింగ్‌లో ఉన్న కేసులు మరుగునపడే అవకాశముందని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టులో తగినంత మంది న్యాయమూర్తులు లేరన్నారు. 69 మంది జడ్జీల అవసరం ఉన్నప్పటికీ, 36 మంది మాత్రమే ఉన్నారన్నారు. దీంతో అనేక ఏళ్లుగా చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సెప్టెంబర్ 1న విధులను బహిష్కరించి న్యాయవాదులందరూ సమ్మె చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వెంకన్న, దశరథ్, భల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ.. సుస్తీ

బస్తీకి సుస్తీ చేసింది. ఓవైపు ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అనేక మంది దగ్గు, జలుబు, వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. మరోవైపు బస్తీలు మురుగు నీటిలో చిక్కుకొని దోమలు విజృంభించి డెంగీ, మలేరియా వ్యాపిస్తున్నాయి. ఇంకోవైపు స్వైన్‌ఫ్లూ మృత్యుఘంటికలు మోగిస్తోంది.

– సాక్షి, సిటీబ్యూరో/నల్లకుంట


ఫీవర్‌లో మందుల కోసం ఫార్మసీ కౌంటర్ వద్ద బారులు

- వర్షాలతో ప్రబలుతున్న వ్యాధులు
- డెంగీ, మలేరియా, స్వైన్‌ఫ్లూతో బాధపడుతున్న బస్తీవాసులు
- ఉస్మానియా, గాంధీ, ఫీవర్ ఆస్పత్రులకు పోటెత్తిన బాధితులు
- అందుబాటులో లేని సీనియర్లు.. ఆందోళనలో రోగులు

వ్యాధుల విజృంభణతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఎప్పటికప్పుడు బస్తీల్లో ఫాగింగ్ నిర్వహించాల్సిన జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ విభాగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ ఏడాది ఇప్పటి వరకు గ్రేటర్ పరిధిలో 93 మలేరియా కేసులు నమోదు కాగా, 54 డెంగీ కేసులు, 690 స్వైన్‌ఫ్లూ కేసులు నమోదయ్యాయి. కేవలం శని, ఆదివారాల్లోనే 15 కేసులు నమోదు కావడం వ్యాధి తీవ్రతను ప్రతిబింబిస్తోంది.

ఆస్పత్రులకు పరుగులు..

నగరంలోని ప్రధాన ఆస్పత్రులన్నింటికీ సోమవారం జ్వరపీడితులు పోటెత్తారు. గాంధీ అవుట్ పేషంట్ విభాగానికి అత్యధికంగా 3,500 మంది రాగా, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి ఓపీ విభాగానికి 2,500 మంది వచ్చారు. ఇక ఫీవర్ ఆస్పత్రికి అత్యధికంగా 1276 మంది బాధితులు వచ్చారు. సాధారణ రోజులతో పోలిస్తే ఆస్పత్రికి రోగులు పోటెత్తారు. ఫీవర్‌లో ఓపీ సమయం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది. బాధితులు మాత్రం ఉదయం 7:30 గంటల నుంచే క్యూలైన్‌లో వేచి ఉంటున్నారు. ఈ సమయంలో సీనియర్ వైద్యులు అందుబాటులో ఉండటం లేదు. జూనియర్లు కూడా ఆలస్యంగా వస్తుండటంతో బాధితులు గంటల తరబడి క్యూలైన్‌లోనే నిలబడాల్సి వస్తోంది. ఇక మందుల కోసం ఫార్మసీ కౌంటర్‌కు వెళ్తే అక్కడ కూడా అదే దుస్థితి. ఉదయం ఏమీ తినకుండా వైద్య పరీక్షల కోసం ఆస్పత్రికి వచ్చిన వారిలో అనేక మంది బీపీ, షుగర్‌తో బాధపడుతుంటారు. ఎక్కువ సమయం ఓపీలో వేచి ఉండాల్సి వస్తుండటంతో వీరిలో కొంత మంది స్పృహ తప్పి పడిపోతున్నారు.

ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయాలి



నెల రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాను. వైద్యం కోసం ఫీవర్‌కి వచ్చాను. ఉదయం 8:45 గంటలకు క్యూలైన్‌లో కూర్చున్నాను. గంట గడిచినా క్యూలైన్ ముందుకు కదలడం లేదు. సీరియస్‌గా ఉన్న వారి కోసం ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

– ఇక్బాల్, ముషీరాబాద్

కౌంటర్లు పెంచాలి



ఉదయం 8:30 గంటలకు క్యూలైన్‌లో నిల్చున్నాను. వైద్యుడు రాసిన మందుల చీటి తీసుకొని ఫార్మసీకి వెళ్తే అక్కడ అదే దుస్థితి. అనారోగ్యంతో ఉన్న వారు గంటల కొద్దీ సమయం క్యూలైన్‌లో వేచి ఉండాలంటే ఇబ్బందిగా ఉంటుంది.

– అబ్దుల్ అలీం, మలక్‌పేట

సీనియర్లు లేరు..



సీనియర్ వైద్యులు ఓపీలో ఉండడం లేదు. జూనియర్లు చూసి మందులు రాస్తున్నారు. వారికి సరైన అనుభవం లేక వ్యాధిని గుర్తించి, సరైన మందులు రాయలేకపోతున్నారు.

– సునీత, కిషన్‌బాగ్

రాష్ట్రంలో డేరా బాబా పాలన


మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

కూకట్‌పల్లి: రాష్ట్రంలో డేరా బాబా పాలన సాగుతోందని టీడీపీ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేపీహెచ్‌బీ కాలనీ బస్‌స్టాప్‌లో టీడీపీ జెండా దిమ్మెను కూల్చి వేయగా, దానిని పునర్నిర్మాణం చేసి సోమవారం జెండా ఎగరవేశారు. దీనికి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డేరా బాబా అరాచకాలకు ఫుల్‌స్టాప్ పడిందని, త్వరలోనే రాష్ట్రంలోని డేరా బాబాల అరాచకాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మూడేళ్లలో ఒక్క హామీనీ నెరవేర్చలేదని, దీన్ని ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు సుభాష్ యాదవ్, కార్పొరేటర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యం


పార్టీలో చేరుతున్న స్థానికులు

బోడుప్పల్: బహుజనులంతా ఐక్యంగా ఉండి రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకెళ్లాలని అభివృద్ధి భారత్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వేముల కృష్ణ అన్నారు. బోడుప్పల్ వివేకానందనగర్‌లో పార్టీ జిల్లా యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం పలువురు పార్టీలో చేరారు. ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ ఫలాలు పేద, మధ్య తరగతి ప్రజలకు అందడం లేదన్నారు. అంబేడ్కర్ కలలను సాకారం చేసేందుకు కృషి చేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఆకాశవాణి సేవలు నిరుపమానం

సాక్షి, సిటీబ్యూరో: తెలుగు సాహిత్యం, భాషా వికాసానికి ఆకాశవాణి చేసిన సేవలు నిరుపమానమని నటుడు, రచయిత గొల్లపూడి మారుతీరావు అన్నారు. సాహిత్య అకాడమీ, ఆకాశవాణి, తెలంగాణ భాషా సాంస్కృతిక ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న రెండు రోజుల సెమినార్ సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవులపల్లి, దాశరథి, బుచ్చిబాబు, గోపీచంద్, మునిమాణిక్యం, రావూరి భరద్వాజ, పింగళి లక్ష్మీకాంతం తదితర ఎందరో సాహితీవేత్తలు ఆకాశవాణికి తమ సేవలందించారని గుర్తు చేశారు. అలా ఆకాశవాణి భాషా సాహిత్యాలకు ఒక ఒరవడి దిద్దిందన్నారు. ఆకాశవాణి సేవలను గుర్తు చేస్తూ ఈ సెమినార్ ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. తొలిరోజు శ్రవణ భాషా వైశిష్ట్యం, రేడియో నాడు–నేడు, రేడియోను తీర్చిదిద్దిన సాహితీమూర్తులు, రేడియో నాటకం, కథ, కవిత్వం అంశాలపై డాక్టర్ పీఎస్ గోపాలకృష్ణ, ఇంద్రగంటి శ్రీకాంత శర్మ, గొల్లపూడి మారుతీరావు, ఓలేటి పార్వతీశం పత్రాలు సమర్పించారు. సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి అధ్యక్షులు ఆచార్య ఎన్.గోపీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మారుతీరావు

ఇంకా అదే వేదన

- మూడు రోజులైనా తగ్గని ముంపు
- మళ్లీ వర్షం పడితే పరిస్థితి మరింత దారుణం
- భయం గుప్పెట్లో దీప్తిశ్రీనగర్, మదీనాగూడ వాసులు

మియాపూర్ : వరద ముంపునకు గురైన దీప్తీశ్రీనగర్, మదీనాగూడ వాసులు ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. జలమయమైన అపార్ట్‌మెంట్ సెల్లార్లలో మూడు రోజులైనా నీరు తగ్గకపోవడం అధికారుల పనితీరుకు అద్దంపడుతోంది. దీప్తీశ్రీనగర్ పై భాగంలో ఉన్న పటేల్ చెరువు నుంచి జోరుగా వరద నీరు పోటెత్తడం, దీనికి తోడు నాలాలు ఇరుకుగా మారడం, కబ్జాలకు గురికావడంతో రోడ్డుపైన, అపార్ట్‌మెంట్లలోకి వరదనీరు ఏరులై పారుతోంది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షంతో వరద ముంపునకు గురై జనజీవనం అస్తవ్యస్తంగా తయారైంది.


మదీనాగూడలోని ఓ అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో వరదనీరు

కాలనీ వాసుల బిక్కు..బిక్కు..

ఆకాశంలో కమ్ముకుంటున్న దట్టమైన మేఘాలతో దీప్తీశ్రీనగర్‌లోని సీబీఆర్ ఎస్టేట్, దుర్గా ఎన్‌క్లేవ్, శ్రీకృష్ణదేవారాయ కాలనీ, మదీనాగూడలోని రామకృష్ణానగర్ కాలనీవాసులు భయం గుప్పిట్లో గడుపుతున్నారు. మళ్లీ జోరుగా వర్షాలు కురిస్తే తమ పరిస్థితి మరింత దుర్భరంగా తయారవుతుందని ఆందోళనకు గురవుతున్నారు. అయితే, అధికారులు మాత్రం మళ్లీ భారీ వర్షం పడితే ముంపునకు గురికాకుండా ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు చేయలేదు.

నాలాల కబ్జాలతోనే ముంపు ...

వరద ముంపునకు నాలాల కబ్జానే ప్రధాన కారణమని స్థానికులంటున్నారు. బిల్డర్లు, బడాబాబులు నాలాలను ఆక్రమించి భవనాలు నిర్మించడంతోనే ఈ పరిస్థితి నెలకొందంటున్నారు. నాలాలు కబ్జాలు కావడంతో గతేడాది ముంపునకు గురికాని అపార్టుమెంట్లను కూడా ఈసారి వరద నీరు ముంచెత్తిందని సామాన్యులు వాపోతున్నారు. దీంతో తమ కష్టార్జితంలో పైసా పైసా కూడబెట్టి అపార్టుమెంట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన, ఇళ్లు నిర్మించుకొన్న తాము వాటిలో నివాసం ఉండే పరిస్థితి లేకుండాపోయిందంటున్నారు. నాలాల పై నిర్మించిన అక్రమ భవనాల జోలికి అధికారులు వెళ్లకుండా పటేల్ చెరువు నుంచి దీప్తీశ్రీనగర్ వైపు వచ్చే నాలాను పక్కదారి గుండా వేయడానికి చర్యలు చేపట్టడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

45 అడుగుల నాలా.. పది అడుగులకు...

మియాపూర్ ప్రాంతంలో మీదికుంట, రామసముద్రం, గురునాథం చెరువు, పటేల్ చెరువు, రేగుల కుంట, కాయిదమ్మకుంట, ఈర్ల చెరువు నుంచి గంగారం చెరువుకు వచ్చే నాలా 10 కిలో మీటర్ల పొడవు ఉంటుంది. ఈ నాలా అడుగడుగునా కబ్జాకు గురికావడంతో 45 అడుగుల నాలా పది అడుగులకు, మరికొన్ని చోట్ల మూడు అడుగులకు తగ్గిపోయింది. దీంతో నాలాల చుట్టు పక్కల ఉన్న కాలనీలు దీప్తీశ్రీనగర్, మదీనాగూడ చుట్టుపక్కల ప్రాంతాలు వర్షం వచ్చినప్పుడల్లా వరద నీటి ముంపునకు గురవుతున్నాయి.


సెల్లార్‌లో నీరు చేరడంతో ఓ కుటుంబం అవస్థలు...


షాపుల్లోకి చేరిన నీరు

బోరుమంటున్న వ్యాపారులు .....

మదీనాగూడలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న యశోద ఫెరల్స్, తులసి చాంబర్ కాంప్లెక్స్ ఇంకా వరద ముంపులోనే ఉంది. సెల్లార్‌లలో నీరు చేరడంతో తమకు లక్షల్లో నష్టం వాటిల్లిందని వ్యాపారులు బోరుమంటున్నారు. దీనికి కారణం రెండు కాంప్లెక్స్‌ల మధ్య నాలాను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టమే.

ఎంకెప్పటికి పూర్తి చేస్తారు?


దుర్గం చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్ జనార్దన్‌రెడ్డి

మాదాపూర్: దుర్గం చెరువు వద్ద గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్ రెడ్డి సోమవారం పరిశీలించారు. అసంపూర్తిగా పనులను చూసిన ఆయన ఇంకెప్పటికి పూర్తి చేస్తారని మండిపడ్డారు. వెంటనే కోనేరు పనులు పూర్తి చేసి నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం దుర్గం చెరువు ఎల్‌ఎన్‌టీలో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ మమత, తదితరులు ఉన్నారు.

సొసైటీలో సభ్యత్వం తీసుకున్న వారికే ఇళ్ల స్థలాలు


మాట్లాడుతున్న సత్యనారాయణ గౌడ్, బలరామ్

కాచిగూడ: ఏపీ ఎన్‌జీఓస్ గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీలో సభ్యులుగా ఉన్నవారందరూ హైకోర్టు బెంచ్ ఆదేశాల మేరకు వెంటనే సభ్యత్వం తీసుకోవాలని భాగ్యనగర్ టీఎన్జీఓస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.సత్యనారాయణ గౌడ్, కార్యదర్శి పి.బలరామ్ తెలిపారు. సోమవారం నారాయణగూడలోని అసోసియేషన్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ... సొసైటీలో ఇప్పటి వరకు సభ్యులుగా ఉండి సర్వీసులో ఉన్నవారిలో సభ్యత్వం తీసుకున్నవారిని మాత్రమే ఇళ్ల స్థలాలల కేటాయింపులో పరిగణలోకి తీసుకుంటామన్నారు. దసరా పండుగ లోగా ఉద్యోగులందరికీ తీపి కబురు రానుందని, అందువల్ల ఆలస్యం చేయకుండా సొసైటీలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. వివరాలకు సెల్: 9849905765, 9849379255.

జీఎస్‌టీ నుంచి చింతపండును మినహాయించాలి

టామరిండ్ ట్రేడర్స్ అసోసియేషన్

చాదర్‌ఘాట్: జీఎస్‌టీ నుంచి చింతపండును మినహాయించాలని తెలంగాణ టామరిండ్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దడువై ప్రకాశ్‌రావు, ముఖ్య సలహాదారు దడువై రాఘవేందర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం మలక్‌పేట గంజ్‌లోని మర్చంట్స్ కార్యాలయంలో జరిగిన సమావేశం వారు మాట్లాడుతూ... చింతపండు, బెల్లం, అల్లం ఉత్పత్తులకు ఇచ్చిన వ్యాట్ నుంచి మినహాయింపును గుర్తు చేశారు. అదేవిధంగా జీఎస్‌టీ నుంచి చింతపండుకు కూడా మినహాయింపు ఇవ్వాలని కోరారు. చింతపండుపై జీఎస్‌టీ మినహా యింపు కోసం కేంద్ర మంత్రి దత్తాత్రేయ, రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సోమేశ్ కుమార్, రాష్ట్ర జీఎస్‌టీ కమిషనర్ అనిల్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా చర్యల తీ సుకుంటామని హామీ ఇచ్చారని అసోసియేషన్ నాయకులు తె లిపారు. సమావేశంలో రాష్ట్ర టామరిండ్ ట్రేడర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణ, కోశాధికారి అశోక్, సెక్రటరీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సెల్ఫీ విత్ ఎకోగణేశా

మట్టి గణపతిని పూజించండి.. బంగారం గెలవండి



మట్టి వినాయక విగ్రహాల్ని పూజిద్దాం. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మట్టి గణేశునికి జేజేలు పలుకుదాం. మీ ఇంట్లో, వీధిలో లేదా మీ అపార్ట్‌మెంట్‌లో లేదా మీ కాలనీలో మట్టిగణపతిని ప్రతిష్ఠించండి. 'ఆలివ్ మిఠాయి–సాక్షి' అందించే బంగారాన్ని గెలుచుకోండి. మీ ఎకోగణేశాతో సెల్ఫీ దిగి

97050 12000

వాట్సప్ నంబర్‌కు పంపండి. ఫొటోల్ని పబ్లిష్ చేస్తాం. అయితే ఫొటోల ఎంపికలో పూర్తి నిర్ణయాధికారం 'సాక్షి'దే. ఫొటోతో పాటు మీ చిరునామా, సెల్ నంబర్ పంపడం మరిచిపోకండి. గణేశ్ నిమజ్జనం తర్వాత లక్కీడిప్ ద్వారా విజేతల్ని ప్రకటించి బహుమతులు అందజేస్తాం.

మట్టి మేలు తలపెట్టవోయ్

స్ట్రాటజిక్ ఇంప్లాంట్ పద్ధతిలో శాశ్వత పళ్లు ఏర్పాటు...



పళ్లను అమర్చిన యువకుడితో ఆపిల్ తినిపిస్తున్న దంత వైద్యుడు దిలీప్‌కుమార్

సోమాజిగూడ: కింది వరుస పళ్లు మొత్తం కోల్పోయిన 27 ఏళ్ల యువకుడికి స్ట్రాటజిక్ ఇంప్లాంట్ పద్ధతిలో 72 గంటల వ్యవధిలో మొత్తం పళ్లను శాశ్వతంగా ఏర్పాటు చేసినట్లు పంజగుట్టలోని హైదరాబాద్ స్మైల్స్ డెంటల్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ దిలీప్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆసుపత్రిలో ఆయన విలేకులతో మాట్లాడుతూ.. కర్నూల్‌కు చెందిన 27 ఏళ్ల యువకుడు జనరలైజ్డ్ పెరియోడొనటిటీస్ అనే వ్యాధితో ఏడాది వ్యవధిలో కింది వరుస పళ్లను కోల్పోయాడన్నారు. దీంతో అతను తమ ఆసుపత్రిని సంప్రదించగా జర్మనీకి చెందిన సరికొత్త టెక్నాలజీ 'స్ట్రాటజిక్ ఇంప్లాంటాలజీ' పద్ధతిలో కేవలం 72 గంటల వ్యవధిలో మొత్తం పళ్లను అమర్చామన్నారు. మూడవ రోజు నుంచి రోగి అన్ని రకాల ఆహారాలు తీసుకోవచ్చని, ఈ పద్ధతిలో పళ్లను తీసిపెట్టుకోవాల్సిన అవసరముండదని, శాశ్వతంగా ఫిక్స్ అయిపోతాయన్నారు. కాన్సర్ సహాపలు రకాల ఆరోగ్య సమస్యలతో పళ్లను కోల్పోయేవారికి ఈ పద్ధతి ఒక వరమన్నారు.



VEHICLE FOR SALE

■ **4 TATA ACE, 2 Dost and 3 407** Available for Sale. For Details Contact. Gujjari Gardens, Quthbullapur. 9334116963. [H-693628]



■ **CA-IPCC-2nd** గ్రూప్ (ఇదే ఎటెమ్ట్‌లో తప్పక పాసయ్యే విధంగా) ట్యూషన్ ప్రోగ్రామ్! కాన్ఫిడెన్స్‌తో సంప్ర॥ AK's ఆనంద బాగ్ మల్కాజ్‌గిరి, Hyd-47 ఫోన్: 9703558265 [HA-48542]

■ **SSC/Inter Pass/Fail Join Degree,** BA, B.Com, B.Sc, PG (All) Open 10th/Inter one sitting PRR College, Koti. 9246162339 DSNR 9848389369. [H-785088]

SPOKEN ENGLISH

■ **30 Days Free Spoken English** Course by Faculty Factory Balaram Consultancy Services facultypoint@gmail.com. 9885526890. [HA-2333]

TUITIONS

■ **Maths 99 Academy Home** Tuitions 1-X/ Inter/ IIT/ Eamcet/ B.Tech/ Degree/ Diploma/ GRE/ GMAT/ Arithmetic: 8297797077 [H-693623]



■ అభివృద్ధి చెందుతున్న చోట పెట్టుబడి పెట్టండి అధిక రాబడి పొందండి. HYD- వరంగల్ హైవేలో ఆలేరు వద్ద ప్రగతి రిసార్ట్స్ వారి DTCP వెంచరులో ప్లాట్లు కలవు. Ph: 93917 72345 [G-617319]

BUILDING CONSTRUCTION

■ **HMDA/ GHMC/ DTCP... Building Plans** & Designs, Layout Permis sions, online Submissions/ Approvals, LRS Shortfalls. 9030745554. [H-693240]

FARM HOUSE FOR SALE

■ **Unique Concept 1/2 Acre Farm House.** 1000 Sft. Villa. 50 Farms on 32 Acre Club House Swimpool. 15000 Trees Planted 30 Mints from APPA Junction. Ph:9866669768. [H-693495]

FLAT FOR SALE

■ **SFT** 2,800/లకే ఇంటర్నేషనల్ Airport (VJA) IT Park వద్ద కీసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్ట్‌నర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2 & 3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 94401 20033, 73372 43565 [B-1106]

HOUSE FOR SALE

■ **Indp. Duplex** హౌస్ **HMDA Lay** out 25L to 50L. 5 KM from ఆదిబట్ల, IT కంపెనీస్, Nr. ORR, లోన్స్ B.భీమ్ రెడ్డి. 9700974808, 8885060742 [HA-8270]

■ **Indp. 2 BHK 19,90,000/- Nr. Hayath nagar** Gated Comm. with all Developments Loans. HMDA LRS R.Laxma Reddy. 9290009902, 9441091936, 8019622225. [H-691027]

LAND FOR SALE

■ **Road Facing Fencing 2 Acr, 5 Acr** land for sale in Yacharam Nandhiva naparthi, Nizampet, Pragathi Nagar Flat for Sale. 8686353486 [H-618941]

PLOT FOR SALE

■ అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న యాదగిరి గుట్టలో సకల సౌకర్యాలుగల హైవే ఫేసింగ్ లేఅవుట్స్ లో ప్లాట్లు EMI అవకాశం (మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను. జీతం+ కమీషన్). 9949230370. [H-693978]

■ మౌలాలి, ఇండస్ట్రియల్ ప్లాట్ 1023 Sq.Yds నార్త్/ వెస్ట్ కార్నర్ ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర: 9849619544. [H-693685]

■ రాజేంద్రనగర్‌కు శంషాబాద్‌కు దగ్గరలో రంగారెడ్డి జిల్లానందు లోకల్ బస్సుల 100 గ॥ 1,50,000/- మాత్రమే EMI, ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ, @ Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టార్‌బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్. Ph: 9849973149, 23739969. [HA-6892]

■ **Adibatla HMDA** అప్రూవ్డ్ **All** డెవలప్డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-1550]

■ ఇల్లు కట్టు కోవడానికి 100 గం॥ 95 వేలకే బుకింగ్ 9 వేలకే & 9000x10 నె॥ Nr. ఎయిర్ పోర్ట్ @ షాద్‌నగర్, నీయర్ సువర్ణ భూమి. ఫోన్: 9553877779 [HA-5832]

■ షాద్‌నగర్ టౌన్‌లో 100 గ॥ 1,50,000/- EMI (నెలకు 5 వేలు మాత్రమే) ఫ్రీ రిజి॥, సైట్ విజిట్ ఫ్రీ, సంప్ర: Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టార్ బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్, Ph: 8185936389, 040-40246023. [HA-6893]

■ 150 గ॥ 15 వేలకే, రిజి॥ & మిగత 6500x16 నె॥ వాయిదాలు, Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణ భూమి. 9505289998 [HA-5831]

■ నూతన రాజధాని అమరావతిలో తక్షణం ఇండ్లు నిర్మించుకొనుటకు తక్కువ ధరలో తాడికొండ గ్రామంలో CRDA Approved Plots కలవు. LP No. 09/GNT/2016. ఫోన్: 9652525050 [H-693841]

■ ఇల్లు కట్టుకోవడానికి 150 గ॥ 1.49 వేలకే. షాద్‌నగర్, సంగారెడ్డి, వికారాబాద్ 7వేలకే బుకింగ్ & మిగితా 7000x20 నెలల వాయిదాలు. 9553877779 [HA-5833]

■ యాదాద్రి టెంపుల్‌కి 1 KM లో DTCP అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో విత్ ఆల్ డెవలప్‌మెంట్స్ ప్లాట్లు కలవు. లాంచింగ్ ఆఫర్ 10గ్రా॥ గోల్డ్ ఫ్రీ. ఫోన్:9951662211. [H-693928]

■ షాద్‌నగర్ మీదుగా నిర్మించబడుతున్న రీజనల్ రింగ్ రోడ్డుకు దగ్గరగా 10 సం॥ ఉచిత సంరక్షణ సకల సౌకర్యాలతో ప్రభుత్వ అనుమతులున్న 4 లక్షల విలువైన గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు కలవు. ఫోన్: 9063896536 [HA-030]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 96403 08635 [B-357]

■ నమ్మండి అందరిలా మేం కాదు 100 బెడ్స్ హాస్పిటల్ రిసార్ట్ 5 టెంపుల్స్ 40 to 120 రోడ్స్ కరెంట్ వాటర్‌తో రెడిగా ఉన్న మా టౌన్‌షిప్‌లో గ॥ 2600 మా॥. 9121793882/ 9951397563 [H-693982]

■ విజయవాడ **NH-5** దగ్గర **K.L. Unive** rsity ఎదురుగా CRDA approved Plots చ॥గ॥కు 8000/- మాత్రమే Limited Plots available. Ph: 9703552277 [H-693795]

■ **N/E Corner Plot 1783 Sq.Yds.** with 3 Sided 40 Ft. Road for Sale at Gandi Maisamma Before ORR Suites for Apts. Cont. 9866568999. [H-691465]

TO-LET

■ **Tarnaka Street No:2, Vijaya** Residency 2nd Floor, 3 BHK Flat No: 202, 24 hrs. Water, Lift, Car Parking 100% Vastu. Contact: 9490134478. [H-693440]

■ **For Infosys/ Genpact Employees** at Pocharam 3 BHK Villas in 6 Acre Gated Community with Club House, Swimpool Generator Backup Must See. 9701087656. [H-693496]

■ **3 BHK, Flat No-3B, Srinidhi** Apartments, Road No.2, Street No.6, West Maredpally, Secunderabad-26, Cont: 9440334415. for Rent. [H-691414]



FOR SALE

■ మయూర్ ఎలక్ట్రానిక్స్. **LED, LCD,** TV'S, Smart Phones, Laptops, AC, Fridge Brand New అమ్మబడును, కొనబడును. Ph: 9618879342, 8297979123. [H-691315]

■ శ్రీ సాయి ఎలక్ట్రానిక్స్ **LED T.V** లు మొబైల్ ఫోన్లు A/C, ఫ్రిజ్‌లు, i ఫోన్లు బ్రాండ్‌న్యూ కొనబడును. సంప్రదించండి. 9705490653, 7702779307. [HA-369]

SAREES & DRESSES

■ కంచిపట్టు, బెనారస్, ఉప్పాడ, ఏక్తా పట్టు, గద్వాల్, నారాయణపేట, కలకత్తా వర్క్ సారీస్, సూరత్ డిజైనర్ సారీస్, నైటీస్, పెట్టికోట్స్, లెగ్గింగ్స్, దుపట్టా & రేమండ్, సియారం, లెనిన్ అన్ని రకాల వస్త్రాలు మరియు చీరలు, తయారీ వ్యయం వద్ద లభిస్తాయి. Opp. మహంకాళి ఆలయం, Sec-bad. ఫోన్: 8498900930, Opp: అంజలి థియేటర్, జనరల్ బజార్. ఫోన్: 7416166752. [HA-963]

ASTROLOGY



■ ఓం శక్తి జ్యోతిష్యం - సమ్మక్క పూజారి - ప్రేమ, పెళ్ళి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు, చెడు ప్రయోగాలు పరిష్కారం. ముఖం, చేయిచూసి జ్యోతిష్యం చెప్పును. టెంపుల్ బస్టాప్. KPHB. 9848163144. [HA-2125]

■ బాబా బషీర్ ఖాన్ వ్యాపారంలో నష్టం, ప్రేమ, వివాహం, విద్య, విదేశీయానం, సంతానం, ఆర్థిక సమస్యలు మొ॥ సమస్యలకై వెంటనే సంప్ర: 9989689194. [H-693865]

■ కేరళ మాంత్రిక జ్యోతిష్యం. మీ ఎటువంటి కఠిన సమస్యయైన 2 గంటలలో పరిష్కారం చూపబడును. 100% గ్యారంటీ. పండిట్ విశ్వనాధ్ భట్. 99637 51033. [V- 596944]

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9550961658. [H-693239]

■ మీ బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీ బంగారం కొనబడు ను. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■ సువర్ణావకాశం తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధర చెల్లించబడును. సంప్రదించండి: DSNR: 9550075465. [H-691417]

■ **(Govt. Regd)** నెలకు అధిక సంపాదన. అగర్‌బత్తి పరిశ్రమను నెలకొల్పండి. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనది మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. ఆర్థికంగా ఉన్నవారు Factory No. 7680885134 [H-693874]

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9885888335. [H-693242]

■ ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంటు కలదు. సంప్ర॥ RJ ఎం॥ప్రై॥- 82978 55042. [R-265]

■ ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంట్ కలదు. సంప్ర॥ బాలాజీ ఎం॥ప్రై॥ 95810 56712. [R-294]

■ **Unique life time Opportunity** "Save ur Health Increase ur Lifes Pam" with wonder full Health Care product. Ph: 7993868172, 7993605976 [HA-48441]

■ **Self Employment Training for** UnEmployees & House Wives can Earn 10K to 20K per Month Balram Consultancy Services. 8977799840. [HA-2335]

■ **Invest in our Business and** Earn upto 15% Benefit per Month (Running 2nd year). Contact: 9705671867. [H-693688]

HEALTH CARE



■ మీ ఇంట్లో మందు త్రాగుటకు బానిసై ఉన్నారా? త్రాగుట మానండి, త్రాగే వారికి తెలియకుండా మాన్పించండి. హోమియో మందు (ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు) సంప్ర: 8099380993. [HA-5830]

HOME NEEDS



PEST CONTROL

■ **Reddorkyns Pest Control:** కాక్రోచ్ జెల్ రూ.499/- చెదలు, ఫర్నీచర్ పౌడర్ రాలుట, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనె టీగలు, దోమలు. 9989956152. [HA-48309]

PERSONAL CARE



OLD AGE HOME

■ కల్వరి హోంకేర్ & ఓల్డేజ్‌హోం వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయడానికి వంట చేయడానికి, పిల్లల్ని చూసుకోవడానికి పనివారిని పంపగలం. 7093153555, 7032769777. [H-693622]

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కి, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి మానసిక శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య భోజనం, వసతి అతి తక్కువ వ్యయంతో సేవలు. సంప్ర: 9346029991, 8520047454, 9391039990. [H-693438]

■ కాశీలో వృద్ధాశ్రమం నెలకు 7000/- భో॥ వ॥ గంగా నది వద్దున విశ్వనాధునికి దగ్గర కొద్ది మందికి మాత్రమే గీతాప్రచార సమితి. ఫోన్: 8897988391 [H-691037]

TOURS & TRAVELS



■ కాశీలో 9 రోజుల నిద్ర 7000/- మాత్రమే భో॥ వ॥ శ్రీలంక శాంభవీదేవి శక్తి పీఠం, రామాయణ యాత్ర హైదరాబాద్ to హైదరాబాద్ ఫ్లైట్ 7 రోజులు, 37,000/- భక్త సురేష్. 8897988391 [H-691038]



■ తెలంగాణ వార్తలు TV చానల్‌లో టెలికాలర్స్ కావలెను. Qly: ఇంటర్/డిగ్రీ (టార్గెట్ 50 Ads) జీ॥ 10,000/- Aramysamma Temple Bus stop. 9394096141 [H-691612]

■ **SODEXO (MNC)** కంపెనీ హైటెక్‌సిటీలో పనిచేయుటకు హౌస్‌కీపింగ్‌బాయ్స్, Pantry, Office Boys కుక్స్ వెంటనే కావలెను. సంప్ర: 7993865616/ 7331139558 [H-691706]

■ మల్కాజ్‌గిరి ఆనంద్‌బాగ్‌లో గల JP Fasshions నందు Marketingగా పని చేయుటకు 16 మంది యువకులు కావలెను. జీతంః 7000 + 3000 +Insetives ద్విచక్ర వాహనం తప్పని సరిగా కలిగి యుండవలెను. అః10th-డిగ్రీ. Ph: 86398 44648. [G-597459]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ KMR రియల్టర్స్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ టీమ్ లీడర్స్ కావలెను & MM, CMM, BDO కావలెను. ఫిక్స్‌డ్ జీతం+ కమీషన్. ఫోన్: 9963384139. [H-691654]

■ టైలరింగ్ 3 నెలల్లో నేర్పించబడును. బాగా నేర్చుకున్న వారికి మా దగ్గరనే వర్క్ ఇవ్వబడును. (M/F టైలర్స్ కావలెను) J.N.T.U. ప్రగతి నగర్. కూకట్‌పల్లి. సంప్ర: 7995322963. [H-691702]

■ గ్రేటర్ హైద్రాబాద్‌లో ఉద్యోగ మేళా యువకులకు అద్భుత అవకాశం డైరెక్ట్ జాబ్ 10,000 to 12,000/- + Inc నో టార్గెట్ Q: 8th to Degree, Age: 18 to 27 Yrs. Ph: 9000295585, 7097759815 [HA-1007]

■ అర్జెంటుగా ప్రముఖ బ్యాంక్ ఏజెన్సీలకై M/F స్టాఫ్ కావలెను. జీతం 10 to 20 q: 10 to PG All ఏరియాస్ F/P టైం. ఫోన్: 9866515853, 9515675540 [HA-53]

■ అనుభవంగల సెక్యూరిటీ గార్డ్స్ మనికొండ, ఫిలిమ్‌నగర్, షేక్‌పేట్, జూబ్లిహిల్స్, ఏరియా లో కావలెను. చదువు SSC, జీతం: 11,000/-. ఫోన్:69996992, 7675980623, 7675980636 [HA-6101]

■ ప్రముఖ బ్యాంక్ DSAలో జాబ్ చేయుటకు Female Telecallers కావలెను. Q: ఇంటర్ & Above సాలరీ+ఇన్సెంటివ్స్. మల్లాపూర్, చిక్కడపల్లి (టుడే ఇంటర్వ్యూ) డైరెక్ట్ జాబ్ 9640656337, 8897460502 [H-691076]

■ అర్జంటుగా ప్రముఖ లిమిటెడ్ కం॥లకై డెలివరీ(బైకర్స్), కా॥సెం॥, HR, Admin, Acnts, కం॥ ఆపరేటర్. D/N. కా॥. Q: 10th-PG, B.Tech, MBA. జీ:Up to 20K. Ph:9666458157 [H-693873]

■ బోడుప్పల్‌లలో ఆఫీస్‌లో పనిచేయటానికి ఆఫీస్ బాయ్స్ కావలెను. & హయత్‌నగర్, ఆటోనగర్‌లలో ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయటానికి సె॥గార్డ్స్ కావలెను. సంప్ర॥ 9700833449, 9010000536 [H-693837]

WANTED

■ డెలివరీ బాయ్స్ కావలెను. అమీర్‌పేట్, షేక్‌పేట్, హఫీజ్‌పేట్, మాదాపూర్, సికింద్రాబాద్, కొత్తపేట ఏరియాలలో పనిచేయుటకు Part Time 4AM-8AM. 7997217773, 9666661872. [H-693790]

■ కొంపల్లి, సుచిత్రకి దగ్గరలో ఉండే సిటీలో అన్ని రూట్లు తెలిసిన బ్యాడ్జి నెంబరు గలవారు Uber (ఊబర్) క్యాబ్ నడుపుటకు డ్రైవర్స్ కావలెను. వీక్లీ పేమెంట్. Ph: 8008645555, 9963500660 [H-693533]

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. హయత్‌నగర్‌లో 7500 +భోజనం, DSNRలో 7500+భోజనం, అమీర్‌పేట్‌లో సె॥గార్డ్స్ 8500+2 మంత్లీఆఫ్స్, సె॥సూ॥వైజర్స్ 12వేలు. 9949830907, 8096779751. [H-693493]

■ క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. ఫంక్షన్ హాల్స్ & స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు పార్ట్ టైం 270/-, ఫుల్ టైం: 550/- డైలీ స్పాట్ పేమెంట్స్ రూం+ ఫుడ్ ఫ్రీ. (కన్సల్టెన్సీ కాదు) 9154097615 [H-691078]

■ బాయ్స్ హాస్టల్‌కు, వంట మాస్టర్, హెల్పర్స్, డ్రైవర్స్, ఆయాలు, 24Hrs, అన్వేషి న్యూస్ చానెల్‌కు AP, TS, HYD లో రిపోర్టర్లు, యాంకర్లు, ఆ॥ బాయ్స్, (చదువు లేకున్నా), జీ: 6-15 వేలు, ఫ్రీ హాస్టల్, వ: 18-65, 9640814777 [H-693880]

■ ప్రముఖ Delivery కంపెనీలకై (250) మంది కా॥సెంటర్, కం॥ ఆపరేటర్, డెలివరీ బాయ్ (Bike Must) Van డెలివరీ, ప్యాకింగ్, సె॥గార్డ్స్ కావలెను. జీ: 10 to 15+ పెట్రోల్ అన్ని ఏరియాలకు. 9290902902. [H-693877]

■ మీరు నిరుద్యోగులా! ఐతే రండి మీ ఖాళీ సమయంలో మీకు నచ్చినట్టు పనిచేస్తూ డబ్బులు సంపాదించుకోవచ్చు. నిరుద్యోగులు, రిటైర్డ్, హౌస్ వైఫ్స్, స్టూడెంట్స్ నెలకి జీ॥ 15-20K. 7095518176 [H-691034]

■ 24 గం॥ ఇంటి వద్దే ఉంటూ పిల్లల, రోసల, వృద్ధుల సేవ చే॥ ఆయాలు, నర్సులు, అటెండర్స్ కా॥ & ఇంటి, వంటపనికి M/F హాస్టల్స్‌లో వంటపనికి భార్య భర్తలు కా॥ 9542930622 [H-693499]

■ ప్రముఖ కంపెనీ సికింద్రాబాద్‌నందు పనిచేయుటకు టెలీకాలర్స్ Females కావలెను. సాలరీ +Incentives. Ph: 7799524946. [HA-1010]

■ మదీనాగూడ, పంజాగుట్ట, సికింద్రాబాద్, హయత్‌నగర్, సంతోష్‌నగర్, ఏరియాలలో సెక్యూరిటీ సిబ్బంది కావలెను. మంచి జీతం+ వసతి కలదు. 9246241031, 7673900200. [H-607879]

■ ఓల్డ్ అల్వాల్‌లో టిషర్ట్స్ కుట్టుటకు టైలర్స్ కావలెను. ఇండస్ట్రీయల్‌లో పనిచేసినవారై ఉండాలి. ఫోన్: 9000901651/ 9676751851 [H-693625]

■ స్పాట్ జాయినింగ్ జీతం: 18,000/- ప్రైవేట్ బ్యాంక్ ఏజెన్సీలకై 500 ఖాళీ పోస్టులకు M/F స్టాఫ్ కావలెను. Q:10th-P.G., All ఏరియాస్. ఫోన్: 8374091793, 9553374370. [H-693938]

■ స్పాట్ జాయినింగ్ All Pvt బ్యాంక్ ఏజెన్సీలలో 400 ఖాళీ పోస్టులకు M/F స్టాఫ్ కావలెను. జీతం: 19,000/-, Q: 10 to PG. అన్ని ఏరియాలకు. Ph: 9010129425, 8897051375. [H-693937]

■ డైరెక్టు గుర్తింపు పొందిన మా కం॥లో M/F అన్ని రకాల పోస్టులకై స్టాఫ్ కావలెను. Qlf: 10th/ any Degree జీతం: 12,000- 18,000 లపై రూం+ మీల్స్. సంప్ర॥ 8106413325/ 040-65176699 [H-693195]

■ అర్జెంటుగా ప్రైవేట్ బ్యాంకులకై Female Q:- 10 to PG, జీ: 8K-16K, No Target Home Based works, Daily, weakly payments. జీ: 8K-30K. Ph: 9160864845 [H-691028]

■ MNC బ్యాంక్స్ DSA & BPO లలో M/F స్టాఫ్ కావలెను. Q:10th to PG, జీ॥16K to 20K+ Inc. అన్ని ఏరియాలకు కావలెను. ఫోన్: 9000734626, 9951312464. [H-693238]

■ S.R. నగర్/ అమీర్‌పేట్ కాల్‌సెంటర్, టెలీకాలర్స్, కస్టమర్‌కేర్, కంప్యూటర్ ఆప॥, వ: 18-30, D/N షిఫ్ట్స్, M/F, మంచి జీతం, # 303, గ్రీన్ హౌస్, పాస్‌పోర్ట్ ఆఫీస్ ప్రక్కన, మైత్రి వనమ్. 9391339848. [HA-16514]

■ 5 & 3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్ 600-1200/- బాయ్స్ 400- 800/-, P/F టైం, రూం+ మీల్స్ స్పాట్ పేమెంట్స్. 9666847563, 7995280048. [H-693981]

■ తెలుగు టెలీకాలర్స్ స్పాట్ జాయినింగ్ జీ: 19,000/- Exp/ Fresh కలెక్షన్ ఎగ్జి॥, రిసెప్షనిస్ట్, డెటాఎంట్రీ, M/F స్టాఫ్ కా॥. P/F టైం, Q:10th-PG, All Areas. 9100369963, 9100349964. [H-691413]

■ జూబ్లీహిల్స్, బాలానగర్ ఏరియాలకై S.O, ASO's సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కా॥ జీ: 10-15 వేలు రూము ఉచితం సంప్ర: 7989189307, 9000488262 [H-691609]

■ ప్రముఖ కం॥ తెలంగాణలో బ్రాంచి ప్రారంభం చేయుటకు బ్రాంచి మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ కా॥ M/F, 18-32 Y, Q:12th-P.G., జీ: ట్రైనింగ్‌లో 8K-10, తరువాత 10K-20K+ వసతి+ ప్రమోషన్ (L.B.నగర్). 9032309872, 9182506076. [H-691075]

■ ఎలక్ట్రిషియన్లు కావలెను. హౌస్ వైరింగ్ చేయుటకు (1-10) సం॥లు Experience గల వ్యక్తులు, భోజనం+ వసతి సౌకర్యం కలదు సైట్ బాచుపల్లి, Near మియాపూర్ 'X' రోడ్. సం॥ 9985557778, 8688857778 [H-693788]

■ అమీర్‌పేట్‌లోగల మా ప్రముఖ కంపెనీ యందు ఉద్యోగ అవకాశాలు కలవు. 60 మంది యువకులు కావలెను. (Qly: 10th-డిగ్రీ) పాస్/ ఫెయిల్, జీ: 15,000 + ఇన్సెంటివ్స్. Age:18-30 సం॥. ఫోన్:7893393129. [H-693838]

■ మియాపూర్, మదీనాగూడ, కోఠి, బాలానగర్, బాచుపల్లి ఏరియాలకై సెక్యూరిటీ సూపర్ వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ గార్డ్స్ కా॥. జీ: 8-12వేలు. రూం ఫ్రీ. కన్సల్టెన్సీ కాదు. 7993293604, 9000405638. [HA-9258]

■ డైరెక్ట్ జాబ్: బాలానగర్‌లోని కార్పొరేట్ కంపెనీకై సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సె॥గార్డ్స్ వెంటనే కా॥. జీ: 12వేలు/ 8గం॥, 9000/- 8గం॥. ఫోన్: 9492494292, 8897475304. [HA-9256A]

■ Only 1 Day స్పాట్ జాయినింగ్! బాలానగర్, L.B.నగర్, హయత్‌నగర్, కాజిపల్లి, చింతల్ ఏరియాల్లో హెల్పర్స్, ప్యాకర్స్, సూపర్‌వైజర్స్ కా॥ జీ॥ 11-18K. రూం+మీల్స్+బస్ సౌకర్యం. 7799450346. [H-691366]

■ ఆయూష్ ఆయుర్వేదిక్ కం॥నికి హెల్త్ & బ్యూటి డివిజన్‌లో పనిచేయుటకు 16 మంది వివాహిత M/F కా॥ను జీ: 11 వేలు+ ఇంక్రీమెంట్ ఫోన్:9912302432, 040-66772432 [HA-2363]

■ ఫీజు లేదు. షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్‌లో సేల్స్ బాయ్స్ & ప్రముఖ Ltd. కం॥లో హెల్పర్స్, సూ॥వైజర్స్, ప్యాకింగ్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్‌కీపింగ్ కా॥. జీ: 9-20వేలు, ఫ్రీ రూం, మీల్స్, ESI, P.F. ఫోన్: 7995921759. [HA-7172]

■ 5 & 3 స్టార్ హోటల్స్, ఫిలిం షూటింగ్ ఫంక్షన్స్, క్లబ్స్‌లో క్యాటరింగ్ బాయ్స్, డైలీ పే॥ 300-600 & కం॥లో హెల్పర్స్, హౌస్‌కీపింగ్, టె॥కా॥. జీ: 6- 15,000/-. రూం+ భోజనం ఫ్రీ. 9515158066, 9603149512. [H-691566]

■ అర్జెంట్‌గా ప్రముఖ కార్పొరేట్ ఆఫీస్‌లో పనిచే॥ Exp/Freshers, M/F టెలికాలర్స్ & టీంలీడర్స్ కావలెను. పికప్ బాయ్స్, కా॥. 2 వీలర్ Must, Qly: 10th-P.G. జీతం: 7K-15K, S.R.నగర్. 9014426926/8125601262 [H-691082]

■ KPHB కాలనీ ఏరియాలో ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేయుటకు హెల్పర్స్- 10 NO's, కట్టింగ్ ఆపరేటర్స్, ప్రింటింగ్ అపరేటర్స్, బైండర్స్, Trainee అకౌంటెంట్ అర్జంటుగా కావలెను. 7337249495 [H-693798]

■ బాయ్స్/గర్ల్స్ కావలెను. అడ్వర్టైజింగ్ మార్కెటింగ్ & ఆథరైజ్డ్ కంపెనీలకై (గ్లోబల్ షాపింగ్ నెట్‌వర్క్) సాలరీ/ కమీషన్ బేస్డ్, జీ॥ 8K-15K అడ్రస్స్: స్ట్రీట్ నెం.3, గౌతమ్‌నగర్ కాలనీ, శ్రీ సత్య సాయి దేవాలయం, సరూర్‌నగర్, పోస్టాఫీస్ రోడ్, LB నగర్. సంప్ర॥ 040-31003360 [H-693535]

■ తెలుగురాష్ట్రాల్లో సరికొత్త న్యూస్‌చానల్ వీఎస్9లో పనిచేయుటకు ఆసక్తిగల యాంకర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి సెల్ నెం. 9100474849 [HA-1814]

■ అనుభవం ఉన్న కారుడ్రైవర్ టెంట్ హౌజ్ సామాను లోడింగ్, డెకరేషన్ వర్క్‌కు కావలెను. ఎక్జోటిక్ ఈవెంట్స్. 9989802046, 040-23215555 [H-691611]

■ స్పాట్ జాయినింగ్ జీతం: 18,000/- తెలుగు కాల్‌సెంటర్ 350 ఖాళీ పోస్టులకు (only Female) స్టాఫ్ అర్జెంటుగా కావలెను. Q:10th-P.G., All ఏరియాస్. 9603525008, 8801828921. [H-691418]

■ Wanted Female front office Executive Req, for a company. Qly: Graduate with Computer Knowledge, Fluency in English & Hindi. Good Salary@ Ameerpet. Ph: 9985818333. [H-691704]

■ Walk-In-Interview Data Entry Executives. ADONI BPO Solutions Pvt Ltd., 2nd Floor, Above Volkswagen Showroom, Opp. HP Petrol Bunk, Tirumalagiri 'x'Road, Sec-Bad. [H-693241]

■ Wanted Delivery Executives. Salary:13000/-+Incentives, Require ments: Bike, Driving Licence, Android Mobile. Ph: 8886699737 [H-693942]

■ Required Media Promoter. No Sales, No Targer, No Consultancy Direct Joining. Salary: 7K to 9K, Balkampet Road. Call: 7730037956/040-31005509 [H-691316]

■ Wanted Office Assistant & Office Boy For Part Time Job: Q: 10th or Inter. Good Salary, SV. Gems & Jewellor-Hyd. Cont: 9100522814, 9966709787. [HA-111]

■ Wanted Service Technicians for Franchise of Eureka Forbes Water Filters Ltd. Q: 10th Pass. Sal: 10,000+Petrol. ECIL 2 wheeler must. Ph: 9440438580, 8885538580. [H-693441]

■ Wanted Retd. Persons/ VRS/ House Wives/ Business PPL/ CA/ 2nd innings Earn 10K-20K P.M Ph: 9553724137, 8790573700, 7386184085. [HA-48407]

■ Wanted Guards to work at Dilsuknagar, Hubsiguda, Punjagutta & Jubileehills. Contact: 7799017683 [HA-6841]

■ Urgently required Telecallers (Telugu) & field Executives good Salary+ Incen, direct Joining P.No: 508, Topaz building, Panjagutta. Ph: 9177138323, 9550108315 [H-616928]

■ Offline & Online form filling Home based works with daily Weekly & Monthly billings per form Rs. 10/-. 9177532893 [H-691610]

FACULTY TEACHERS

■ Lady Teachers with Good English Communication for Nursery to 7th Class at Science Park School. Upperpalley Near. Attapur. Ph: 9849453977, 9652192180. [HA-1797]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రక్షాళన షురూ

- కలెక్టరేట్ పరిపాలన అధికారిపై తొలివేటు
- సీసీలతో సహా ముఖ్య విభాగాల అధికారుల బదిలీ
- జిల్లా కలెక్టర్ యోగితా రాణా నిర్ణయం

సాక్షి,సిటీ బ్యూరో : ఇంట గెలిచి రచ్చగెలవాలంటారు.. అందుకే హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ యోగితా రాణా ముందుగా పాలనా వ్యవస్థను చక్కదిద్దే పనిని కలెక్టరేట్ నుంచే శ్రీకారం చుట్టారు. ముందుగా కలెక్టరేట్ పరిపాలన అధికారితోపాటు తన సీసీలపై బదిలీ వేటు వేసి లూప్ లైన్‌కు సాగనంపారు. పలు ముఖ్య విభాగాల పర్యవేక్షకులకు చేర్పులు మార్పులు చేసి పాలనపై తనదైన ముద్ర వేసుకున్నారు. ఇప్పటికే ప్రాధాన్యతా రంగాలైన ప్రజావాణి, విద్య, వైద్య, ఐసీడీఎస్ శాఖలపై పర్యవేక్షణ, పనితీరు మెరుగు పర్చేందుకు నలుగురు అధికారులకు ఇంచార్జిబాధ్యతలు అప్పగించిన కలెక్టర్ తాజాగా కలెక్టరేట్ పరిపాలనా విభాగం పై దృష్టి సారించి కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. ఏకంగా ఏడుగురు తహసీల్దార్లు ఐదుగురు జూనియర్ అసిస్టెంట్లను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

బదిలీలు ఇలా..

- కలెక్టరేట్ పరిపాలనాధికారి మహ్మద్ జహీరుద్దీన్‌ను హైదరాబాద్ యూఎల్‌సీ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. కలెక్టరేట్‌లో భూ పరిరక్షణ అధికారిగా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ ఎన్.రాధిక రమణీ కి పరిపాలనాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ యూఎల్‌సీ తహసీల్దార్‌గా డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న ఎంవీవీ ప్రసాద్‌రావును కలెక్టరేట్‌కు రప్పించి పాత విభాగానికి సూపరింటెండెంట్‌గా పోస్టింగ్ ఇచ్చారు.
- కలెక్టర్ సీసీగా పనిచేస్తున్న కలెక్టరేట్ భూ పరిరక్షణ తహసీల్దార్ కేవీవీ సీతారాంను హైదరాబాద్ యూఎల్సీ విభాగం తహసీల్దార్‌గా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ బాలశంకర్‌ను కలెక్టరేట్ భూ పరిరక్షణ విభాగానికి బదిలీ చేసి ప్రజావాణి, ఇన్‌వార్డు, ఔట్‌వార్డు పర్యవేక్షకుడిగా బాధ్యతలు అప్పగించారు.
- కలెక్టరేట్‌లో బి సెక్షన్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న తహసీల్దార్ ఎన్ అనురాధ బాయికి కలెక్టరేట్ సీసీగా బాధ్యతలు అప్పగించారు. ఆర్ సెక్షన్ సూపరింటెండెంట్‌గా పని చేస్తున తహసీల్దార్ ఆర్ విజయలక్ష్మిని బి-సెక్షన్‌కు బదిలీ చేశారు. గోల్కొండ డీప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న గిరిజను కలెక్టరేట్ బి సెక్షన్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు.
- కలెక్టరేట్ ఈ-సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ రాజును కలెక్టర్ సీసీ-2గా పోస్టింగ్ ఇచ్చారు. కలెక్టరేట్ ఆర్-2 విభాగంలో పనిచేస్తున్న సచిన్‌ను ఈ-సెక్షన్‌కు బదిలీ చేశారు. హైదరాబాద్ యూఎల్సీ జూనియర్ అసిస్టెంట్ సాయిరామ్ ను కలెక్టర్ ఆర్2 విభాగానికి బదిలీ చేశారు.
- హైదరాబాద్ ఎస్టేట్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ డీ నాగరాజును హైదరాబాద్ యూఎల్సీ విభాగానికి బదిలీ చేశారు. కలెక్టరేట్ రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న డీ రమేష్‌ను హైదరాబాద్ యూఎల్సీ విభాగానికి బదిలీ చేశారు.

దయాకర్‌రెడ్డికి సన్మానం



సాక్షి, సిటీబ్యూరో: ఇండియన్ ప్రింట్ అండ్ ప్యాక్ అలైడ్ మిషనరీ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీపతి దయాకర్ రెడ్డి ఎంపిక కావడం తెలంగాణా ముద్రణా రంగానికి గర్వకారణమని వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ అభినందించారు. తెలంగాణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోటల్ అశోకలో దయాకర్ రెడ్డిని సన్మానించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పసునూరి దయాకర్ మాట్లాడుతూ.. దక్షిణ భారత దేశం నుంచి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మొట్ట మొదటి వ్యక్తి దయాకర్ రెడ్డి కావడం తెలుగువారంతా సంతోషించాల్సిన పరిణామం అన్నారు. తెలంగాణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నిబద్ధత, అంకితత్వంతోనే దయాకర్ రెడ్డిని జాతీయ స్థాయి పదవి వరించిందన్నారు. తెలంగాణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సూర్యచంద్ర రెడ్డి, కరుణాకర్, కార్యదర్శి కృష్ణారెడ్డి, ట్రెజరర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

రమ్యశ్రీకి హెల్త్‌కేర్ ఇంటర్నేషనల్ అవార్డు



ప్రముఖ సినీ నటి రమ్యశ్రీకి హెల్త్‌కేర్ ఇంటర్నేషనల్ సంస్థ మదర్ థెరిస్సా అవార్డు అందజేసింది. సోమవారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తమిళనాడు మాజీ గవర్నర్ రోశయ్య చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు.

– సాక్షి, సిటీబ్యూరో

బాలింత ఆత్మహత్య



చాంద్రాయణగుట్ట: అనుమానాస్పద స్థితిలో రెండు నెలల బాలింత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన ఛత్రినాక పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం జరిగింది. ఎస్ఐ తఖియుద్దీన్ తెలిపిన మేరకు.. నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం కొట్ర గ్రామానికి చెందిన బూత్కూరి సుమలత(22) అదే గ్రామానికి చెందిన అందుగుల రామస్వామి ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అనంతరం ఉప్పుగూడ సాయిబాబానగర్‌లో నివాసం ఉంటున్నారు. రామస్వామి కారు డ్రైవింగ్ చేసుకుంటుండగా సుమలత ఇంటి వద్దే ఉంటుంది. ప్రస్తుతం వీరికి రెండు నెలల బాబు ఉన్నాడు. సోమవారం ఉదయం 8 గంటలకు రామస్వామి డ్యూటీకి వెళ్లాడు. 9 గంటల సమయంలో రామస్వామి సోదరి లక్ష్మమ్మ బాలుడికి స్నానం చేయించేందుకు వచ్చింది. బయటి తలుపును తీసుకొని లోనికి వెళ్లిన లక్ష్మమ్మ బెడ్‌రూం తలుపులు నెట్టినా రాకపోవడంతో ఇరుగు పొరుగు వారితో కలిసి గట్టిగా బాదగా తెరుచుకుంది. సీలింగ్ ఫ్యాన్‌కు సుమలత ఉరేసుకొని కనిపించింది. వెంటనే ఆమె తన సోదరుడు, పోలీసులకు సమాచారం అందించింది. మంగళవారం ఉదయం పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు పోలీసులు తెలిపారు.

లిఫ్ట్ ఇచ్చి దోపిడీ

హయత్‌నగర్: అర్ధరాత్రి లిఫ్ట్ ఇస్తానని ఓ వ్యక్తిని బెదిరించి అతనినుంచి రూ. 7వేలు నగదును దోచుకున్న సంఘటన సోమవారం తెల్లవారుజామున హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన మేరకు.. విజయనగర్ కాలనీలో నివసించే డి.శ్రీను రంగారెడ్డి జిల్లా కోర్టులో టైపిస్టుగా పనిచేస్తున్నాడు. సోమవారం తెల్లవారు ఝామున హయత్ నగర్‌లో బస్సు దిగి కుంట్లూర్ రోడ్డువెంట నడుస్తున్నాడు. స్కూటీపై వచ్చిన ముగ్గురు గుర్తు తెలియని యువకులు లిఫ్ట్ ఇచ్చి ఇంటివద్ద దింపుతామని శ్రీనును ఎక్కించుకున్నారు. బెదిరించిన యువకులు డబ్బు ఇవ్వాలని లేకుంటే చంపుతామని బెదిరించారు. దీంతో శ్రీను తన జేబులో ఉన్న 7వేల రూపాయలను వారికి ఇచ్చాడు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మత స్వేచ్ఛకు అమెరికా అగ్రతాంబూలం



సాక్షి, హైదరాబాద్: భారతదేశం, అమెరికా దేశాలు ప్రజాస్వామ్య విలువలకూ, మతస్వేచ్ఛకు, సాంస్కృతిక వైవిధ్యానికి కట్టుబడి ఉన్నాయని హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్ సిజి.హడ్డా అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ బిర్లాప్లానిటోరియం ఆవరణలోని ఓల్డ్ ఆర్ట్ గ్యాలరీలో ''అమెరికాలో భారతీయ మతసంస్థల ఔన్నత్యం'' పై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. అమెరికాలో స్థిరపడ్డ భారతీయులు తమ మత సాంప్రదాయాలను, విశ్వాసాలను స్వేచ్ఛగా కొనసాగిస్తున్నారని ఇది ఆదేశ మత సామరస్యానికి నిదర్శనమని హడ్డా పేర్కొన్నారు. మెరీడియన్ ఇంటర్నేషనల్ సెంటర్, హార్వర్డ్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో బిర్లా ప్లానిటోరియం డైరెక్టర్ సిద్ధార్థ, యూఎస్ కాన్సిలేట్ పబ్లిక్ ఎఫైర్స్ ఆఫీసర్ గ్యాబ్రియల్, కె.పద్మజ పాల్గొన్నారు.

జలవెల!

సాక్షి, సిటీబ్యూరో: వర్షాకాలంలోనూ జలసిరులు లేక జంట జలాశయాలు చిన్నబోతున్నాయి. వర్షాకాలం ప్రారంభమైన జూన్ తొలివారం నుంచి ప్రస్తుతం ఆగస్టు చివరినాటికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లలో కనాకష్టంగా ఒక్క అడుగు మాత్రమే నీటిమట్టాలు పెరగడం గమనార్హం. ఈ జలాశయాలకు ఎగువ ప్రాంతాల్లో ఉన్న పలు మండలాల్లో సాధారణం కంటే ఈ వర్షాకాలంలో 20 శాతం తక్కువ వర్షపాతం నమోదవడంతోనే ఇన్‌ఫ్లో లేక నీటిమట్టాలు పెరగడంలేదని జలమండలి వర్గాలు 'సాక్షి'కి తెలిపాయి. ప్రధానంగా శంకర్‌పల్లి, మర్పల్లి, మోమిన్‌పేట్, నవాబ్‌పేట్, వికారాబాద్ మండలాల్లో సాధారణంతో పోలిస్తే తక్కువ వర్షపాతం నమోదవడంతోనే ఈదుస్థితి తలెత్తిందని పేర్కొన్నాయి.

అన్నింటా అదే దుస్థితి..

ఇటీవలి కుండపోత వర్షాలకు గ్రేటర్ దాహార్తిని తీరుస్తోన్న జలాశయాల్లో నీటిమట్టాలు ఆశించిన స్థాయిలో పెరగకపోవడం ఆందోళన కలిగిస్తోంది. సింగూరు, మంజీరా జలాశయాల్లోకి ఇన్‌ఫ్లో పెరుగుతున్నప్పటికీ ఆయా జలాశయాల నుంచి నగరానికి తాగునీటి సరఫరాను ప్రభుత్వం నిలిపివేసిన విషయం విదితమే. మరోవైపు రాజధానికి గోదావరి జలాలను తరలిస్తోన్న ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి క్రమంగా ఇన్‌ఫ్లోలు పెరుగుతుండడం విశేషం. ఇక కర్ణాటక రాష్ట్రం ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి దిగువనకు నీటినిల్వలు వదలకపోవడంతో జూరాల, శ్రీశైలం, నాగార్జున సాగర్‌లలోనూ నీటినిల్వలు అడుగంటుతున్నాయి. దీంతో సాగర్‌లో డ్రెడ్జింగ్ ప్రక్రియ ద్వారా ప్రత్యేక కాల్వను ఏర్పాటుచేసి సాగర్ మట్టం 485 అడుగలకు పడిపోయినా నగర తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు.

పెరగని జలసిరి...

ఉస్మాన్‌సాగర్ గరిష్టమట్టం 1790 అడుగులకు ప్రస్తుతం ఈ జలాశయంలో 1776.720 అడుగుల మేర నీటినిల్వలున్నాయి. హిమాయత్‌సాగర్‌లో గరిష్టమట్టం 1763.500 అడుగులకు ప్రస్తుతం 1745.240 అడుగుల మేర నిల్వలున్నాయి. ఈ రెండు జలాశయాల్లో పూర్తిస్థాయిలో నీటిమట్టాలు లేనందున నగర తాగునీటి అవసరాలకు నీటిని తరలించడంలేదని జలమండలి వర్గాలు తెలిపాయి. ఈ జలాశయాల్లోకి నీరుచేరే ఇన్‌ఫ్లో ఛానల్స్‌లో ఇసుక ఫిల్టర్లు ఏర్పాటుచేయడం, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఫాంహౌజ్‌లు, ఇంజినీరింగ్ కళాశాలలతో ఇన్‌ఫ్లో ఛానల్స్ కుంచించుకుపోవడం కూడా జంటజలాశయాలకు శాపంగా పరిణమిస్తోంది. ఇక నాగార్జునసాగర్ గరిష్ట మట్టం 590 అడుగులకుగాను ప్రస్తుతం ఈ జలాశయంలో నీటిమట్టాలు 500 అడుగులకు చేరుకున్నాయి. ఎల్లంపల్లి(గోదావరి)గరిష్ట మట్టం 485.560 అడుగులకు గాను ప్రస్తుతం 477.990 అడుగుల మేర నిల్వలున్నాయి. ప్రస్తుతం కృష్ణా మూడు దశలు, ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా నగరానికి జలమండలి నిత్యం 427 మిలియన్‌గ్యాలన్ల నీటిని తరలిస్తున్న విషయం విదితమే.



నీరులేక వెలవెలబోతున్న ఉస్మాన్‌సాగర్.....

జిల్లాల వారీగా సరాసరి వర్షపాతం వివరాలివీ...

జిల్లా	జూన్ 1 నుంచి ఆగస్టు 28 వరకు నమోదైన వర్షపాతం	సాధారణ వర్షపాతం
వికారాబాద్	378.87	477.9(–21 శాతం తక్కువ)
హైదరాబాద్	605.8	444.5(36 శాతం అధికం)
రంగారెడ్డి	429.7	373.8 (15 శాతం అధికం)

ఆయా జలాశయాల్లో ప్రస్తుత నీటిమట్టాలిలా ఉన్నాయి(ఆగస్టు 28 -సోమవారం నాటికి)

గమనిక: నీటిమట్టాలు అడుగుల్లో

జలాశయం	గరిష్టమట్టం	ప్రస్తుతమట్టం	గతేడాది
ఉస్మాన్‌సాగర్	1790	1776.720	1757.780
హిమాయత్‌సాగర్	1763.500	1745.240	1726.800
నాగార్జునసాగర్(కృష్ణా)	590	500	513.500
ఎల్లంపల్లి(గోదావరి)	485.560	477.990	--
అక్కంపల్లి(కృష్ణా)	245 మీటర్లు	235.500 మీ	239.500 మీ

కలెక్టరేట్‌కు వచ్చే ఫైళ్లపై ప్రత్యేక శ్రద్ధ

సాక్షి, సిటీబ్యూరో: జిల్లాలోని ప్రభుత్వ శాఖలు కలెక్టరేట్‌కు పంపించే ఫైళ్లపై రూల్ పొజిషన్, జీఓల ప్రస్తావన తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ డాక్టర్ యోగితా రాణా అధికారులకు స్పష్టంచేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణిలో జిల్లాస్థాయి అధికారులనుద్దేశించి ఆమె మాట్లాడారు. ఫైళ్లపై స్పష్టత ఉండాలని, తనతో సహా జిల్లా అధికారులందరూ కొంతకాలం పనిచేసి ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లి పోతారని, కానీ ఫైళ్లు మాత్రం వందేళ్ల వరకు ఉంటాయని, అటువంటి శాశ్వత రికార్డుల్లో స్పష్టమైన నోటింగ్ ఉంటే భవిష్యత్తు తరాలకు కూడా ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. కలెక్టరేట్‌కు పంపించే ఫైళ్లపై ఆమోదం అడుగుతున్న అంశం పూర్తి న్యాయబద్ధం, హేతుబద్ధత ఉందన్న విషయాన్ని తప్పనిసరిగా ఫైలులో పొందుపర్చాలని సూచించారు. ఏ రూలు, ఏ జీవో ప్రకారం ఫైలు ఆమోదించవచ్చో ఆయా నియమ నిబంధనలను ఫైలులో స్పష్టంగా పేర్కొన్నాలన్నారు. కలెక్టర్ పేషీ నుంచి అత్యంత ప్రాధాన్యం అనిరాసి వచ్చే ఫైళ్లను వెంటనే పరిశీలించి ఆలస్యం లేకుండా 48 గంటల్లో రిప్లయ్ ఇవ్వాలన్నారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వారంలోగా ఫిర్యాదులపై పురోగతి నివేదిక తప్పనిసరి

ప్రజా ఫిర్యాదులు వెబ్‌సైట్‌లో నమోదుతో పాటు పురోగతిపై వారంలోగా నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలు నమ్మకంతో కలెక్టరేట్‌కు వచ్చి సమస్యలపై ఆర్జీలు పెట్టుకుంటారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అంకిత భావంతో పరిష్కరించేందుకు కృషి చేయాలని హితవు పలికారు. పింఛన్లు, ఆపద్బంధు దరఖాస్తులు విడిగా నమోదు చేయాలని, అవసరమైతే వాటిని సుమోటోగా స్వీకరించి మంజూరుకు అవసరమయ్యే ధృవీకరణ పత్రాలను తెప్పించుకునే బాధ్యత సంబంధిత అధికారులదేనని ఆమె సూచించారు. వికలాంగులకు ఫించను మంజూరు చేసేందుకు అవసరమైన సదరమ్ సర్టిఫికెట్లు త్వరగా జారీ చేసేందుకు వీలుగా సోమవారంనాడే సంబంధిత ఆసుపత్రుల్లో క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. ఆధార్ చిరునామా మార్పుకై వచ్చిన పిటీషన్లను 24 గంటల్లో పరిష్కారించాలని సంబంధిత అధికారికి సూచించారు. ప్రజావాణి పిటీషన్ల పురోగతి పర్యవేక్షణ బాధ్యతలను సీపీవోకు అప్పగించారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ యోగితా రాణా

'మీకోసం' కళకళ

కలెక్టరేట్‌లో జరిగి ప్రజావాణి కళకళలాడింది. ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఉద్యోగాలు, ఇళ్లు, పింఛన్ తదితర అంశాలపై అర్జీలు పెట్టుకున్నారు. కలెక్టర్ స్పందిస్తూ మీ ప్రాంతాల్లో ఎప్పుడైతే ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తారో అప్పుడే ఇళ్లు కేటాయించడం జరుగుతుందని, అప్పటి వరకు వేచి ఉండాలని, అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిరగవద్దని సూచించారు. ప్రజావాణికి వచ్చిన ఆసిఫ్‌నగర్ మండలం భోజగుట్ట నివాసి, వృద్ధుడైన కేశవులు సమస్యపై స్పందించిన కలెక్టర్ ఇంటి నెంబర్ల కేటాయింపు తన పరిధిలో లేనప్పటికీ మానవతా దృక్పథంతో స్పందించి కలెక్టరేట్ జూనియర్ అసిస్టెంట్‌కు సమస్య పరిష్కారాకి సహకరించాలని బాధ్యత అప్పగించారు.

మూడు తహసీల్దార్ ఆఫీసులే అనుసంధానం

కలెక్టరేట్ ప్రజావాణికి ముగ్గురు తహసీల్దారు మాత్రమే ఈ–అనుసంధానమయ్యారు. గత వారం క్రితం ప్రతి సోమవారం కలెక్టర్ నేరుగా ప్రజావాణి ఫిర్యాదులపై తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడతారని చెప్పినా ఫలితం కన్పించలేదు.

నాలాల విస్తరణ ఎక్కడ?

- ఏడాదైనా ప్రారంభంకాని పనులు
- తాజాగా నష్టపరిహార చెల్లింపులపై డైలమా
- స్పష్టత కోరుతూ ప్రభుత్వానికి లేఖ
- సమాధానం వచ్చాకే తిరిగి పనులు

సాక్షి సిటీ బ్యూరో:

నాలాల ఆధునీకరణ..విస్తరణ పనులు ముందుకు సాగడం లేదు. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలతో పలు కాలనీలు నీట మునిగినప్పుడు భవిష్యత్తులో ముంపు సమస్యలు పునరావృతం కాకుండా నాలాలను ఆధునీకరిస్తామని మున్సిపల్ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. అందుకనుగుణంగా సర్వేను చేపట్టిన జీహెచ్ఎంసీ అధికారులు 390 కిలోమీటర్ల పొడవున్న ప్రధాన నాలాలను విస్తరించేందుకు 12,432 ఆస్తులు తొలగించాల్సి ఉంటుందని గుర్తించారు. వాటిని తొలగించాలంటే భారీ వ్యయంతోపాటు ఆస్తులను సేకరించడం కూడా కష్టతరంగా భావించి తొలిదశలో అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో మాత్రం విస్తరణ పనులు చేయాలని నిర్ణయించారు. అందుకనుగుణంగా 43 నాలాల పరిధిలో 85 కిలోమీటర్ల మేర డ్రోన్ల ద్వారా సమగ్ర సర్వే నిర్వహించారు. వాటిల్లో అత్యంత సమస్యాత్మకంగా గుర్తించిన దాదాపు 16 కి.మీ.ల మేర నాలాలను తొలుత విస్తరించాలని నిర్ణయించారు. ఇందుకుగాను మొత్తం 1002 ఆస్తులను తొలగించాలని గుర్తించారు.

నిధులు మంజూరైనా...

నష్టపరిహారంతో పాటు 16 కిలోమీటర్ల మేర నాలాల విస్తరణ పనులకు అవసరమైన రూ.230 కోట్లు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం జీహెచ్ంఎసీకి అనుమతించింది. దాంతో విస్తరణకు సిద్ధమైన అధికారులు తొలగించాల్సిన ఆస్తుల్లో 700 ఆస్తులకు సంబంధించిన సమగ్ర వివరాలతో స్కెచ్‌లు రూపొందించారు. భవన యజమానులు కోర్టులకు వెళ్లి స్టేలు తెచ్చుకోకుండా కేవియట్ పిటిషన్లు కూడా దాఖలు చేశారు. తీరా ఆస్తుల సేకరణ సమయానికి నష్టపరిహారం ఎలా చెల్లించాలి.. అనే అంశంలో అయోమయానికి గురయ్యారు. నాలాల భూములను ఆక్రమించి వెలసిన భవనాల్లో ప్రభుత్వ భూములున్నట్లయితే స్ట్రక్చరల్ వాల్యూ ఇవ్వాలా, లేదా? ఇస్తే ఎంత నష్టపరిహారం చెల్లించాలి? ప్రైవేటు భూముల్లోని భవనాలకు స్ట్రక్చరల్ వాల్యూతోపాటు భూమి విలువ కూడా చెల్లించాలా? లేదా? తదితర విషయాలపై స్పష్టత ఇవ్వాల్సిందిగా కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాశారు. ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చాకే ఈ అంశంలో ముందుకు కదలనున్నారు.

జోన్ల వారీగా విస్తరణ ఇలా...

జోన్	కి.మీ.
సౌత్‌జోన్	2.30
నార్త్‌జోన్	2.27
సెంట్రల్‌జోన్	1.90
ఈస్ట్‌జోన్	1.50

బఫర్ జోన్ లేదు...

గతంలో నాలా విస్తరణతోపాటు బఫర్ జోన్‌లోని భవనాలను కూడా తొలగించాలని భావించారు. క్షేత్రస్థాయి పరిస్థితుల దృష్ట్యా నాలాల విస్తరణే క్లిష్టంగా మారడంతో బఫర్ జోన్‌లోని భవనాలను ఖాళీ చేయించలేమని భావిస్తున్నారు. మరో వైపు నాలాల వెడల్పు కూడా వీలైనంత తగ్గించాలని, ప్రత్యామ్నాయంగా నాలా లోతు పెంచే అంశాన్ని పరిశీలించాలని పలు రాజకీయ పార్టీల నుంచి ఒత్తిళ్లు రావడంతో మంత్రి కేటీఆర్ సైతం ఆ దిశగా ఆలోచించాలని అధికారులకు సూచించారు.

ఈ పరిస్థితుల్లో నాలాల విస్తరణ పనులు ఎప్పటికయ్యోనో.. ఏమో..!

కూకట్‌పల్లి, మూసాపేట్ జోన్‌లో 318 ఆక్రమణలు..

నాలాలను మొత్తం 16 హైడ్రాలిక్ జోన్లుగా విభజించారు. వాటిల్లో కూకట్‌పల్లి, మూసాపేట్ హైడ్రాలిక్ జోన్ పరిధిని అత్యంత క్లిష్టమైన జోన్‌గా గుర్తించారు. ఈ జోన్‌లో అత్యధికంగా 318 కట్టడాలు, ఆక్రమణలు ఉన్నట్టు నిర్ధారించారు. సికింద్రాబాద్ సర్కిల్‌లో 109, మెహిదీపట్నం–కార్వాన్ సర్కిళ్లలో 60, అమీర్‌పేట్‌లో 78, కాప్రా సర్కిల్‌లో 73, ఉప్పల్‌లో 38, సంతోష్‌నగర్ సర్కిల్‌లో 44, కుత్బుల్లాపూర్‌లో 23 ఆస్తుల్ని తొలగించాల్సి ఉంటుందని గుర్తించారు.

సాక్షి
హైదరాబాద్
మంగళవారం | ఆగస్టు | 29 | 2017

మేడ్చల్



సాక్షి మీ సేవలో... మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

మేడ్చల్: 98491 37477; మేడ్చల్ రూరల్: 99125 61272
కీసర: 98480 45565; ఘట్‌కేసర్: 92462 08881
ఘట్‌కేసర్ టౌన్: 93900 05133; శామీర్‌పేట్: 98486 20417
జవహర్‌నగర్: 97053 47206

బతుకమ్మ చీరల పంపిణీకి చర్యలు

కలెక్టర్ ఎంవీ రెడ్డి ఆదేశం

కీసరటౌన్: జిల్లాలో బతుకమ్మ చీరల పంపిణీకి అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ నిర్వహించిన సమీక్షలో బతుకమ్మ చీరలు, ఓటర్ల జాబిత సవరణ, వర్షాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సెప్టెంబర్ 18, 19, 20 తేదీలలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే అర్బన్‌లో ఓటర్ల జాబితానూ వచ్చే నెల 15లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

కలెక్టరేట్‌లో సోమవారం గణేశ్ నిమజ్జనంపై పోలీస్ అధికారులు, ఉత్సవ కమిటీతో కలెక్టర్ ఎంవీ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో గణేశ్ నిమజ్జన కార్యక్రమానికి 14 చెరువులను ఎంపిక చేశామన్నారు. అలాగే ప్రతి చెరువుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించామని తెలిపారు. నిమజ్జనోత్సవాన్ని శాంతియుతంగా జరిగే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జేసీ ధర్మారెడ్డి, డీఆర్వో సురేందర్‌రావు, డీపీఓ సురేష్‌మోహన్, జిల్లా అదికారులు, మున్సిపల్, పోలీస్, భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎంవీ రెడ్డి

ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు..

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై అధికారులు స్పందించి, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సోమవారం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులు ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వారం ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించే శాఖల అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

శిథిల పాఠశాల భవనాలు కూల్చేయండి

సాక్షి,మేడ్చల్ జిల్లా: శిథిలావస్థలో ఉన్న పాఠశాలల భవనాలు కూల్చి వేయటంతో పాటు భవనాలకు చిన్న, చిన్న మరమ్మతులుంటే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఎంవీరెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 63 పాఠశాలల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని, వీటిలో జీహెచ్ఎంసీ పరిధిలో 37, గ్రామీణ ప్రాంతంలో 26 శిథిలావస్థలో ఉన్నాయని, వీటిని వెంటనే కూల్చివేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మరమ్మతులు చేయాల్సిన పాఠశాలల వివరాలతో పాటు చిన్న, చిన్న అవసరాలు, మరుగుదొడ్ల మరమ్మతులు తదితర వాటిపై వెంటనే నివేదిక సమర్పించాలని డీఈఓ ఉషారాణికి ఆయన సూచించారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా సెప్టెంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఈఓ వెల్లడించారు. గ్రామాల్లో వేలాడుతున్న విద్యుత్తు తీగలను సవరించటంతోపాటు వర్షాకాలంలో విద్యుత్తు శాఖ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఎంవీరెడ్డి సూచించారు.

ఘనంగా వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ వేడుకలు



వీహెచ్‌పీఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న మేడ్చల్, హైదరబాద్ జిల్లాల అధ్యక్షుడు

జవహర్‌నగర్: బాలాజీనగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) 11వ ఆవిర్భావ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా (వీహెచ్‌పీఎస్) మేడ్చల్, హైదరబాద్ జిల్లాల అధ్యక్షుడు దళితరత్న చెలిమండ్ల గోవర్ధన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వీహెచ్‌పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సమస్యలు పరిష్కరించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రంలో వికలాంగులపై వివక్ష కొనసాగడం బాదాకరమన్నారు. జిల్లాలో ఎంతో మంది వికలాంగులు ఇళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఫించన్ డబ్బులు సమయానికి ఇవ్వకపోవడం దారుణమన్నారు. మానసిక వికలాంగులకు రూ.3వేల పింఛన్ అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మేడ్చల్ జిల్లా వీహెచ్‌పీఎస్ జిల్లా సెక్రటరీగా మొనార్ దుర్గాప్రసాద్, కాప్రా మండల అధ్యక్షునిగా నేతి శ్రీధర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం, జిల్లా మహిళా కన్వీనర్ మంగమ్మ, నాయకులు శ్రీనివాస్, శ్రీధర్, సదానందం, యాదగిరి, సింహాద్రియాదవ్, చారి, రమేశ్ పాల్గొన్నారు.

కూలీ డబ్బులు చెల్లించాలి

ఘట్‌కేసర్ టౌన్: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద హరితహారం మొక్కలు నాటడానికి అంకుషాపూర్ గ్రామానికి చెందిన కూలీలు గుంతలు తీశారు. ఆ కూలీ డబ్బులు ఇంతవరకు చెల్లించకపోవడంతో సోమవారం వారు ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యలయం ఎదుటు నిరసన వ్యక్తం చేశారు. నెలల తరబడి కూలీ డబ్బులు చెల్లించకపోవడంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా ఎన్ని రోజులు ఆగాలని కూలీలు అధికారులను నిలదీశారు. కొన్ని రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉపాధి హామీ కూలీలు

ఉపకారవేతనాలు వెంటనే విడుదల చేయాలి

మేడ్చల్: విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సభ్యులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి విద్యా సంవత్సరంకు సరిపడే నిధులు ప్రభుత్వం ముందుగానే విడుదల చేయాలన్నారు. మేడ్చల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఎంపీడీఓ దేవసహాయం ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ధర్నాలో వివిధ కళాశాలల విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు భాస్కర్, నర్సింగ్‌రావు, పవన్‌కళ్యాణ్, నర్సింహ, ప్రశాంత్, సాయికిరణ్, శ్రావణి, ప్రవళిక, పల్లవి పాల్గొన్నారు.



మేడ్చల్‌లో ధర్నా చేస్తున్న విద్యార్థులు

న్యూస్ బాక్స్

పాదయాత్రకు మద్దతుగా నేడు మానవహారం

మేడ్చల్: మేడ్చల్ జిల్లా కార్యాలయాలు మేడ్చల్‌లోనే ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఈనెల 31న చేయనున్నారు. ఈ పాదయాత్రకు మద్దతుగా నేడు మేడ్చల్‌లో మానవహారం నిర్వహిస్తున్నట్లు జిల్లా సాధన సమితి అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి తెలిపారు. మేడ్చల్ ప్రజలు మానవహారంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఖిలావత్ దివస్‌కు తపస్ మద్దతు

మేడ్చల్‌రూరల్: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించే ఖిలావత్ దివస్ (సామూహిక సెలవు)కు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు గడప నవీన్ మాట్లాడుతూ... సెప్టెంబర్ 2004 తర్వాత నియమితులైన ఉపాధ్యాయులందరికీ నూతన పెన్షన్ విధానం అమలు చేయడంతో పదవీ విరమణ అనంతరం వారి జీవితాలకు భద్రత లేకుండా పోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తపస్ సంఘ ఉద్యోగ ఉపాధ్యాయులంతా సామూహిక సెలవులో పాల్గొంటారనితెలిపారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

శామీర్‌పేట్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వర్షాలతో ఇళ్లు, ఇతర వస్తువులు నష్టం కలిగిన బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని శామీర్‌పేట్ తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలోమాట్లాడుతూ... గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ఇళ్లు కూలిపోయిన వారిని రెవెన్యూ అధికారులు గుర్తించినట్లు తెలిపారు. మండలంలోని జగన్‌గూడ గ్రామానికి చెందిన కటికెల రాజయ్య, ర్యాకల యాదగిరిలకు చెందిన పెంకుటిళ్లు కూలిపోయినందుకు వారికి రూ. 3200 చొప్పున నష్ట పరిహారం వస్తుందన్నారు. ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.

ప్రజా దర్బార్‌లో మూడు ఫిర్యాదులు

మేడ్చల్: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మూడు ఫిర్యాదులు అందాయని ఎంపీడీఓ దేవసహాయం తెలిపారు. కండ్లకోయలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని రెండు ఫిర్యాదులు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఒక ఫిర్యాదు అందాయన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 13,14 పేజీల్లో

హజ్ యాత్రలో నగరవాసి మృతి

సాక్షి సిటీబ్యూరో: హుమాయూన్ నగర్ వాసి మహ్మద్ అబ్దుల్‌లతీఫ్ అదివారం మక్కా నగరంలో మృతిచెందినట్లు రాష్ట్ర హజ్ కమిటీ ప్రత్యేక అధికారి ఎస్‌ఏ. షుకూర్ సోమవారం తెలిపారు. అబ్దుల్ లతీఫ్ (73) తన భార్యతో ఈ నెల 17న హజ్ యాత్రకు వెళ్లారు. అదివారం ఉదయం అతనికి ఛాతిలో నొప్పి వచ్చింది. మక్కా నగరంలోని అల్ నూర్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం 12:30 గంటలకు గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో స్థానిక సేవకుల సహాయంతో మక్కా నగరంలోనే అంత్య క్రియలు నిర్వహించినట్లు తెలిపారు.

వినాయక విగ్రహాలు చూసేందుకు వెళ్లిన బాలుడి అదృశ్యం


ఎం.శివ

చాంద్రాయణగుట్ట: వినాయక విగ్రహాలను చూసేందుకని వెళ్లిన ఓ బాలుడు అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన ఛత్రినాక పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ వినయ్ కుమార్ తెలిపిన మేరకు.. హనుమాన్‌నగర్ ప్రాంతానికి చెందిన ఎం.చెన్నయ్య కుమారుడు ఎం.శివ(10) ఈ నెల 26న రాత్రి 8 గంటలకు వినాయక ప్రతిమలను చూసి వస్తానంటూ ఇంట్లో చెప్పి వెళ్లాడు. ఎంతకి తిరిగి రాలేదు. బాలుడి ఆచూకీ కోసం అన్ని ప్రాంతాలలో వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో అతని తల్లి ఛత్రినాక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

నాలాలో పడి ఇద్దరి మృతి

జగద్గిరిగుట్ట: వేర్వేరు చోట్ల నాలాలో పడి ఇద్దరు మృతి చెందారు. చేపలు పట్టడానికి వెళ్లి ఓ వ్యక్తి మృతిచెంగా.. మరో చోట వృద్ధుడు నాలాలో పడ్డాడు. జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపిన మేరకు.. మూడు రోజుల నుంచి వరుసగా కురుస్తున్న వర్షాలకు చెరువుల్లో నుంచి చేపలు నాలాల్లోకి వస్తుండటంతో సోమవారం అల్విన్ కాలనీ నాలాలో చేపలు పట్టేందుకు ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన మధు(35) వెళ్లాడు. చేపలు పట్టే క్రమంలో ఫిట్స్ రావడంతో అతను నాలాలో పడి మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.


బషీర్ మృతదేహం

భాగ్యనగర్‌కాలనీ : ప్రమాదవశాత్తు నాలాలో పడి ఓ వృద్ధుడు మృతి చెందాడు. కూకట్‌పల్లి ఎస్‌ఐ గోపినాథ్ తెలిపిన మేరకు.. జగద్గిరిగుట్ట శ్రీనివాస్ నగర్‌లో నివాసముంటున్న షేక్ బషీర్ (65) కూకట్‌పల్లి శక్తి నగర్‌లో సింధూ ట్రావెల్స్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. అదివారం సాయంత్రం బషీర్ స్థానికంగా ఉన్న నాలా కల్వర్టుపై కూర్చొని ప్రమాదవశాత్తు జారి పడిపోయి మృతిచెందాడు. సోమవారం ఉదయం కాలనీ వాసులు గమనించి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

అగ్ని ప్రమాదం - రూ. కోటి ఆస్తి నష్టం


మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది


షెడ్‌లో దగ్ధమైన కార్లు

అల్వాల్: కారు షెడ్డులో అగ్ని ప్రమాదం సంభవించి రూ. కోటి రూపాయలమేర ఆస్తినష్టం జరిగింది. ఈ సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపిన మేరకు.. అల్వాల్‌కు చెందిన సాయిరెడ్డి ఖానాజీగూడ ప్రధాన రహదారి పక్కన సాయి కార్ సెల్ సెంటర్ పేరుతో కారు మెకానిక్ షాపు నిర్వహిస్తున్నాడు. సోమవారం మధ్యాహ్న సమయంలో కారు షెడ్డులో హఠాత్తుగా మంటలు అంటుకున్నాయి. షెడ్‌లో ఉన్న పలు కార్లు అగ్ని ప్రమాదానికి గురయ్యాయి. అగ్నిమాపక వాహనాలు మంటలను అదుపులోకి తీసుకురావడంతో చుట్టు పక్కల మంటలు విస్తరించకుండా నిరోధించారు. సుమారు కోటి రూపాయల మేర ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ప్రమాదంలో 7 కార్లు దగ్ధమయ్యాయి. కరెంట్ షాక్ వల్లనే ప్రమాదం జరిగి ఉండవచ్చని బాధితుడు పోలీసులకు తెలిపారు. ఇదిలా ఉండగా కారుషెడ్డులో గుర్తుతెలియని వ్యక్తులు గొడవ పడ్డారని అనంతరం ప్రమాదం జరిగిందని ప్రమాదం పట్ల పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

రైల్వే కోర్టుకు హాజరైన మంత్రులు


రైల్వే కోర్టుకు హాజరైన మంత్రులు టి. పద్మారావు, కేటీఆర్, నాయిని నర్సింహారెడ్డి తదితరులు

బన్సీలాల్‌పేట్: తెలంగాణ రాష్ట్ర మంత్రులు టి. పద్మారావు, కేటీఆర్, నాయిని నర్సింహారెడ్డిలు సోమవారం సికింద్రాబాద్ బోయిగూడ రైల్వే కోర్టుకు హాజరయ్యారు. 2011 తెలంగాణ ఉద్యమ సమయంలో రైల్ రోకో సందర్భంగా వీరిపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణలో భాగంగా మూడు గంటల పాటు మంత్రులు కోర్టు ఆవరణలో కూర్చున్నారు. సోమవారం కోర్టులో సాక్షులను విచారించిన అనంతరం జడ్జి కేసును ఈ నెల 30కి వాయిదా వేశారు. ఈ కేసులో ముగ్గురు మంత్రులతో పాటు మరో 14 మందిపై అప్పట్లో కేసు నమోదైంది. ఉద్యమ సమయంలో తాము తప్పుచేయలేదని, రైళ్లు ఆపలేదని నాయిని మీడియాతో పేర్కొన్నారు.

ఎంజీబీఎస్‌లో ఐదు రోజుల పసికందు లభ్యం

అఫ్జల్‌గంజ్: మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లో సోమవారం ఐదు రోజుల పసికందు లభ్యమైనట్లు అఫ్జల్‌గంజ్ ఎస్‌ఐ నాగరాజు తెలిపారు. సోమవారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో 50వ నెంబర్ ప్లాట్ ఫాం వద్ద కుర్చీపై గుర్తు తెలియని పసికందును గుడ్డచుట్టి వదిలివెళ్లారని తెలిపారు. ఆర్టీసీ కంట్రోలర్ అందించిన సమాచారం మేరకు పసికందును స్వాధీన పరుచుకొని శిశువిహార్‌కు తరలించామన్నారు. కేసు నమోదు చేసుకొని పాప తల్లిండ్రులకు కోసం గాలిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉస్మానియా ఆసుపత్రిలో షార్ట్ సర్క్యూట్

అఫ్జల్‌గంజ్: ఉస్మానియా ఆసుపత్రిలో సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి ఏసీ దగ్ధమైంది. ఆసుపత్రిలోని నేత్రాలజీ విభాగంలోని హెచ్‌ఓడీ గదిలో ఈ ప్రమాదం జరిగింది. హెచ్‌ఓడీ మనీషా సహాయ విధుల నిమిత్తం తన గదిలోకి వచ్చి చూడగా ఒక్కసారిగా పొగలు కమ్ముకుని మంటలు చెలరేగాయి. సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు గది కిటికీ అద్దాలు పగలగొట్టారు. అనంతరం గౌలిగూడలోని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


వీసీ సుమంత్ (ఫైల్)

చిలకలగూడ : ఉన్నత చదువుల కోసం మరో వారం రోజుల్లో ఆస్ట్రేలియా వెళ్లాల్సిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి ఈ సంఘటన జరిగింది. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు వీసీ చంద్రశేఖర్ కుమారుడు వీసీ సుమంత్ అలియాస్ కార్తీక్ (22) ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు.. సీతాఫల్‌మండికి చెందిన వీసీ చంద్రశేఖర్‌కు ఇద్దరు కుమారులు. చిన్నకుమారుడు సుమంత్ ఇటీవల డిగ్రీ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం మరో వారం రోజుల్లో ఆస్ట్రేలియా వెళ్లనున్నాడు. ఆదివారం రాత్రి 11.45 గంటల సమయంలో స్నేహితుడైన అజయ్‌ను మైలార్‌గడ్డలోని అతని ఇంటివద్ద వదలివచ్చేందుకు ద్విచక్ర వాహనం (ఏపీ10బీఈ3392)పై సీతాఫల్‌మండి దత్తాత్రేయ ఆలయ లైన్ నుంచి బయలు దేరారు. సీతాఫల్‌మండి చౌరస్తా నుంచి మైలార్‌గడ్డ వెళుతుండగా ఫ్లైఓవర్‌పై నుంచి అతివేగంగా దూసుకొచ్చిన గుర్తుతెలియని డీసీఎం వాహనం వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో డ్రైవింగ్ చేస్తున్న సుమంత్ రోడ్డుపై పడడంతో డీసీఎం అతనిపై నుంచి వెళ్లింది. అజయ్ మరో వైపు పడడంతో స్వల్పగాయాలతో బయటపడ్డాడు. అజయ్ ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో సుమంత్ కుటుంబసభ్యులు గాంధీ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే సుమంత్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ప్రమాదం జరిగినా డీసీఎం ఆపకుండా అక్కడి నుంచి మరింత వేగంగా వెళ్లిపోయిందని బాధితుడు అజయ్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

డీసీఎం వాహనాన్ని గుర్తించేందుకు సీసీ కెమెరాల పుటేజీ పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతదేహానికి గాంధీ మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. సీతాఫల్‌మండి హిందు స్మశానవాటికలో నిర్వహించిన దహన సంస్కారాలకు పలుపార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు.

50 కిలోల గంజాయి స్వాధీనం


గంజాయి అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడ్డ ముగ్గురు మహిళలు

సికింద్రాబాద్: రైలులో గంజాయి సరఫరా చేస్తున్న ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు సోమవారం రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి రూ.7.50 లక్షల విలువచేసే 50 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జీఆర్‌పీ సికింద్రాబాద్ ఇన్‌ఛార్జి ఎస్పీ ఎస్.రాజేంద్రప్రసాద్ తెలిపిన మేరకు.. ఈనెల 27న జీఆర్‌పీ ఎస్‌ఐలు పలు రైళ్లలో తనిఖీలు నిర్వహించారు. లోకమాన్యతిలక్ రైలులో అనుమానాస్పదంగా పలు లగేజీ బ్యాగులు కనిపించాయి. అదే రైళ్లలో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకుని విచారించారు. నగరంలో విక్రయించేందుకు అస్సోం నుంచి గంజా యిని వారు తీసుకొచ్చినట్లు విచారణలో తేలింది. ఒడిస్సాకు చెందిన కొర్ర జమున (30), జీ.కాంతమ్మ (28), అనుకం ముట్టి (35)లపై కేసులు నమోదు చేసిన జీఆర్‌పీ పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

స్త్రీ శిశు సంక్షేమ శాఖపై హెచ్చార్సీలో ఫిర్యాదు

నాంపల్లి: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఊయల పథకాన్ని అమలు చేయడంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ నిర్లక్ష్యం వహిస్తోందంటూ బాలల హక్కుల సంఘం గౌరవ అధ్యక్షులు అచ్యుతరావు సోమవారం రాష్ట్ర మానవ హక్కుల సంఘంలో ఫిర్యాదు చేశారు. పిల్లల్ని కన్నవారు చెత్త కుప్పల్లో, ముళ్ళ కంపల్లో, మురికి కాలువల్లో పడవేస్తున్నారని, పిల్లలు పందులు, కుక్కలు చీమలకు ఆహారంగా మారుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. పిల్లలను కాపాడటానికి ప్రవేశపెట్టిన ఊయల పథకం అమలు చేసే విధంగా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని ఫిర్యాదులో కోరారు. ఫిర్యాదును స్వీకరించిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ నవంబరు 11వ తేదీలోగా సమగ్రమైన నివేదికను అందజేయాలని తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది.

రూ.4.5 కోట్ల లాటరీ పేరిట మోసం

– రూ.22 లక్షల స్మార్ట్‌గా దోపిడీ


అరిసిటిడే ఎరిక్ టొచుక్వ్ ఆనంద్

సాక్షి, సిటీబ్యూరో: మీరు 4.5 కోట్ల లాటరీ గెలుచుకున్నారంటూ నగర వాసికి భారీ మొత్తంలో కుచ్చుటోపీ పెట్టిన కేసులో ముగ్గురు నైజీరియన్లతో పాటు మరొకరిని సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ ఏసీపీ జయరాం తెలిపిన మేరకు.. నగరానికి చెందిన బాధితుడి సెల్ నంబర్‌కి 2015 ఏప్రిల్‌లో రూ.4.5 కోట్ల లాటరీ విన్నింగ్ ప్రైజ్‌మనీ గెలుచుకున్నట్టు ఎస్‌ఎంఎస్ వచ్చింది. ఇది నమ్మిన అతడు ఆ నంబర్‌లో సంప్రదించాడు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అకౌంట్ ఆఫీసర్ ఆశిష్ పటేల్ అంటూ ఓ వ్యక్తి పరిచయం పెంచుకున్నాడు. అతడు చెప్పిన మాటలు నమ్మిన బాధితుడు విడతల వారీగా దాదాపు రూ.22 లక్షలు అతడిచ్చిన బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేశాడు. మరో 2.6 లక్షలు ఇస్తే రూ.4.5 కోట్లు నీ బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయంటూ సమాధానమిచ్చాడు. అయితే ఆశిష్‌ను కలిసేందుకు న్యూఢిల్లీ వెళితే కలవలేదు. దీంతో మోసపోయానని సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదుచేసిన పోలీసులు బ్యాంక్ ఖాతాలు, నిందితుడి మొబైల్ కాల్ డేటా ఆధారంగా న్యూఢిల్లీలో ఉన్నట్టుగా గుర్తించారు. ఈ నెల 23న అక్కడి పోలీసుల సహకారంతో గొజే అరిసిటిడే, ఎరిక్ టొచుక్వ్, టొచుక్వ్, ఆనంద్ నగేషియాను పట్టుకున్నారు. వీరి నుంచి పాస్‌పోర్టు, మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. వీరిని న్యూఢిల్లీలోని సకేత్ కోర్టులో హాజరుపరిచి ట్రాన్సిట్ వారెంట్‌పై నగరానికి తీసుకొచ్చారు. సోమవారం న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

పచ్చదనంతో కనువిందు (పాత డంపింగ్ యార్డు)



బోడుప్పల్.. ది బెస్ట్

నగర శివారులో మున్సిపాలిటీగా ఆవిర్భవించిన ఏడాది లోనే అద్భుతమైన ప్రగతి పథంలో పయనిసున్న బోడుప్పల్ ఉత్తమ మున్సిపాలిటీగా ప్రశంసలందుకుంది. పారదర్శకమైన పౌరసేవలు, ప్రత్యేకంగా రూపొందించిన 'బోడుప్పల్ మున్సిపాలిటీ' మొబైల్ యాప్ ద్వారా అన్ని రకాల సేవలతో ప్రజలకు చేరువైన తీరు, ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరిస్తూ ముందుకెళుతోంది. – సాక్షి, సిటీబ్యూరో



- శివారు మున్సిపాలిటీలలో ప్రగతి పరుగులు ..
- మౌలికసదుపాయాల కల్పనలో ముందంజ
- ఆన్‌లైన్‌లో పారదర్శకంగా పౌరసేవలు
- ఆదర్శప్రాయంగా బోడుప్పల్ మున్సిపాలిటీ



ప్రశంస పత్రాలు

అందం–ఆహ్లాదం....

ఆ రహదారిలో నడిస్తే ఒకప్పుడు రకరకాల చర్మవ్యాధులు వచ్చేవి. కళ్లల్లో మంటలు పుట్టేవి. భయంకరమైన దుర్గంధం వల్ల అడుగు తీసి అడుగు వేయడం అసాధ్యంగా ఉండేది. బోడుప్పల్ డంపింగ్ యార్డు అది. దానివల్ల చుట్టుపక్కల సుమారు 15 కాలనీల జనజీవనం అస్తవ్యస్తమైంది. ఇప్పుడు ఆ డంపింగ్‌యార్డు స్వరూపమే మారింది. దాని చుట్టూ ఏర్పాటు చేసిన పచ్చికబయళ్లు, పూల మొక్కలు, మల్లె వంటి సువాసనలు వెదజల్లే పూలు డంపింగ్ యార్డు వాతావరణాన్ని పూర్తిగా మార్చివేశాయి. బోడుప్పల్, చెంగిచెర్లల నుంచి రోజుకు 65 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తున్నారు. దానిని తడి, పొడి చెత్తగా వేరు చేసి తడి చెత్తను వర్మికంపోస్టు ఎరువుగా మార్చే ప్రాజెక్టును ప్రారంభించారు. దీంతో ప్రతి రోజూ 10 టన్నుల వర్మి కంపోస్టు తయారవుతోంది. దానిని తిరిగే ప్రజలకు అతి తక్కువ ధరల్లో అందజేస్తున్నారు. పొడి చెత్తను రీసైక్లింగ్ యూనిట్‌లకు చేరవేస్తున్నారు. డంపింగ్‌యార్డు చుట్టూ ప్రహారీని నిర్మించడంతో ఆ మార్గంలో రాకపోకలకు ఉన్న ఇబ్బందులు తొలగిపోయాయి.



వర్మి కంపోస్ట్ తయారీ కేంద్రం

రహదారుల విస్తరణ...

వరంగల్ హైవే నుంచి బోడుప్పల్‌కు వెళ్లే రహదారి విస్తరణ చేపట్టారు. ఏడాది క్రితం ట్రాఫిక్ రద్దీతో, నరకప్రాయంగా ఉన్న అంబేద్కర్ చౌరస్తా ఇప్పుడు విశాలమైంది. దాంతో పాటు చెంగిచెర్ల రోడ్డు, అంబేద్కర్ చౌరస్తా నుంచి మల్లన్న గుడి వరకు ఉన్న రోడ్డు విస్తరణ పూర్తయ్యాయి. సుమారు రూ.1.7 కోట్లతో చేపట్టిన రోడ్ల వెడల్పుతో బోడుప్పల్‌లో వాహనాల రద్దీ చాలా వరకు తగ్గిపోయింది.రూ.40 లక్షలతో చేపట్టిన అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధి బోడుప్పల్‌కు కొత్తదనాన్ని తెచ్చిపెట్టింది. గోడలకు ఇరువైపులా వేసిన అందమైన పెయింటింగ్స్, బోడుప్పల్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద, చెంగిచెర్లలో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్‌లు, మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టాయిలెట్‌లు, వంద శాతం బహిరంగ మల విసర్జన రహిత మున్సిపాలిటీగా మార్చేందుకు చేపట్టిన కార్యక్రమాలు బోడుప్పల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాయి. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా 150 టాయిలెట్‌లను నిర్మించారు.

పారదర్శకంగా పౌరసేవలు....

బోడుప్పల్, చెంగిచెర్ల గ్రామాలతో గతేడాది ఏప్రిల్ 11వ తేదీన బోడుప్పల్ మున్సిపాలిటీగా ఆవిర్భవించింది. ఆ తరువాత వారం రోజుల్లో పౌరసేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల పౌరసేవలను ఈ పౌరసేవా కేంద్రం నుంచే అందజేస్తున్నారు. నిర్ణీత గడువులోగా సర్టిఫికెట్‌లు అందజేయలేకపోతే మున్సిపాలిటీయే వినియోగదారులకు రోజుకు రూ.50 చొప్పున (ఆలస్యానికి) పెనాలిటీ చెల్లించే పద్ధతిని ప్రవేశపెట్టింది. '' ఇది మా జవాబుదారీతనానికి నిదర్శనం. మున్సిపాలిటీ ఆవిర్భవించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ ఒక్కరికి మేం పెనాలిటీ చెల్లించే అవసరం రాలేదు. ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్లలోనూ వంద శాతం ప్రగతి సాధించాం'' అంటూ ధీమా వ్యక్తం చేశారు బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి. సుమారు రూ.5 కోట్ల ప్రాపర్టీ ట్యాక్స్ రాబట్టారు. ఫేస్‌బుక్, వాట్సప్, తదితర సామాజిక మాధ్యమాల ద్వారా సుమారు 750 ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించారు.



చెత్త సేకరణ కేంద్రం

తీరిన దాహం...

ఒకప్పుడు బోడుప్పల్ అనగానే మంచినీటి ఎద్దడి గుర్తుకొచ్చేది. 20 నుంచి 30 రోజులకు ఒకసారి వచ్చే నీళ్ల కోసం జనం తరచుగా గొడవలకు దిగేవారు. ఎండాకాలం వచ్చిందంటే నీటి సమస్య మరింత తీవ్రమయ్యేది. ఇప్పుడు ఆ సమస్య పూర్తిగా తొలగిపోయింది. 13000 కిలోలీటర్‌ల నీటిని రోజు విడిచి రోజు చొప్పున సరఫరా చేస్తున్నారు. సుమారు రూ.4 కోట్ల వ్యయంతో 300 మిల్లీ మీటర్‌ల డయా మంచినీటి పైపులైన్‌లు వేశారు. కరెంట్ అవసరం లేకుండా సిద్ధి వినాయకనగర్ నుంచి అన్ని ప్రాంతాలకు గ్రావిటీతో నీటి సరఫరా అవుతోంది. మరోవైపు కేశవనగర్, లక్ష్మీనగర్, ద్వారకాలకాలనీ, ఆంజనేయనగర్, గణేశ్‌నగర్,తదితర ప్రాంతాల్లో అతి పెద్ద సమస్యగా ఉన్న పారిశుధ్య సమస్య పరిష్కారమైంది. ఇళ్లల్లోంచి వచ్చే మురుగునీటిని బయటకు పంపేందుకు పైపులైన్‌లను ఏర్పాటు చేశారు.

ఒక్క యాప్‌తో అన్నీ పరిష్కారం



రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా 'బోడుప్పల్ మున్సిపాలిటీ' మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చాం. మున్సిపాలిటీ అందజేసే అన్ని రకాల సేవలను, సదుపాయాలను ఈ యాప్ ద్వారా పొందవచ్చు. వీధి లైట్లు, మంచినీరు, పారిశుద్ధ్యం, రోడ్ల మరమ్మతులు వంటి సమస్యలన్నింటికీ ఈ యాప్ ఒక పరిష్కారంగా నిలుస్తుంది. మున్సిపాటీ సమాచారం, పోలీస్‌స్టేషన్‌లు, సంబంధిత అధికారుల ఫోన్‌నెంబర్‌లు వంటి వివరాలన్నీ ఈ యాప్ ద్వారా లభిస్తాయి. మున్సిపాలిటీ ఆవిర్భవించి అప్పుడే ఏడాది గడిచిందా అనిపిస్తోంది. ఇంకా చేయవలసిన పనులు కూడా చాలా ఉన్నాయి. రూ.70 లక్షలతో చెంగిచెర్లలో వైకుంఠథామం (స్మశానవాటిక)ను, రూ.2 కోట్లతో లక్ష్మీనగర్‌లో పార్కును నిర్మించేందుకు ప్రణాళికలను రూపొందించాం.

– ఉపేందర్‌రెడ్డి, కమిషనర్


దాహం తీరింది



ఒకప్పుడు తాగునీటి కోసం బోడుప్పల్‌లో నిత్యం కొట్లాటలు, ఘర్షణలు జరిగేవి. నెలలో ఒకటి,రెండు సార్లు వచ్చే నీళ్ల కోసం జనం పడిగాపులు కాసేవారు. ఇప్పుడు కచ్చితంగా రెండు రోజులకు ఒకసారి మంచినీళ్లు వస్తున్నాయి. బోడుప్పల్‌లో ఇప్పుడు దాదాపుగా మంచినీటి సమస్య లేదు. విముక్తి లభించిందనే చెప్పాలి.

– కందుకూరి నవీన్, అన్నపూర్ణకాలనీ

రోగాల నుంచి విముక్తి



చెత్త డంపింగ్‌యార్డుకు ఎదురుగానే మా కాలనీ ఉంటుంది. ప్రతి రోజూ అక్కడి నుంచి వచ్చే దుర్గంధం, చెత్తను కాల్చినప్పుడు వచ్చే పొగవల్ల అనేక రకాల జబ్బులు వచ్చేవి. ఇప్పుడా సమస్యలు లేవు.

– అబ్రహంలింకన్, శ్రీ సాయినగర్



ఆహ్లాదం పంచే పచ్చదనం



కనువిందు చేసే మొక్కలు



పౌరసేవ కేంద్రం

హైదరాబాద్ | మంగళవారం | ఆగస్టు | 29 | 2017
సాక్షి

జూనియర్ చెఫ్..



చిట్టి చేతులతో గరిట పట్టి అద్భుత రుచులు సిద్ధం చేశారు. ఒకరికొకరు పోటీపడి మరీ తమ ప్రతిభను నిరూపించుకున్నారా చిన్నారులు. కూకట్‌పల్లి ఫోరం సుజ నామాల్‌లో జూనియర్ చెఫ్ ఫైనల్ పోటీలు నిర్వహించారు. ఈనెల 25, 26 తేదీల్లో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపిన 20 మంది ఫైనల్స్‌లో పోటీ పడ్డారు. వీరికి 'పాస్తా అండ్ బర్గర్ స్పెషల్' టాస్క్ ఇవ్వగా ముగ్గురు విజేతలుగా నిలిచినట్టు సుజనా ఫోరంమాల్ జీఎం తన్వీర్ షేక్ తెలిపారు. మొదటి విజేతగా స్కంధన్, రెండు, మూడు స్థానాల్లో అనీష్, హీరవ నిలిచారు.

– సాక్షి, సిటీబ్యూరో





పుత్లిబౌలిలో యువసేన యూత్ అసోసియేషన్ గణేశుడు

భిన్నరూపుడు.. బొజ్జ గణేశుడు

వినాయక చవితి ఉత్సవాలు మహానగరంలో అద్భుత సామూహిక వేడుక. గల్లీల్లో వెలిసే మండపాల్లో బొజ్జ గణేశుడు విభిన్న రూపాల్లో కొలువుదీరాడు. ఒక్కో రూపానికి ఓ అర్థం, పరమార్థం ఉండేలా విగ్రహాలను రూపొందించారు. దేశభక్తిని చాటుతూ తన ప్రాణాలను భరతమాతకు అర్పిస్తున్న సైనికుడు ఓ మండపంలో కొలువుదీరితే.. మరోచోట సదర్ గణపతి దర్శనమిస్తున్నాడు. ఇలాంటివి మరెన్నో ప్రత్యేకతతో కనిపిస్తున్నాయి. సోమవారం ఖైరతాబాద్ మహాగణపతి దర్శనం కోసం భక్తులు తరలివచ్చారు. ప్రాంగణంలో సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

– సాక్షి, సిటీబ్యూరో



చేలాపురాలో.. జై జవాన్.. జైకిసాన్..



చార్మినార్ వద్ద సదర్ గణేశుడు..



డ్రైఫ్రూట్స్ అలంకారంలో బసవతారకం కేన్సర్ ఆస్పత్రి సమీపంలోని విజయ గణపతి



గౌలిగూడలో శ్రీరామ గణేశుడి చెంత వాల్మీకీ మహర్షి



గౌలిపురా గాంధీబొమ్మ వద్ద ఏకాదశముఖి అవతారంలో..



రాజ్‌భవన్‌రోడ్‌లో వక్కలతో రూపొందించిన గణపతి



ఎల్‌బీనగర్ సిరినగర్‌లో న్యూస్ పేపర్ గణపతి





ఖైరతాబాద్ మహాగణపతి వద్ద సాంస్కృతిక సందడి..



నింబోలి అడ్డాలో గంగా సమేత ఈశ్వర అవతారంలో..



బర్కత్‌పురాలో ఉగ్ర నారసింహుడు తోడుగా..



గౌలిదొడ్డిలో ఆంజనేయ సమేతంగా..

అపర్ణ సరోవర్‌లో ఉత్సవ ఉత్సాహం..





నల్లగండ్ల అపర్ణ సరోవర్‌లో గణేష్ ఉత్సవాలు అంబరాన్నంటాయి. అపర్ణ సరోవర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మట్టి గణపతిని ప్రతిష్ఠించి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఆదివారం రాత్రి తాల్ సరోవర్ టీం నృత్యాంజలి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువత, చిన్నారులు డ్యాన్సులు, కీర్తనలతో సందడి చేశారు.

– శేరిలింగంపల్లి



వాక్ for స్ఫూర్తి..



మనసున్న హృదయాలు ర్యాంప్‌ని మెరిశాయి.. మానవత్వపు అందాన్ని చూపించాయి. బేగంపేటలోని స్ఫూర్తి ఫౌండేషన్‌కు విరాళాలు సేకరించేందుకు నగరానికి చెందిన డివైనోస్ లేడీస్ క్లబ్ సోమవారం 'వాక్ ఫర్ కాజ్' పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఇందుకు తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్ వేదికైంది. సినీస్టార్ కాజల్ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరైంది. క్లబ్ సభ్యులు డిజైనర్ దుస్తులు, ఆభరణాలు ధరించి ర్యాంప్‌వాక్ చేశారు. క్లబ్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఈ వేడుక నిర్వహించినట్టు క్లబ్ నిర్వాహకులు శిల్పా చౌదరి, మంజు గింజి తెలిపారు. నేహ అగర్వాల్ డిజైన్ చేసిన ఆభరణాలు మగువల మనసు దోచుకున్నాయి.

– సాక్షి, సిటీబ్యూరో






కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వుండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాలలాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్షైర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వవార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

ఔరా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



దండాలయ్యా.. ఉండ్రాలయ్యా



అంకుశాపూర్‌లో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేయడానికి వచ్చిన చిన్నారులు

మేడ్చల్ జోన్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. మండప పరిసర ప్రాంతాలన్నీ ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంటోంది.

– మేడ్చల్ జోన్ బృందం

ఘట్‌కేసర్ బజరంగ్ యూత్ అసోసియేషన్ మండపం





అలియాబాద్‌లో సీఏ భాస్కర్‌రెడ్డిని సన్మానిస్తున్న టీఆర్‌ఎస్‌జిల్లా నాయకుడు జగదీశ్‌గౌడ్



భోగారం గ్రామంలో...



జ్యోతిరావుపూలే కాలనీలో.. ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్



దమ్మాయిగూడ గ్రామంలో...



బాలాజీనగర్‌లో... సర్పంచ్ మల్లేశ్, ఉప సర్పంచ్‌శ్రీనివాస్




పూడూర్‌లో నిర్వహించిన అన్నదానం



కీసరలో గ్రామంలో...



శామీర్‌పేట్ పెద్ద చెరువు వద్ద చివరి పూజలు అందుకుంటున్న గణనాథుడు



మాణిక్యనగర్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు



మార్కండేయనగర్‌లో పూజల్లో భక్తులు



గాజులరామారం గ్రామంలో పూజల్లో పాల్గొన్న కూన శ్రీనివాస్‌గౌడ్



చింతల్‌లో నిమజ్జన సందడి

రగ్బీతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది


విద్యార్థులకు రగ్బీ క్రీడపై శిక్షణ ఇస్తున్న విదేశీ కోచ్‌లు

ఘట్‌కేసర్ టౌన్: యుద్ధ క్రీడ అయిన రగ్బీతో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని విజ్ఞాన్ హైస్కూల్ కరస్పాండెంట్ సురేశ్ అన్నారు. పట్టణంలోని విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులకు రగ్బీ ఆటపై అవగాహన కల్పించడానికి ఆస్ట్రేలియా, స్కాట్లాండ్, ఇంగ్లాండ్, వేల్స్‌కు చెందిన శిక్షకులతో సోమవారం తర్ఫీదు ఇప్పించారు. అనంతరం ఆస్ట్రేలియా కోచ్ ఇయాన్ ఫౌలర్, స్కాట్లాండ్ కోచ్ డేవిడ్ కాక్‌బర్న్, ఇంగ్లాండ్ కోచ్ జేమ్ ఫరీడన్, వెల్స్ కోచ్ అలెన్ హారిసన్ మాట్లాడుతూ.. రగ్బీ క్రీడపై విజ్ఞాన్ విద్యార్థులు ఉత్సాహం చూపించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రగ్బీ భారత జట్టు కోచ్ వెంకట్, మేనేజర్ రాజీవ్, తెలంగాణ కెప్టెన్ ఆదిత్య, విజ్ఞాన్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి, ఇన్‌చార్జ్ శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

ఘట్‌కేసర్: కొర్రెముల గ్రామ పంచాయతీలోని బాలాజీనగర్‌లో తెలంగాణ వాల్మీకన్ సమాజ్ మిత్ర ప్రగతి సంఘం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. సంఘం అధ్యక్షులుగా సునీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కేర్వాల్ జైవీర్, ఉపాధ్యక్షునిగా సుదేష్‌సింగ్, సహాయ కార్యదర్శిగా బి.అజయ్, కోశాధికారిగా పవన్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మనోజ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్‌లాల్ తాన్క్ పాల్గొన్నారు.

1104 యూనియన్‌ను గెలిపించండి


బాలాజీనగర్‌లో పర్యటిస్తున్న యూనియన్ సభ్యులు

జవహర్‌నగర్: కార్మికుల సమస్యల కోసం నిరంతరం పాటు పడుతున్న 1104 యూనియన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విద్యుత్ కార్మికులను 1104 యూనియన్ జిల్లా ఈస్ట్ సెక్రెటరీలు నిరంజన్‌రెడ్డి, బానోత్ శ్రీనివాస్‌నాయక్‌లు కోరారు. ఈ మేరకు 1104 యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో బాలాజీనగర్, అంబేద్కర్‌నగర్, యాప్రాల్‌లలో పర్యటించి విద్యుత్ సంస్థలో సెప్టెంబర్ 8న జరిగే ఎన్నికల్లో 1104కు మద్దతు ప్రకటించాలని కార్మికులను కోరారు. డివిజన్ అధ్యక్షుడు కిషోర్‌రాజు, వర్కింగ్ అధ్యక్షులు జనార్దన్, వెంకటేష్, కార్మికులు పాల్గొన్నారు.

యువకుడిపై కిడ్నాప్ కేసు నమోదు

ఘట్‌కేసర్: అన్నోజిగూడలోని ఎల్‌బీజీ కాలనీనివాసం ఉండే 14 ఏళ్ల బాలిక స్కూల్‌కని చెప్పి ఇంటి నుంచి వెళ్లింది. స్కూల్ యాజమాన్యం ఆ బాలిక తల్లికి ఫోన్ చేసి మీ కూతురు రాలేదని సమాచారం ఇచ్చారు. ఇంటి సమీపంలో ఉండే యువకుడిని నిలదీయగా సురేష్ వెంట మీ కూతురు సినిమాకు వెళ్లిందని తెలిపాడు. సురేశ్‌తో ఆమె కూతురు మండల కేంద్రంలోని రైల్వేగేట్ వద్ద కనిపించింది. తల్లిని చూసిన బాలిక యువకుడితో పారిపోయింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మరో వైపు సురేశ్ కనిపించడం లేదంటూ ఫిర్యాదు...

మండల పరిధిలోని అన్నోజిగూడలో నివాసం ఉండే సురేశ్ ఆదివారం బయటకువెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యు లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సురేశ్ ఆ బాలికతో వెళ్లి ఉంటా డని పోలీసులు అనుమానిస్తున్నారు.

పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు

కీసర: పంచాయతీ పరిధిలోని వివిధ కాలనీల్లో పేరుకుపోయిన వ్యర్థాలను సోమవారం జేసీబీ సహాయంతో తొలగించామని గ్రామ సర్పంచ్ చినింగని గణేశ్ తెలిపారు. గ్రామంలోని వివిధ కాలనీల్లో ప్రతిరోజు చెత్తను ట్రాక్టర్‌లో డంపింగ్‌యార్డుకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు.

అభినందనలు

మేడ్చల్: హైదరాబాద్‌లో నిర్వహించిన ఇంటర్ స్కూల్ కరాటే పోటీల్లో మేడ్చల్‌కు చెందిన విద్యార్థి బంగారు పతకం సాధించాడు. అండర్ 12 విభాగంలో మేడ్చల్ సెయింట్ క్లారెట్ పాఠశాలలో 5వ తరగతి అన్వేష్ రెడ్డి మంచి ప్రతిభ కనబరిచాడు. అదే విధంగాలక్ష్మీనర్సింహ, బ్రౌన్ మోడల్, గ్రూపు డీలో సాకేత్, విశాల్‌లు గోల్డ్ మెడల్‌లు సాధించారు. పాఠశాల యజమాన్యం సోమవారం వారిని అభినందించారు.

లక్ష్యానికి మించి మొక్కలు నాటుతాం


రాంపల్లి గ్రామంలో పండ్ల మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ జ్యోతి


దమ్మాయిగూడ గ్రామంలో...

కీసర: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యానికి మించి మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీఓ వినయ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం కీసర మండలంలోని వివిధ గ్రామాల్లో మొక్కలను నాటే పనులను ఆయన పరిశీలించారు. మండలంలో 4.8 లక్షల మొక్కలు ఈ ఏడాది నాటాలని నిర్దేశించారు. ఒక్కో గ్రామంలో 40 వేల మొక్కల చొప్పున మొక్కలు నాటేందుకు ఆయా పంచాయతీలు పనులు చేపడుతున్నాయని తెలిపారు. నాగారం, అహ్మద్‌గూడా, రాంపల్లి, దమ్మాయిగూడా తదితర గ్రామాల్లో హరితహారం పకడ్బందీగా కొనసాగుతోందన్నారు. రాంపల్లి, భోగారం, అంకిరెడ్డిపల్లి, దమ్మాయిగూడా తదితర గ్రామాల్లో సోమవారం గ్రామస్తులకు పండ్లు, ఔషధ మొక్కలు పంపిణీ చేశామని తెలిపారు. ఇప్పటివరకు మండలవ్యాప్తంగా 2.80 లక్షల మొక్కలను నాటామన్నారు. సర్పంచ్‌లు మునిగంటి జ్యోతిసురేశ్, అనురాధ, రాజమణి, మానస పాల్గొన్నారు.

నియామకం


వెంకటేశ్‌కు నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర రజక జేఏసీ చైర్మన్ పి.ఆంజనేయులు

జవహర్‌నగర్: కాప్రా మండల రజక జేఏసీ అధ్యక్షునిగా శాగంటి వెంకటేశ్ నియామకమయ్యారు. ఈ మేరకు తెలంగాణ రజక జేఏసీ చైర్మన్ పి.ఆంజనేయులు ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ... తెలంగాణలో రజకులు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే వరకు తమ పోరాటాన్ని ఆపేదిలేదన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా రజక సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి: జాక్టో


డీఆర్వోకు వినతి పత్రం సమర్పిస్తున్న జాక్టో నాయకులు

కీసరటౌన్: సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగులకు పాత పెన్షన్ (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని మేడ్చల్ జిల్లా ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి 'జాక్టో' ప్రభుత్వాన్ని కోరింది. ఈ సందర్భంగా సోమవారం వారు డీఆర్వో సురేందర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఎస్‌సీటీఏటీఎస్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, టీపీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఐలయ్య, ప్రెసిడెంట్ సిద్ధరాములు తదితరులు పాల్గొన్నారు.

నియామకం


నియామక పత్రాలు అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య

మేడ్చల్: మేడ్చల్‌కు చెందిన జి.అరుణ్‌యాదవ్‌ను రాష్ట్ర సంఘం కార్యదర్శిగా, గౌర్ల అశోక్‌ను నియోజకవర్గ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం నగరంలోని బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య వారికి నియామక పత్రాలు అందజేశారు.

విమోచన దినం అధికారికంగా నిర్వహించాలి


రెవెన్యూ సిబ్బందికి మెమోరాండం సమర్పిస్తున్న కార్యకర్తలు

శామీర్‌పేట్: ప్రభుత్వం అధికారికంగా విమోచన దినం నిర్వహించాలని కోరుతూ సోమవారం బీజేపీ మండల నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... కేవలం ఓటు బ్యాంకు కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినంను అధికారికంగా జరుపకపోవడం తెలంగాణ అమర వీరులను అవమాన పర్చడమే అని అన్నారు. వైస్‌ఎంపీపీ హృదయ్‌కుమార్, లాల్‌గడిమలక్‌పేట్ సర్పంచ్ బీర్కురి వెంకటేశ్, శ్రీనివాస్, ఈశ్వర్, నాగరాజు, మాధవరెడ్డి పాల్గొన్నారు.

అనుమతి లేని దుకాణాలను తొలగించాలి

మేడ్చల్: మేడ్చల్ మీదుగా వెళ్లే 44వ జాతీయ రహదారి పక్కన పారిశ్రామిక వాడ వద్ద వెలిసిన దుకాణాలను తొలగించాలని పట్టణ టీఆర్‌ఎస్ నాయకుడు బండమీది రవికుమార్ ముదిరాజ్ (బీఆర్‌ఎం) డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణ ఫర్నీచర్ వ్యాపారులతో కలిసి నగరపంచాయతీ కమిషనర్ రాంరెడ్డికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారి పక్కన ఉన్న స్థలంలో కొంతమంది వ్యాపారులు స్థలాలు అద్దెకిచ్చి 25 దుకాణాల వరకు ఏర్పాటు చేశారన్నారు. వాటికి ఎలాంటి అనుమతులు లేకున్నా రోడ్డపై యథేచ్ఛగా నడిపిస్తూ వ్యాపారుల పొట్టకొడుతున్నారని అన్నారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించాలని ఆయన వినతి పత్రంలో కోరారు.

వేధిస్తున్న భర్తపై కేసు నమోదు

ఘట్‌కేసర్: భార్యను వేధిస్తున్న భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని అన్నోజిగూడకు చెందిన ప్రియాంకను వరంగల్‌జిల్లా వర్ధన్నపేట మండలంలోని రామదాన్ తాండాకు చెందిన రవితో 2008 పెళ్లి చేసుకున్నాడు. ఏడాది తరువాత భర్త ఆమెను అనుమానించడమే కాక అసభ్య పదజాలంతో దూషించేవాడు. పది రోజుల క్రితం ఆమెను తీవ్రంగా గాయపరిచాడు. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యువతిని వేధిస్తున్న యువకుడిపై కేసు

ఘట్‌కేసర్: యువతని ప్రేమ పేరుతో వేధిస్తున్న యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌదరిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటాద్రి టౌన్‌షిప్‌లో నివాసం ఉండే విద్యార్థిని కొర్రెముల సమీపంలోని నల్లనర్సింహరెడ్డి కాలేజీలో చదువుతోంది. అదే కాలేజీలో చదువుతున్న వినోద్ ప్రేమ పేరుతో ఆమెను వేధిస్తున్నాడు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జూదరుల అరెస్ట్

శామీర్‌పేట్: గుట్టుచప్పుడు కాకుండా పేకాడుతున్న వారిని శామీర్‌పేట్ పోలీసులు అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్‌కు తరలించారు. శామీర్‌పేట్ సీఐ భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... శామీర్‌పేట్ మండలం తూంకుంటలోని ఓ గదిలో పేకాడుతున్నట్లు సమాచారం అందడంతో ఆదివారం సాయంత్రం ఆ స్థావరంపై దాడి చేసి ఏడుగురిని అరెస్ట్ చేసిన విషయం విధితమే. వారి నుంచి బైకులు, సెల్‌ఫోన్‌లు, నగదును స్వాధీనం చేసుకుని సోమవారం రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు.

స్టైతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు





మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
   3) డైనమో 4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు 2) 30 రోజులు
   3) ఒక రోజు 4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం 2) గాఢత
   3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(**integrated circuit**) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము 2) మెగ్నీషియం
   3) అల్యూమినియం 4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (**Optical fiberes**) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం 4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం 3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
    1) ఎరుపు 2) నలుపు
    3) నీలం 4) తెలుపు
11. 'డయోడ్'(**Diode**) ఉపయోగం ఏమిటి?
    1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
    2) విద్యుద్విశ్లేణకు (Electrolysis)
    3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
    4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?
    1) క్రిట్రాన్ 2) MOSFET
    3) ఘనస్థితి రిలే 4) సాలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
    1) సిలికాన్ 2) కార్బన్
    3) హైడ్రోజన్ 4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
    1) ఇనుము 2) కార్బన్
    3) సిలికాన్ 4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
    1) అతినీలలోహిత కిరణాలు
    2) మైక్రో తరంగాలు
    3) పరారుణ వికిరణం
    4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
    1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
    3) పాలి వినైల్ క్లోరైడ్
    4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
    1) పొటాషియం క్లోరైడ్
    2) సెల్యూలోజ్ నైట్రేట్
    3) పొటాషియం నైట్రేట్
    4) సెల్యూలోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
    1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
    2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
    3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
    4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
    1) 1 2) 2 3) 3 4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
    1) బెర్నౌలీ సిద్ధాతం
    2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
    3) పాస్కల్ సూత్రం
    4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
    1) మైక్రో తరంగాలు
    2) పరారుణ తరంగాలు
    3) శబ్ద తరంగాలు
    4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టైతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
    1) అనునాద శబ్దం
    2) సంపోషక వ్యతికరణం
    3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
    4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
    1) ఎరుపు 2) తెలుపు
    3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
    1) అనుదైర్ఘ్య తరంగాలు
    2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
    4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



కట్టా కవిత,
స్కూల్ అసిస్టెంట్,
కోదండాపూర్, మహబూబ్‌నగర్.



Real Numbers

Euclid's Division Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \le r \le b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer.

We apply the division lemma with a, b= 3

ఆమే టేలర్ గోర్డాన్. ప్రముఖ అమెరికన్ బాలె డ్యాన్సర్. క్లాసికల్ బాలె డ్యాన్స్‌ను విశ్వవ్యాప్తం చేసే గురుతర బాధ్యత తీసుకున్న ఈమె.. రచయిత, టీచర్, నృత్య దర్శకురాలు కూడా. ఈనెల 30న రవీంద్రభారతిలో నిర్వహించనున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన టేలర్ 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ విశేషాలు ఆమె మాటల్లోనే..

- సాక్షి, సిటీబ్యూరో



30న ప్రదర్శన..

భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో స్టెప్స్ డ్యాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో ఈనెల 30న రవీంద్రభారతిలో నిర్వహించనున్న కార్యక్రమంలో టేలర్.. స్టూడియో విద్యార్థులతో కలిసి బాలె డ్యాన్స్‌ను ప్రదర్శించనున్నారు. రాత్రి 7 గంటలకు ప్రదర్శన ప్రారంభమవుతుంది. ప్రవేశం ఉచితం.

చిన్నప్పటి నుంచే నాట్యమంటే ఆసక్తి. నా ఇష్టాన్ని గమనించి మా నాన్నమ్మ నాట్యం నేర్పించారు. డ్యాన్స్ కోసం 14 ఏళ్ల ఇంటిని వదిలేశాను. ఫిలాడెల్ఫియాలోని బ్యాలెట్ బోర్డింగ్ స్కూల్‌లో చేరాను. స్టోరీ టెల్లింగ్, కొరియోగ్రఫీ నేర్చుకున్నాను. కమ్యూనికేషన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ, పబ్లిషింగ్‌లో మాస్టర్స్ చేశాను. చదువు అనంతరం ఫ్రీలాన్స్ బాలె డ్యాన్సర్‌గా స్థిరపడ్డాను.

సిటీకి విజిటింగ్ టీచర్..

ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చాను. 25 దేశాలకు పైగానే తిరిగాను. నేను హైదరాబాద్‌కి విజిటింగ్ టీచర్‌ని. స్టెప్స్ డ్యాన్స్ స్టూడియోలో శిక్షణనిస్తాను. పరిస్థితుల్లో మార్పు వచ్చింది. ప్రస్తుతం శాస్త్రీయ నృత్యరీతులను ప్రోత్సహిస్తున్నారు. రానున్న రోజుల్లో నాట్యానికి బంగారు భవిష్యత్తు ఉంది.



వనవీణ.. కళా మేళా



ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన ఉద్యావన ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇక్కడ కొలువుదీరిన కళాకృతులు మంత్రముగ్ధుల్ని చేస్తున్నాయి. - సాక్షి, సిటీబ్యూరో





'సాక్షి ఎడ్జ్' ఆధ్వర్యంలో
స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ

సాక్షి, సిటీబ్యూరో: 'సాక్షి ఎడ్జ్' ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లిష్‌లో శిక్షణ నివ్వనున్నారు. ఈ కోర్సులో చేరేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. సెప్టెంబర్ 1–20 వరకు ప్రతిరోజు రెండు గంటలు (సాయంత్రం 5:30 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు) తరగతులు నిర్వహిస్తారు. కోర్సు ఫీజు రూ.3,000. అభ్యర్థులు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. బంజారాహిల్స్ రోడ్ నెంబర్.1లోని 'సాక్షి' ప్రధాన కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

SAKSHI edge

కళలు కాపాడుకోవాలి

సాక్షి, సిటీబ్యూరో: కోయ, తోలుబొమ్మలాట కళలు అంతరించిపోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని టీఎస్‌పీఎస్సీ చైర్మన్ గంటా చక్రపాణి అన్నారు. స్ఫూర్తి థియేటర్ ఫర్ ఎడ్యుకేషనల్ పప్పెట్రీ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతిలో 'శ్రీ రామానుజ వైభవం–కోయ, తొలుబొమ్మలాట' ప్రదర్శన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బుద్ధుడు, రామానుజాచార్యులు గొప్ప సంఘ సంస్కర్తలన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో కోయ, తొలుబొమ్మలాట కోర్సులు ప్రవేశపెడతామని వీసీ ఎస్వీ సత్యనారాయణ తెలిపారు. బొమ్మలాట ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గంటా చక్రపాణి, చిత్రంలో తెలుగు వర్సిటీ వీసీ సత్యనారాయణ





సాక్షి కూకట్‌పల్లి

హైదరాబాద్

మంగళవారం | ఆగస్టు | 29 | 2017



న్యూస్ బాక్స్

ఆర్యవైశ్య సంఘం యూత్ అధ్యక్షుడిగా నాగేందర్‌గుప్తా



మూసాపేట: కూకట్‌పల్లి మండల యూత్ అధ్యక్షుడిగా మూసాపేటకు చెందిన నాగేందర్ గుప్తా నియమితులయ్యారు. తనపై నమ్మకం ఉంచి పదవీ బాధ్యతలు అప్పగించినందుకు సంఘం ముఖ్య సలహాదారులు చెరుకు కుమారస్వామి, నేతి రాములు, కూకట్‌పల్లి అధ్యక్షుడు ఉప్పల చంద్రశేఖర్‌గుప్త, పూర్ణచందర్, కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

ఆల్విన్‌కాలనీ: ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా ఇబ్బందులు తొలగించేందుకు శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కారం చూపాలని కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ సూచించారు. పాపిరెడ్డి నగర్‌లో యూజీడీ పైపులైన్, రోడ్డు ప్యాచ్ వర్కులు చేయకపోవటంతో గుంతలు ఏర్పడి ఇబ్బందికరంగా ఉండటంతో మరమ్మతులు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పాపిరెడ్డి నగర్ జనరల్ సెక్రటరీ చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆలయ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డిలు కాలనీలోని సిబ్బందితో పనులు చేయించారు.

చిన్నారులకు ఎంఆర్ టీకాలు

మూసాపేట: మూసాపేటలోని పంచశీల స్కూల్‌లో సోమవారం రుబెల్లా, మిజిల్స్ టీకాలు విద్యార్థులకు వేశారు. మూసాపేట డివిజన్ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ డి.శ్రీనివాస్, నేతలు నర్సింగ్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రగతినగర్‌లో...

బాలాజీనగర్ డివిజన్ ప్రగతినగర్‌లోని శ్రీసాయివిద్యానికేతన్ స్కూల్‌లో మీజిల్స్, రుబెల్లా టీకాలు వేశారు. డివిజన్ కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ గార్లపాటి సత్యనారాయణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చందర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 13, 14, 18 పేజీల్లో


సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

కూకట్‌పల్లి: 97053 48167; బాలానగర్: 92905 93520
మూసాపేట: 90100 14344; కేపీహెచ్‌బీ కాలనీ: 97058 57777
మలేసియా టౌన్‌షిప్: 90101 13337; ఆల్విన్‌కాలనీ: 90102 02317
మోతీనగర్: 99083 62320; భాగ్యనగర్ కాలనీ: 90100 13692
జగద్గిరిగుట్ట 95055 07588; ఓల్డ్ బోయిన్‌పల్లి 9705347205

బాలానగర్ డివిజన్‌లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు



అక్రమ నిర్మాణాల జోరు

బాలానగర్: బాలానగర్‌లో డివిజన్ పరిధిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. భవన నిర్మాణ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆదేశాలు బేఖాతరు చేస్తూ.. గల్లీగల్లీలోనూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వదిలేయడంతో బిల్డర్లను మరింత ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. డివిజన్ పరిధిలోని కళ్యాణ్‌నగర్, సాయినగర్, సాయినగర్ కాలనీ బస్‌స్టాప్, ఫిరోజ్‌గూడలతో పాటు అనేక ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి.

నిర్మాణాలపై స్థానికులు ఎవరైనా సమాచారం అందిస్తే వారి పేర్లను నిర్మాణదారులకు జీహెచ్‌ఎంసీ అధికారులే చేరవేస్తున్నట్లు తెలిసింది. ఇష్టానుసారంగా కట్టుకుంటూ వెళితే జరగబోయే ప్రమాదాలకు బాధ్యులెవరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

వైభవంగా ఆలయ ప్రారంభోత్సవం



హారతి ఇస్తున్న తూముశ్రావణ్‌కుమార్

మూసాపేట: మూసాపేటలో నూతనంగా నిర్మించిన శ్రీబసవేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి. మూసాపేట డివిజన్ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, నారాయణఖేడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతప్పలు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు బాబురావు, శంకరప్ప, మారుతి, ఉమాకాంత్, సిద్దు, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, రాజు, ప్రభాకర్, వేణు, మంగమ్మ, నిర్వాహకులు లింగాయతు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి: రోశయ్య



ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ గవర్నర్ రోశయ్య, ఎమ్మెల్యే గణేష్‌గుప్తా

కేపీహెచ్‌బీకాలనీ: ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉంటూ అన్ని రంగాల్లోను రాణించే విధంగా కృషి చేయాలని తమిళనాడు మాజీ గవర్నర్ కోణిజేటి రోశయ్య అన్నారు. కూకట్‌పల్లి మండల ఆర్య వైశ్యసంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వ్యాపార, వాణిజ్య పరంగా వైశ్యులు రాణిస్తుండటం హర్షనీయమని, అయితే రాజకీయరంగంలోను వైశ్యులు రాణించే విధంగా ప్రతీ ఒక్కరూ చొరవ తీసుకోవాలని కోరారు. నూతన కార్యవర్గం మండల పరిధిలోని ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అనంతరం నిజామాబాద్ ఎమ్మెల్యే బిగ్గాల గణేష్‌గుప్తా మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండాలని, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఉప్పలపాటి చంద్రశేఖర్‌గుప్తా, కార్యదర్శిగా పి.రాజశేఖర్‌శెట్టి, కోశాధికారిగా సునీల్‌గుప్తా, మహిళా విభాగం అధ్యక్షురాలిగా మంజుల, కోశాధికారిగా ఉప్పల శ్వేత, యూత్ విభాగం అధ్యక్షుడిగా నాగేందర్‌గుప్తా, కార్యదర్శి రమేశ్‌లతో పాటు పలవురు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కె.దామోదర్‌గుప్తా, మహాసభల అధ్యక్షుడు ఎ.లక్ష్మీనారాయణ, మల్లికార్జున్, సినీనటుడు లక్ష్మీనారాయణ, వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయం చైర్మన్ చెరుకు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



Complete Community

విఘ్నరాజా నమోస్తుతే..!



పార్వతీ తనయుడి సేవలో నగరవాసులు తరిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించి భక్తిభావంతో గడుపుతున్నారు. ఎటు చూసినా ఆధ్యాత్మిక వాతావరణమే.. ఏ గల్లీలో వెతికినా ఆనంద సందోహమే..! ఆ చిత్రాల్నే పలువురు సాక్షి డివిజన్ వాట్సప్ గ్రూప్‌లలో పోస్ట్ చేశారు.



ప్రగతినగర్‌లోని శ్రీసాయి విద్యానికేతన్ స్కూల్‌లో.. - సత్యనారాయణ, కరస్పాండెంట్ (బాలాజీనగర్ డివిజన్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)



వినాయకుడి నిమజ్జనంలో తన్విత, మహిత మహేష్‌రెడ్డి, (మూసాపేట డివిజన్ గ్రూపులో పోస్ట్ చేశారు)



బాలానగర్ కోమటి బస్తీలో అంబటి సునీల్ కుమార్ పూజలు - విజయ్‌గౌడ్ (బాలానగర్ డివిజన్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)



ఎల్ఐజీ వెంచర్-2లో పూజలు - రవి (కేపీహెచ్‌బి డివిజన్ గ్రూపులో పోస్ట్ చేశారు)



భరత్‌నగర్ కాలనీ పోచమ్మ గ్రౌండ్‌లో ప్రత్యేక పూజలు - నాగిరెడ్డి, ఫతేనగర్ (ఫతేనగర్ డివిజన్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)



పూజలు చేస్తున్న ఎల్ఐజీ వెంచర్-2 అధ్యక్షుడు చావ రవి (కేపీహెచ్‌బీ గ్రూపులో పోస్ట్ చేశారు)

పబ్లిక్ డిమాండ్

రండి.. దారి చూపండి





మూసాపేట: చిన్నపాటి వర్షం కురిసినా బాలాజీ నగర్ డివిజన్ ప్రగతినగర్‌లో రోడ్డు నెంబర్-4 చెరువులా మారుతోంది. ఇళ్లలోకి నీళ్లు చేరుతున్నాయి. డ్రైనేజీ సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. వినాయక మండపానికి వెళ్లాలన్నా బురదలోంచి వెళ్లాల్సి వస్తోంది.

- సలీం, ప్రగతినగర్ నివాసి (బాలాజీనగర్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)

చీకటి.. వెలగవు ఒక్కటీ..





మోతీనగర్: శ్రీవివేకానందనగర్ నుంచి హైటెక్ సిటీకి వెళ్లే మార్గమధ్యలో కొన్ని రోజుల నుంచి వీధి లైట్లకు సంబంధించి ఆన్ ఆఫ్ స్విచ్ టైమర్ బాక్సు అందుబాటులో లేదు. వీధి దీపాలు వెలగకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిత్యం వీధిలైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలి.

- సామ కొండల్ రెడ్డి, శ్రీవివినగర్ (అల్లాపూర్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)

చెరువైన రోడ్డు.. పట్టదా గోడు



మోతీనగర్: ఇటీవల కురిసిన భారీ వర్షానికి అల్లాపూర్ ప్రధాన రోడ్డు వర్షపు నీటితో నిండిపోయింది. అసలే ఆ రోడ్డు ఎత్తులు, గుంతలతో ఉండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైటెక్ సిటీకి వెళ్లే దారి కావటంతో ఎప్పుడు చూసినా వాహనాలతో రద్దీ ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్షపు నీరు సక్రమంగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలి.

- నార్లపురం శ్రీనివాస్, లక్ష్మీనగర్ నివాసి (అల్లాపూర్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)

ఓ సారి ఇటు చూడు.. ఇదేనా రోడ్డు



మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని మూసాపేట బస్టాండ్ రోడ్డు గుంతలతో అధ్వానంగా మారింది. ప్రయాణికులు నిత్యం సతమతమవుతున్నారు. రోడ్డుపై నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. పలుమార్లు అధికారులకు వివరించినా పట్టించుకోలేదు. ఇప్పటికైనా రోడ్డుకు మరమ్మతులు చేయాలి.

- తూము విజయ్, మూసాపేట (మూసాపేట డివిజన్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)

డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి. వివరాలకు 97053 48167 నంబర్‌లో సంప్రదించండి.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం


రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను చెప్పుతో కొడుతున్న మహిళ


రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

కేపీహెబీకాలనీ/బాలానగర్: టీటీడీపీ కార్యనిర్వాహాక అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను టీఆర్‌ఎస్ పార్టీ కేపీహెచ్‌బీ డివిజన్ నాయకులు సోమవారం దగ్ధం చేశారు. కేపీహెచ్‌బీకాలనీ బస్టాప్ సెంటర్‌లో తెలుగు దేశం పార్టీ జెండా దిమ్మెను ఎవరో కూల్చివేస్తే దానిని ఎమ్మెల్యే కృష్ణారావుకు ముడిపెడుతూ ఇష్టారాజ్యంగా ఆరోపణలు గుప్పించిన రేవంత్‌రెడ్డికి తగిన గుణ పాఠం తప్పదని వారు హెచ్చరించారు. డివిజన్ టీఆర్‌ఎస్ ఇంచార్జ్ అడుసుమల్లి వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు సాయిబాబుచౌదరి, మాజీ అధ్యక్షుడు జనగాం సురేష్‌రెడ్డిల నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో రమ్యా సెంటర్‌కు తరలివచ్చి తెలుగుదేశం పార్టీకి, రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు భవాని, రవిచంద్రకళ, నాయకులు కుమార్, హరినారాయణ, సునీల్, వెంకటరమణ, రాజేశ్, రవి, ప్రతాప్, విజయశ్రీ, రాము, సుధ, మంజుల, మంగ, లక్ష్మి, వెంకటలక్ష్మి, మల్లికాంబ పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

రాష్ట్ర ప్రభుత్వం పైనా, స్థానిక శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావుపై అనుచిత వాఖ్యలకు నిరసనగా బాలానగర్‌లోని శోభన సెంటర్‌లో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో దహనం చేశారు.

కార్పొరేటర్ పర్యటన


బురదను శుభ్రం చేయిస్తున్న కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ప్రగతినగర్ రోడ్డు నంబర్ 5లో వర్షపు నీరు నిల్వ ఉండడంతో డివిజన్ కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి సోమవారం పర్యటించారు. సమస్యను పరిశీలించి వెంటనే పారిశుద్ధ్య విభాగం సిబ్బందితో శుభ్రం చేయించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా తాత్కాలికంగా ఎప్పటికప్పుడు నీరు వెళ్లిపోయేవిధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కోరారు. మెయిన్‌రోడ్డు నుంచి రోడ్డు నంబర్ 5లోకి రాకుండా స్పీడ్ బ్రేకర్ వేయాలని అధికారులకు సూచించారు. వార్డు కమిటీ సభ్యులు అరుణ శెట్టి, ప్రభాకర్‌గౌడ్, నేతలు భూమండ్ల అశోక్, తిరుపతిరెడ్డి, అశోక్ తదితరులు ఉన్నారు.

వర్షపు నీరు తొలగించేందుకు చర్యలు

ఓల్డ్ బోయిన్‌పల్లి:
ఇటీవల కురుస్తున్న వర్షాలకు డివిజన్‌లోని ఆయా ప్రాంతాలలో రహదారులపై నిలిచిన వర్షపు నీరును తొలగించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. సోమవారం ఆయన డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో పర్యటించారు. ఎంఎంఆర్ గార్డెన్ వద్ద వర్షపు నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రజల నుంచి ఫిర్యాదు రావడంతో తక్షణమే జీహెచ్‌ఎంసీ సిబ్బందిని రప్పించి నీటి నిల్వ లేకుండా పనులు చేయించారు. నాయకులు గడ్డం నర్సింగ్‌రావు. పోచయ్య, కర్రె జంగయ్య తదితరులు ఉన్నారు.

చెత్తను తొలగించండి


ముంపునకు గురైన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న దొడ్ల వెంకటేష్ గౌడ్, అధికారులు

ఆల్విన్‌కాలనీ: వర్షాల కారణంగా కాలనీల్లో ఏర్పడిన చెత్తను రోడ్లపై ఎప్పటికప్పుడు తరలించాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, పీజేఆర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, ధరణి నగర్ తదితర ప్రాంతాలలో వర్షం కారణంగా ముంపునకు గురైన ప్రాంతాలు, రోడ్లపై నిలిచిన వర్షపునీటి ప్రాంతాలను ఆయన అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ధరణి నగర్‌ను ఆనుకొని ఉన్న పరికి చెరువు మత్తడి వద్ద తాత్కాలికంగా ఇసుకతో కూడిన సిమెంట్ సంచులను వేసి నురుగు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన


పనులను పరిశీలిస్తున్న ముద్దం నర్సింహయాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట చెరువు కట్ట వినాయక నిమజ్జనం కోసం చేస్తున్న ఏర్పాట్లను జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ సోమవారం పరిశీలించారు. చెరువు కట్టపై ఇరిగేషన్ విభాగం, జీహెచ్‌ఎంసీ, విద్యుత్, జలమండలి పోలీసు అధికారులు నిమజ్జనం కోసం చేస్తున్న ఏర్పాట్లను, చెరువు కట్టకు ఉన్న ఫెన్సింగ్‌కు కలరింగ్ వంటి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నిమజ్జన సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను చేస్తున్నారని కార్పొరేటర్ తెలిపారు. ఆయన వెంట జీహెచ్‌ఎంసీ ఎఈ ఆరవింద్, నాయకులు గడ్డం నర్సింగ్‌రావు, ఓం ప్రకాశ్, కర్రె జంగయ్య, పోచయ్య ఉన్నారు.

ఓపెన్ నాలకు అభ్యంతరం లేదు



మోతీనగర్: సున్నం చెరువు నుంచి నిర్మించే ఓపెన్ నాలాకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని సమీపంలో నివసించే నిర్వాసితులు సోమవారం స్థానిక కార్పొరేటర్ సబిహా బేగానికి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే అధికారులు పలుమార్లు సర్వే చేశారని, ప్రణాళికలు ప్రభుత్వానికి అందజేసి నిధులు మంజూరవగానే పనులు చేపడతామని కార్పొరేటర్ తెలిపారు.

త్వరలోనే రోడ్డు ఎత్తు పెంచుతాం..


ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పండాల సతీష్ గౌడ్

బాలానగర్: దీన్‌దయాల్ నగర్‌లోని రోడ్డు ఎత్తును వర్షాకాలం తరువాత పెంచుతామని, తద్వారా ఈ ప్రాంతం జలమయం కాకుండా ఉంటుందని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన దీన్‌దయాల్‌నగర్‌లో పర్యటించారు. రోడ్లపై ఉన్న మట్టిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. కాలనీలోని సమస్యలన్నిటిని దశలవారీగా పరిష్కరిస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట కాలనీ అధ్యక్షుడు మహేందర్, మీనా, సాయిలు, పాండుగౌడ్ తదితరులు ఉన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ నిందితులకు శిక్షలు ఖరారు

మియాపూర్: మియాపూర్ ఠాణా పరిధిలో మోతాదుకు మించి మద్యం తాగి వాహనాలు నడిపిన 34 మందికి మియాపూర్ 9వ మెట్రో పాలిటిన్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్ జైలు శిక్షలు విధించారు. 16 మందికి రెండు రోజులు, 8 మందికి మూడు రోజులు, నలుగురికి 4 రోజులు, ఇద్దరికి 6 రోజులు, ఒక్కరికి ఏడు రోజులు, ఇద్దరికి 8 రోజులు, ఒక్కరికి 10 రోజులు జైలు శిక్షలు ఖరారు చేశారు.

వివేకానంద విగ్రహావిష్కరణ

చందానగర్: డివిజన్ పరిధిలోని గౌతమీనగర్‌లో ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహాన్ని బీజేపీ రాష్ట్ర విపత్తుల నివారణ కమిటీ కన్వీనర్ కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆదివారం రాత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు నూనే సురేందర్, ప్రధాన కార్యదర్శి జనార్దన్, కోశాధికారి మురళీధర్, కాలనీవాసులు సాయికుమార్, రామస్వామి, చిలకమణి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

చందానగర్: శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డికాలనీలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి స్థల సేకరణ కోసం స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ రాజేంద్రనగర్ ఆర్డీవో శ్రీనివాస్, తహశీల్దార్ తిరుపతిరావుతో కలిసి సోమవారం పర్యటించారు. పాపిరెడ్డి కాలనీ, రాజీవ్ గృహాకల్పలలో పర్యటించి రెవెన్యూ శాఖకు చెందిన ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలను పరిశీలించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని ఆర్డీవో శ్రీనివాస్ తెలిపారు. హౌసింగ్ శాఖ ఈఈ మూర్తి, డీఈ రాధాకృష్ణ, ఏసీపీ హరి, ఎస్‌వో మణిహారిక, ఆర్‌ఐ, సర్వేయర్, మాజీ కౌన్సిలర్ వీరేశంగౌడ్ తదితరులు ఉన్నారు.

ఇంగ్లిష్

ద డార్క్ టవర్:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.20; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.2.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.2.30, రా.8.10; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.35;

అనబెల్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.30, రా.8.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.00, మ.2.15, రా.8.30; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) సా.4.15; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, మ.3.40, రా.11.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.15, సా.5.25, రా.10.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.30, రా.10.45; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.12.30, సా.5.15, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.30, సా.4.55, రా.8.20; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.15, మ.1.45, సా.5.05, రా.10.40; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.4.55;

హిందీ

ఏ జెంటిల్‌మ్యాన్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.50, రా.7.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.30, రా.7.45; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) సా.4.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.2.00, రా.7.30, 10.20; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.40, రా.10.30; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.40, మ.1.35, రా.7.15, 10.10; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.25, సా.4.25, రా.11.05; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.00, మ.12.50, రా.7.35, 10.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.00, మ.3.20, రా.7.45, 10.30; లక్ష్మీకళ సినీప్రైడ్ (మూసాపేట్) సా.5.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.55, రా.7.45, 10.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.10, మ.1.05, రా.7.25, 10.50; రామకృష్ణ (అబిడ్స్) సా.6.00, రా.9.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.00, మ.3.15, సా.5.45, రా.11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.45, మ.12.50, సా.5.00, రా.7.55, 10.50; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) రా.10.45; సెన్సేషన్ ఇన్‌సోమ్నియా (ఖైరతాబాద్) మ.12.00, రా.7.00, 10.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.15, రా.9.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, రా.7.40, 10.30; వెంకటరమణ మెగాప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15;

ఖైదీ బ్యాండ్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) మ.1.55, రా.10.55; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.30; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) ఉ.11.30, మ.2.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.05; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.5.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.8.15; పి.వి.ఆర్. సెంట్రల్ సా.5.05; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.40, రా.8.00; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.12.50, రా.7.30;

బరేలీ కీ బర్ఫీ:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.20; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.5.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) రా.10.00;

బాబు మొషాయ్ బందూక్ బాజ్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) సా.4.40;బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.1.40; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.4.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.7.35; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00; పద్మావతి సినీప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.10.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.5.00;

టాయ్‌లెట్–ఏక్ ప్రేమ్ కథ:
ఐనాక్స్ (బంజారాహిల్స్) రా.10.20; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.10.10; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.1.40;

స్నిఫ్:
ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) సా.4.55; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.12.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.35; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.55; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.3.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.3.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.8.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.3.00;

దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా

నియోజకవర్గవ్యాప్తంగా వాడవాడలా గణనాథుల వద్ద సందడి కొనసాగుతోంది. పార్వతీసుతుని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. ఆయా డివిజన్ల పరిధిలోని కాలనీలు, బస్తీలలో ప్రతిష్ఠించిన గణనాథుల మండపాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు సాగుతున్నాయి. సోమవారం ఉదయం, సాయంత్రం గణేషుడి దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

–కూకట్‌పల్లి జోన్ బృందం


చిన్ని గణేషునికి చిన్నారి సహస్ర పూజలు


పీఆర్‌నగర్‌లో పూజలు చేస్తున్న కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్


గాయత్రినగర్‌లో పూజలు చేస్తున్న అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు


శేషాద్రినగర్‌లో పూజలు చేస్తున్న మర్యాద అశోక్ కుటుంబ సభ్యులు


శ్రీనల్లపోచమ్మ దేవాలయంలోని వినాయక మంటపంలో పూజలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు


ప్రగతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. గణనాథున్ని దర్శించుకున్న కార్పొరేటర్ దంపతులు పన్నాల కావ్య హరీష్ రెడ్డి


కూకట్‌పల్లి డివిజన్ పోచమ్మ దేవాలయంలో.. ప్రత్యేక పూజలు చేస్తున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ


గణేషునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కాంతారావు, ఎమ్మెల్సీ రామచంద్రరావు


శక్తినగర్‌లో గణేష్‌కు ప్రత్యేక పూజలు చేస్తున్న ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



దుర్గా సుమేత, కూకట్‌పల్లి



అశాంక్ రెడ్డి, భాగ్యనగర్ కాలనీ, కూకట్‌పల్లి



భవానీ, కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి



కె.ప్రజ్ఞ, వివేకానంద్ నగర్, కూకట్‌పల్లి



మల్లికార్జున్ రెడ్డి, ప్రగతినగర్, కూకట్‌పల్లి



అరుష్, ప్రగతినగర్, కూకట్‌పల్లి



శ్రీదేవి, వివేకానంద్ నగర్, కూకట్‌పల్లి



టి.బయపు రెడ్డి, కూకట్‌పల్లి



వి.సురేంద్రనాథ్ రెడ్డి, ఎమ్ఐజీ ఫేజ్-1, బీహెచ్ఈఎల్



సాక్షి మల్కాజిగిరి

హైదరాబాద్

మంగళవారం । ఆగస్టు । 29 । 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

అల్వాల్: 95539 55674, మల్కాజిగిరి: 97053 47199
నేరేడ్‌మెట్: 95539 55674, మౌలాలి: 81213 14143
గౌతంనగర్: 90102 62686, యాప్రాల్: 96034 62713

న్యూస్ బాక్స్

తైబజార్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని కాకతీయ నగర్, మూడుగుళ్ల ప్రాంతాలలో మంగళవారం తైబజార్ (వారాంతపు సంత) జరుగుతుంది.

వైద్యసేవలు

అల్వాల్, మల్కాజిగిరి, జవహర్‌నగర్, మౌలాలి ప్రభుత్వ ఆస్పత్రులలో మంగళవారం దంత పరీక్షలు, కంటి వైద్యం, సాధారణ చికిత్సలు నిర్వహిస్తారు.

రోడ్డుపై మురుగు నీరు



వెస్ట్ కాకతీయనగర్‌లో రోడ్డుపై పారుతున్న మురుగునీరు

నేరేడ్‌మెట్: వినాయకనగర్ డివిజన్ పరిధిలోని వెస్ట్ కాకతీయనగర్‌లో మురుగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఈ ప్రాంతంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ లీకేజీతో మురుగునీరు రోడ్డుపై పారుతుంది. తీవ్ర దుర్గంధం వెలువడుతోందని స్థానికులు వాపోతున్నారు. చాలా కాలంగా ఈ సమస్య ఉందని జీహెచ్‌ఎంసీ అధికారులకు చెప్పినా ఫలితం లేదని స్థానిక టీడీపీ సీనియర్ నాయకుడు రజాక్ అన్నారు.

నేత్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



నేత్ర వైద్యశిబిరంలో పరీక్షిస్తున్న వైద్యులు

గౌతంనగర్: ప్రతి ఒక్కరూ నేత్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గ్లోబల్ ఏంజిల్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు యమునాపాఠక్ అన్నారు. సోమవారం ఇందిరానెహ్రూ నగర్‌లో తమ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 206 మందికి పైగా పాల్గొన్నారు. ఇందులో 34 మందికి కంటి శస్త్ర చికిత్స కోసం పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించామన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంధత్వంలో భారతదేశం అగ్రస్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో కాంబ కన్వీనర్ డాక్టర్ వారణాసి రాంచందర్, కోటేశ్వరి, భవాని, విజయలక్ష్మి, బసవ లింగమ్మ, మల్లీశ్వరి, పుష్పగిరి ఆసుపత్రి వైద్యులు ప్రవీణ్, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 13, 14వ పేజీల్లో

ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ ఇవ్వాలి

కార్పొరేటర్ శిరిషా జితేందర్‌రెడ్డి

- పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాలి
- జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం



పెండింగ్ పనుల మ్యాప్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శిరిషా జితేందర్‌రెడ్డి, అధికారులు

గౌతంనగర్: గౌతనగర్ డివిజన్‌లోని ఇందిరానెహ్రూనగర్, జేఎస్‌ఎల్‌నగర్‌లో ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని స్థానిక కార్పొరేటర్ శిరిషాజితేందర్‌రెడ్డి జలమండలి అధికారులకు సూచించారు. సోమవారం తన నివాసంలో జలమండలి అధికారులతో పెండింగ్ పనులపై కార్పొరేటర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టిన పెండింగ్‌లోని తాగునీటి పైప్‌లైన్ పనులను తక్షణమే పూర్తి చేయించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్తగా పైప్‌లైన్‌లు వేయాలని కోరారు. తాగునీటి సరఫరా సమయాన్ని అరగంటకు బదులు గంటకు పెంచాలని ఆమె అధికారులకు సూచించారు. కుళాయి కనెక్షన్ల విషయంలో పేదలను ఇబ్బంది పెట్టొద్దని కోరారు. పెండింగ్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా జలమండలి అధికారులు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జలమండలి అధికారులు రవికిరణ్, మాధవి, శ్రీవాణి, చలం తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



మౌలాలి: మైనార్టీ, పేద విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి మహమూద్‌ఆలి పేర్కొన్నారు. సోమవారం లక్డీకాపూల్‌లోని ఉడ్ బ్రిడ్జి హోటల్‌లో తెలంగాణ మైనార్టీ ప్రిన్సిపాల్స్, తెలంగాణ ఉర్దూ ఫోరం ఆధ్వర్యంలో మైనార్టీ పాఠశాల కార్యదర్శి షఫియుల్లా ఐ.ఎఫ్.యస్, తెలంగాణ ఎక్స్‌లెన్సీ అవార్డు 2017 వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా మౌలాలిలోని మైనార్టీ పాఠశాల, సికింద్రాబాద్ ప్రిన్సిపాల్ శంకరయ్య, కార్యదర్శి షఫియుల్లాలను సన్మానించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

ట్రాఫిక్ సీఐ వెంకటయ్య



నేరేడ్‌మెట్ చౌరస్తాలోని షాపింగ్‌మాల్ వద్ద ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న సీఐ వెంకటయ్య

నేరేడ్‌మెట్: ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని మల్కాజిగిరి ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏ.వెంకటయ్య హెచ్చరించారు. సోమవారం నేరేడ్‌మెట్ చౌరస్తాలో కొత్తగా ఏర్పాటు చేసిన షాపింగ్‌మాల్ ఎదుట అడ్డగోలుగా వాహనాల పార్కింగ్‌తో ఆర్‌కే.పురం మార్గంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయనే ఫిర్యాదు నేపథ్యంలో సీఐ ఈ ప్రాంతాన్ని సందర్శించారు. రోడ్డు పక్కన కార్లు, ఇతర వాహనాలు పార్కు చేసి ఉండటాన్ని గుర్తించిన సీఐ షాపింగ్‌మాల్ నిర్వాహకులను పిలిచి హెచ్చరించారు. షాపింగ్ మాల్ ఆవరణలో మాత్రమే వాహనాలు పార్కు చేసుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సమస్య వస్తే చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు. అడ్డగోలుగా పార్కు చేసిన వాహనదారులకు జరిమానాలు విధిస్తామన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలని వినతి

మౌలాలి: మౌలాలి డివిజన్ పరిధిలోని కేసీఆర్ బస్తీ, పిల్లి నర్సింగ్‌రావు నగర్ కాలనీలలో పెండింగ్‌లో ఉన్న మంచినీటి పైపులైన్ పనులు పూర్తి చేయాలని కోరుతూ టీఆర్‌ఎస్ నాయకుడు మహ్మద్ ఉస్మాన్ సోమవారం జలమండలి డీజీఎం జాన్‌షరీఫ్‌కు వినతి పత్రం అందజేశారు. గత రెండు సంవత్సరాలనుండి పైపులైన్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని త్వరలో పనులు ప్రారంభించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన డీజీఎం మూడు నెలలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఉస్మాన్ తెలిపారు.




మధురానగర్ వడ్డెర బస్తీలో వినాయక మండపం వద్ద పూజలో పాల్గొన్న నేరేడ్‌మెట్ కార్పొరేటర్ శ్రీదేవి, నాయకులు


మిర్జాల్‌గూడలో .. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బి. సురేష్‌యాదవ్


జెఎల్‌ఎన్‌ఎస్‌నగర్‌లో అన్నదానం

నమో ఏకదంతాయ..

భక్తుల కోలాహలం... అన్నదాన కార్యక్రమాలు... ఉట్టి కొట్టేందుకు యువత కేరింతలు...లడ్డూ వేలంపాటలతో వినాయక మండపాలు సందడిగా మారాయి. నియోజకవర్గంలో వినాయక నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఏ మండపం వద్ద చూసినా ఉల్లాసభరిత వాతావరణంలో భక్తులు అన్నదాన కార్యక్రమాలు, వేలంపాటలు నిర్వహిస్తున్నారు. విశేష పూజలందుకున్న గణేశుడి లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు పోటీలు పడుతున్నారు. కొన్ని కాలనీల్లో డప్పు దరువు,మంగళ వాయిద్యాల నడుమ విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.

– మల్కాజిగిరి


యాప్రాల్ విజయ వినాయక ఆలయంలో పూజలందుకుంటున్న వినాయకుడు


గౌతంనగర్ డివిజన్‌లో కేటీఆర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలో పాల్గొన్న కార్పొరేటర్ శిరీషారెడ్డి


మౌలాలి భరత్‌నగర్‌లో...


వాణీనగర్ విజయ వినాయక ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కనకారెడ్డి, కార్పొరేటర్లు శిరీషాజితేందర్‌రెడ్డి, జగదీష్‌గౌడ్



భవిత,రాకేష్,మల్కాజ్‌గిరి



సాయిగౌతమి, వసంతపురి కాలనీ ,మల్కాజిగిరి


ఈస్ట్ కాకతీయనగర్ వినాయక మండపం వద్ద సంగీత కచేరిలో చిన్నారులు





మీనాక్షి,మౌలాలి జవహర్‌నగర్, హైదరాబాద్



సంజనాదేవి,పార్వతీనగర్ మల్కాజ్‌గిరి



అనూహ్య,వసంతపురి కాలనీ, మల్కాజ్‌గిరి



కుమారి, తిరుమల్‌నగర్, మౌలాలి

నిమజ్జన ఘాట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే


సఫిల్‌గూడ నిమజ్జన ఘాట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి

మల్కాజిగిరి: నిమజ్జనం చూడడానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి మల్కాజిగిరి సర్కిల్ అధికారులకు సూచించారు. కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్, శిరీషారెడ్డి, అధికారులతో కలిసి సఫిల్‌గూడ నిమజ్జన ఘాట్‌ను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీ వేణుగోపాల్, ఈఈ అనిల్‌రాజ్‌లను నిమజ్జన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. నిమజ్జనం వీక్షించడానికి వచ్చే భక్తులకు మంచినీటి వసతి, పార్కింగ్, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఈ నాగేంద్ర, ఏఈ దివ్యజ్యోతి, నాయకులు జితేందర్‌రెడ్డి, సతీష్‌కుమార్,వి.కె.మహేష్, మోహన్‌రెడ్డి, అయూబ్, కృష్ణగౌడ్,యామిని, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ


విద్యార్థులతో రోటరి క్లబ్ సభ్యులు

యాప్రాల్: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే చదువులో రాణించినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరతారని సైనిక్‌పురి రోటరీ క్లబ్ అధ్యక్షులు ఛాకో అన్నారు. సోమవారం కౌకూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ వారు విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, రోటరి క్లబ్ సభ్యులు శ్రీహరి, కందవల్లీ, శ్రీరామ్ శర్మ, విజయలక్ష్మి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

యూజీడీ పనులు ప్రారంభం


యూజీడీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కనకారెడ్డి, కార్పొరేటర్ జగదీష్‌గౌడ్

మల్కాజిగిరి: ఆర్‌కెనగర్ నుంచి మారుతీనగర్ వరకు రూ.50 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న యూజీడీ పైపులైన్ల పనులను సోమవారం ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి, కార్పొరేటర్ జగదీష్‌గౌడ్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓపెన్‌నాలాల స్థానంలో యూజీడీ ఏర్పాటు చేయడం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో యూజీడీ నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డీసీ వేణుగోపాల్, ఈఈ అనిల్‌రాజ్, డీఈ నాగేంద్ర, ఏఈ దివ్యజ్యోతి, నాయకులు మోహన్‌రెడ్డి, యామినీకుమార్,వినయ్, సంజయ్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి


ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లకు సమస్యలు విన్నవిస్తున్న కాలనీవాసులు

గౌతంనగర్: కాలనీ సమస్యల పరిష్కారానికి పాటుపడతానని ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి అన్నారు. సోమవారం గౌతంనగర్ డివిజన్ వాణీనగర్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు వీరభద్రరావు, వాయుపుత్ర శ్రీనివాస్, బాల్‌రాం రాజలింగం, మల్లయ్య, నర్సింగ్‌రావు తదితరులు తాగునీరు, డ్రైనేజీ, కమ్యూనిటీహాల్, రోడ్ల సమస్యలపై ఎమ్మెల్యే కనకారెడ్డి, కార్పొరేటర్ శిరీషా జితేందర్‌రెడ్డిలకు విన్నవించారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నెల రోజుల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

ఓయూలో నయా లుక్



ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన సైన్ బోర్డులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. జనవరి 3 నుంచి 7వ తేదీ వరకు ఓయూలో జరిగే జాతీయ సైన్స్ కాంగ్రెస్‌ను దృష్టిలో ఉంచుకొని అన్ని హంగులు సమకూరుస్తున్నారు. శతాబ్ది ఉత్సవాలు, న్యాక్ బృందం పర్యటన సందర్భంగా ఇప్పటికే ఓయూ క్యాంపస్‌ను సుందరీకరించిన అధికారులు క్యాంపస్ నయా లుక్ కోసం అనేక హంగులను ఏర్పాటు చేస్తున్నారు.

ఓబీసీ కమిషన్ ఏర్పాటుపై హర్షం


మల్కాజిగిరి చౌరస్తాలో బీజేపీ నాయకుల సంబరాలు

మల్కాజిగిరి: కేంద్రం ఓబీసీ కమిషన్ ఏర్పాటు చేయడం పట్ల మల్కాజిగిరి ఓబీసీ మోర్చా కన్వీనర్ రాములు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మల్కాజిగిరి చౌరస్తాలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల వారికి ఈ నిర్ణయంతో న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, శ్రీనివాస్, శ్రీనివాస్, సదానంద్‌గౌడ్, మోహన్‌రాజ్, సునిల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- ఆబ్కారీ మంత్రి పద్మారావు
- పలువురికి కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల అందజేత


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న మంత్రి పద్మారావు

చిలకలగూడ: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు నిరుపేద యువతుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఆబ్కారీ మంత్రి తీగుళ్ల పద్మారావు అన్నారు. నామాలగుండు పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులతో కలిసి రూ.25 లక్షల విలువైన చెక్కులను 41 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల కోసం నేరుగా తహసీల్దారు కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ముషీరాబాద్, మారేడుపల్లి తహసీల్దార్లు శైలజ, సుగుణ, కార్పొరేటర్లు సామల హేమ, భార్గవి, ధనుంజయగౌడ్, సరస్వతి, విజయకుమారి, పలువురు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాతో ప్రాణాంతక వ్యాధులకు చెక్

లాలాపేట: తట్టు, రుబెల్లా వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి చిన్నారులకు రక్షణగా ఎంఆర్ టీకాలను వేస్తున్నట్లు ఎస్పీహెచ్ఓ డా.రాజశ్రీ తెలిపారు. ఈ మేరకు సోమవారం తార్నాకలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో ఎంఆర్ టీకాలను వేశారు. స్థానిక కార్పొరేటర్ ఆలకుంట సరస్వతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాజశ్రీ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికి టీకా వేయించాలని సూచించారు.

శృంగేరి శంకరమఠంలో ఘనంగా గణపతి హోమం


ఆలయ ఆవరణలో హోమం చేస్తున్న అర్చకులు

యాప్రాల్: గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సైనిక్‌పురి శృంగేరి శంకరమఠం విజయ గణపతి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు, హోమాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గణనాథుడు భస్మాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం గణపతి నవార్ణ పూజ, సహస్ర మోదకార్చన, సహస్ర నామార్చన, గణపతి మూల మంత్ర నిత్య గణపతి హోమం, గణపతి సిద్ధ అఘోర పాశుపత హోమం, గణపతి కార్తికేయ పాశుపత హోమం, శ్వేతార్క పుష్ప హోమం, వివిధ హోమాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం లక్ష గరిక పూజ నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మాధికారి పండరినాథ్ తెలిపారు. భక్తులు పూజల్లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు కోరారు.

సాక్షి మేడ్చల్
హైదరాబాద్
మంగళవారం | ఆగస్టు | 29 | 2017



న్యూస్ బాక్స్

పాదయాత్రకు మద్దతుగా నేడు మానవహారం

మేడ్చల్: మేడ్చల్ జిల్లా కార్యాలయాలు మేడ్చల్‌లోనే ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఈనెల 31న చేయనున్నారు. ఈ పాదయాత్రకు మద్దతుగా నేడు మేడ్చల్‌లో మానవహారం నిర్వహిస్తున్నట్లు జిల్లా సాధన సమితి అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి తెలిపారు. మేడ్చల్ ప్రజలు మానవహారంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఖిలావత్ దివస్‌కు తపస్ మద్దతు

మేడ్చల్‌రూరల్: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించే ఖిలావత్ దివస్ (సామూహిక సెలవు)కు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు గడప నవీన్ మాట్లాడుతూ... సెప్టెంబర్ 2004 తర్వాత నియమితులైన ఉపాధ్యాయులందరికీ నూతన పెన్షన్ విధానం అమలు చేయడంతో పదవీ విరమణ అనంతరం వారి జీవితాలకు భద్రత లేకుండా పోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తపస్ సంఘ ఉద్యోగ ఉపాధ్యాయులంతా సామూహిక సెలవులో పాల్గొంటారనితెలిపారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

శామీర్‌పేట్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వర్షాలతో ఇళ్లు, ఇతర వస్తువులు నష్టం కలిగిన బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని శామీర్‌పేట్ తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలోమాట్లాడుతూ... గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ఇళ్లు కూలిపోయిన వారిని రెవెన్యూ అధికారులు గుర్తించినట్లు తెలిపారు. మండలంలోని జగన్‌గూడ గ్రామానికి చెందిన కటికెల రాజయ్య, ర్యాకల యాదగిరిలకు చెందిన పెంకుటిళ్లు కూలిపోయినందుకు వారికి రూ. 3200 చొప్పున నష్ట పరిహారం వస్తుందన్నారు. ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.

ప్రజా దర్బార్‌లో మూడు ఫిర్యాదులు

మేడ్చల్: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మూడు ఫిర్యాదులు అందాయని ఎంపీడీఓ దేవసహాయం తెలిపారు. కండ్లకోయలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని రెండు ఫిర్యాదులు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఒక ఫిర్యాదు అందాయన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 13,14 పేజీల్లో

బతుకమ్మ చీరల పంపిణీకి చర్యలు

కలెక్టర్ ఎంవీ రెడ్డి ఆదేశం

కీసరటౌన్: జిల్లాలో బతుకమ్మ చీరల పంపిణీకి అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ నిర్వహించిన సమీక్షలో బతుకమ్మ చీరలు, ఓటర్ల జాబిత సవరణ, వర్షాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సెప్టెంబర్ 18, 19, 20 తేదీలలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే అర్బన్‌లో ఓటర్ల జాబితానూ వచ్చే నెల 15లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

కలెక్టరేట్‌లో సోమవారం గణేశ్ నిమజ్జనంపై పోలీస్ అధికారులు, ఉత్సవ కమిటీతో కలెక్టర్ ఎంవీ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో గణేశ్ నిమజ్జన కార్యక్రమానికి 14 చెరువులను ఎంపిక చేశామన్నారు. అలాగే ప్రతి చెరువుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించామని తెలిపారు. నిమజ్జనోత్సవాన్ని శాంతియుతంగా జరిగే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జేసీ ధర్మారెడ్డి, డీఆర్వో సురేందర్‌రావు, డీపీఓ సురేష్‌మోహన్, జిల్లా అధికారులు, మున్సిపల్, పోలీస్, భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎంవీ రెడ్డి

ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు..

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై అధికారులు స్పందించి, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సోమవారం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులు ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వారం ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించే శాఖల అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

శిథిల పాఠశాల భవనాలు కూల్చేయండి

సాక్షి,మేడ్చల్ జిల్లా: శిథిలావస్థలో ఉన్న పాఠశాలల భవనాలు కూల్చి వేయటంతో పాటు భవనాలకు చిన్న, చిన్న మరమ్మతులుంటే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఎంవీరెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 63 పాఠశాలల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని, వీటిలో జీహెచ్ఎంసీ పరిధిలో 37, గ్రామీణ ప్రాంతంలో 26 శిథిలావస్థలో ఉన్నాయని, వీటిని వెంటనే కూల్చివేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మరమ్మతులు చేయాల్సిన పాఠశాలల వివరాలతో పాటు చిన్న, చిన్న అవసరాలు, మరుగుదొడ్ల మరమ్మతులు తదితర వాటిపై వెంటనే నివేదిక సమర్పించాలని డీఈఓ ఉషారాణికి ఆయన సూచించారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా సెప్టెంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఈఓ వెల్లడించారు. గ్రామాల్లో వేలాడుతున్న విద్యుత్తు తీగలను సవరించటంతోపాటు వర్షాకాలంలో విద్యుత్తు శాఖ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఎంవీరెడ్డి సూచించారు.

ఘనంగా వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ వేడుకలు



వీహెచ్‌పీఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న మేడ్చల్, హైదరాబాద్ జిల్లాల అధ్యక్షుడు

జవహర్‌నగర్: బాలాజీనగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) 11వ ఆవిర్భావ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా (వీహెచ్‌పీఎస్) మేడ్చల్, హైదరాబాద్ జిల్లాల అధ్యక్షుడు దళితరత్న చెలిమండ్ల గోవర్దన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వీహెచ్‌పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సమస్యలు పరిష్కరించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రంలో వికలాంగులపై వివక్ష కొనసాగడం బాధాకరమన్నారు. జిల్లాలో ఎంతో మంది వికలాంగులు ఇళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పింఛన్ డబ్బులు సమయానికి ఇవ్వకపోవడం దారుణమన్నారు. మానసిక వికలాంగులకు రూ.3వేల పింఛన్ అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మేడ్చల్ జిల్లా వీహెచ్‌పీఎస్ జిల్లా సెక్రటరీగా మొనార్ దుర్గాప్రసాద్, కాప్రా మండల అధ్యక్షునిగా నేతి శ్రీధర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం, జిల్లా మహిళా కన్వీనర్ మంగమ్మ, నాయకులు శ్రీనివాస్, శ్రీధర్, సదానందం, యాదగిరి, సింహాద్రియాదవ్, చారి, రమేష్ పాల్గొన్నారు.

కూలీ డబ్బులు చెల్లించాలి

ఘట్‌కేసర్ టౌన్: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద హరితహారం మొక్కలు నాటడానికి అంకుషాపూర్ గ్రామానికి చెందిన కూలీలు గుంతలు తీశారు. ఆ కూలీ డబ్బులు ఇంతవరకు చెల్లించకపోవడంతో సోమవారం వారు ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. నెలల తరబడి కూలీ డబ్బులు చెల్లించకపోవడంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా ఎన్ని రోజులు ఆగాలని కూలీలు అధికారులను నిలదీశారు. కొన్ని రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉపాధి హామీ కూలీలు

ఉపకారవేతనాలు వెంటనే విడుదల చేయాలి

మేడ్చల్: విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సభ్యులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాలు, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి విద్యా సంవత్సరంకు సరిపడే నిధులు ప్రభుత్వం ముందుగానే విడుదల చేయాలన్నారు. మేడ్చల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఎంపీడీఓ దేవసహాయం ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ధర్నాలో వివిధ కళాశాలల విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు భాస్కర్, నర్సింగ్‌రావు, పవన్‌కళ్యాణ్, నర్సింహ, ప్రశాంత్, సాయికిరణ్, శ్రావణి, ప్రవళిక, పల్లవి పాల్గొన్నారు.



మేడ్చల్‌లో ధర్నా చేస్తున్న విద్యార్థులు

దండాలయ్యా.. ఉండ్రాలయ్యా



అంకుశాపూర్‌లో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేయడానికి వచ్చిన చిన్నారులు

మేడ్చల్ జోన్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. మండప పరిసర ప్రాంతాలన్నీ ఆధ్యాత్మిక వాతావరణం సంతురించుకుంటోంది.

– మేడ్చల్ జోన్ బృందం



ఘట్‌కేసర్ బజరంగ్ యూత్ అసోసియేషన్ మండపం



అలియాబాద్‌లో సీఐ భాస్కర్‌రెడ్డిని సన్మానిస్తున్న టీఆర్ఎస్‌జిల్లా నాయకుడు జగదీశ్‌గౌడ్



భోగారం గ్రామంలో...



జ్యోతిరావుపూలే కాలనీలో.. ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్



దమ్మాయిగూడ గ్రామంలో...



బాలాజీనగర్‌లో... సర్పంచ్ మల్లేశ్, ఉప సర్పంచ్‌శ్రీనివాస్




పూడూర్‌లో నిర్వహించిన అన్నదానం



కీసరలో గ్రామంలో...



శామీర్‌పేట్ పెద్ద చెరువు వద్ద చివరి పూజలు అందుకుంటున్న గణనాథుడు



మాణిక్యనగర్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు



మార్కండేయనగర్‌లో పూజల్లో భక్తులు



గాజులరామారం గ్రామంలో పూజల్లో పాల్గొన్న కూన శ్రీనివాస్‌గౌడ్



చింతల్‌లో నిమజ్జన సందడి

రగ్బీతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది


విద్యార్థులకు రగ్బీ క్రీడపై శిక్షణ ఇస్తున్న విదేశీ కోచ్‌లు

ఘట్‌కేసర్ టౌన్: యుద్ధ క్రీడ అయిన రగ్బీతో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని విజ్ఞాన్ హైస్కూల్ కరస్పాండెంట్ సురేశ్ అన్నారు. పట్టణంలోని విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులకు రగ్బీ ఆటపై అవగాహన కల్పించడానికి ఆస్ట్రేలియా, స్కాంట్లాండ్, ఇంగ్లాండ్, వేల్స్‌కు చెందిన శిక్షకులతో సోమవారం తర్ఫీదు ఇప్పించారు. అనంతరం ఆస్ట్రేలియా కోచ్ ఇయాన్ ఫాలర్, స్కాట్లాండ్ కోచ్ డేవిడ్ కాక్‌బర్న్, ఇంగ్లాండ్ కోచ్ జేమ్ ఫరీడన్, వెల్స్ కోచ్ అలెన్ హారిసన్ మాట్లాడుతూ.. రగ్బీ క్రీడపై విజ్ఞాన్ విద్యార్థులు ఉత్సాహం చూపించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రగ్బీ భారత జట్టు కోచ్ వెంకట్, మేనేజర్ రాజీవ్, తెలంగాణ కెప్టెన్ ఆదిత్య, విజ్ఞాన్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి, ఇన్‌చార్జ్ శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

ఘట్‌కేసర్: కొర్రెముల గ్రామ పంచాయతీలోని బాలజీనగర్‌లో తెలంగాణ వాల్మీకన్ సమాజ్ మిత్ర ప్రగతి సంఘం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. సంఘం అధ్యక్షులుగా సునీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కేర్నాల్ జైవీర్, ఉపాధ్యక్షునిగా సుదేష్‌సింగ్, సహాయ కార్యదర్శిగా బి.అజయ్, కోశాధికారిగా పవన్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మనోజ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్‌లాల్ తాన్క్ పాల్గొన్నారు.

1104 యూనియన్‌ను గెలిపించండి


బాలాజీనగర్‌లో పర్యటిస్తున్న యూనియన్ సభ్యులు

జవహర్‌నగర్: కార్మికుల సమస్యల కోసం నిరంతరం పాటు పడుతున్న 1104 యూనియన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విద్యుత్ కార్మికులను 1104 యూనియన్ జిల్లా ఈస్ట్ సెక్రెటరీలు నిరంజన్‌రెడ్డి, బానోత్ శ్రీనివాస్‌నాయక్‌లు కోరారు. ఈ మేరకు 1104 యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో బాలాజీనగర్, అంబేద్కర్‌నగర్, యాప్రాల్‌లలో పర్యటించి విద్యుత్ సంస్థలో సెప్టెంబర్ 8న జరిగే ఎన్నికల్లో 1104కు మద్దతు ప్రకటించాలని కార్మికులను కోరారు. డివిజన్ అధ్యక్షుడు కిషోర్‌రాజు, వర్కింగ్ అధ్యక్షులు జనార్దన్, వెంకటేష్, కార్మికులు పాల్గొన్నారు.

యువకుడిపై కిడ్నాప్ కేసు నమోదు

ఘట్‌కేసర్: అన్నోజిగూడలోని ఎల్‌ఐజీ కాలనీనివాసం ఉండే 14 ఏళ్ల బాలిక స్కూల్‌కని చెప్పి ఇంటి నుంచి వెళ్లింది. స్కూల్ యాజమాన్యం ఆ బాలిక తల్లికి ఫోన్ చేసి మీ కూతురు రాలేదని సమాచారం ఇచ్చారు. ఇంటి సమీపంలో ఉండే యువకుడిని నిలదీయగా సురేష్ వెంట మీ కూతురు సినిమాకు వెళ్లిందని తెలిపాడు. సురేశ్‌తో ఆమె కూతురు మండల కేంద్రంలోని రైల్వేగేట్ వద్ద కనిపించింది. తల్లిని చూసిన బాలిక యువకుడితో పారిపోయింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మరో వైపు సురేశ్ కనిపించడం లేదంటూ ఫిర్యాదు...

మండల పరిధిలోని అన్నోజిగూడలో నివాసం ఉండే సురేశ్ ఆదివారం బయటకువెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యు లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సురేశ్ ఆ బాలికతో వెళ్లి ఉంటా డని పోలీసులు అనుమానిస్తున్నారు.

పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు

కీసర: పంచాయతీ పరిధిలోని వివిధ కాలనీల్లో పేరుకుపోయిన వ్యర్థాలను సోమవారం జేసీబీ సహాయంతో తొలగించామని గ్రామ సర్పంచ్ చినింగని గణేశ్ తెలిపారు. గ్రామంలోని వివిధ కాలనీల్లో ప్రతిరోజు చెత్తను ట్రాక్టర్‌లో డంపింగ్‌యార్డుకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు.

అభినందనలు

మేడ్చల్: హైద్రాబాద్‌లో నిర్వహించిన ఇంటర్ స్కూల్ కరాటే పోటీల్లో మేడ్చల్‌కు చెందిన విద్యార్థి బంగారు పతకం సాధించాడు. అండర్ 12 విభాగంలో మేడ్చల్ సెయింట్ క్లారెట్ పాఠశాలలో 5వ తరగతి అన్వేష్ రెడ్డి మంచి ప్రతిభ కనబరిచాడు. అదే విధంగాలక్ష్మీనర్సింహ, బ్రౌన్ మోడల్, గ్రూప్ డీలో సాకేత్, విశాల్‌లు గోల్డ్ మెడల్‌లు సాధించారు. పాఠశాల యజమాన్యం సోమవారం వారిని అభినందించారు.

లక్ష్యానికి మించి మొక్కలు నాటుతాం


రాంపల్లి గ్రామంలో పండ్ల మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ జ్యోతి


దమ్మాయిగూడ గ్రామంలో...

కీసర: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యానికి మించి మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీఓ వినయ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం కీసర మండలంలోని వివిధ గ్రామాల్లో మొక్కలను నాటే పనులను ఆయన పరిశీలించారు. మండలంలో 4.8 లక్షల మొక్కలు ఈ ఏడాది నాటాలని నిర్దేశించారు. ఒక్కో గ్రామంలో 40 వేల మొక్కల చొప్పున మొక్కలు నాటేందుకు ఆయా పంచాయతీలు పనులు చేపడుతున్నాయని తెలిపారు. నాగారం, అహ్మద్‌గూడా, రాంపల్లి, దమ్మాయిగూడా తదితర గ్రామాల్లో హరితహారం పకడ్బందీగా కొనసాగుతోందన్నారు. రాంపల్లి, భోగారం, అంకిరెడ్డిపల్లి, దమ్మాయిగూడా తదితర గ్రామాల్లో సోమవారం గ్రామస్తులకు పండ్లు, ఔషధ మొక్కలు పంపిణీ చేశామని తెలిపారు. ఇప్పటివరకు మండలవ్యాప్తంగా 2.80 లక్షల మొక్కలను నాటామన్నారు. సర్పంచ్‌లు మునిగంటి జ్యోతిసురేశ్, అనురాధ, రాజమణి, మానస పాల్గొన్నారు.

నియామకం


వెంకటేశ్‌కు నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర రజక జేఏసీ చైర్మన్ పి.ఆంజనేయులు

జవహర్‌నగర్: కాప్రా మండల రజక జేఏసీ అధ్యక్షునిగా శాగంటి వెంకటేశ్ నియామకమయ్యారు. ఈ మేరకు తెలగాణ రజక జేఏసీ చైర్మన్ పి.ఆంజనేయులు ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ... తెలంగాణలో రజకులు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే వరకు తమ పోరాటాన్ని ఆపేదిలేదన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా రజక సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి: జాక్టో


డీఆర్వోకు వినతి పత్రం సమర్పిస్తున్న జాక్టో నాయకులు

కీసరటౌన్: సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగులకు పాత పెన్షన్ (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని మేడ్చల్ జిల్లా ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి 'జాక్టో' ప్రభుత్వాన్ని కోరింది. ఈ సందర్భంగా సోమవారం వారు డీఆర్వో సురేందర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, అధ్యక్షులు కృష్టారెడ్డి, ఎస్‌సీటీఎఫ్‌టీఎస్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, టీపీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఐలయ్య, ప్రెసిడెంట్ సిద్ధ రాములు తదితరులు పాల్గొన్నారు.

నియామకం


నియామక పత్రాలు అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య

మేడ్చల్: మేడ్చల్‌కు చెందిన జి.అరుణ్‌యాదవ్‌ను రాష్ట్ర సంఘం కార్యదర్శిగా, గౌర్ల అశోక్‌ను నియోజకవర్గ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం నగరంలోని బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య వారికి నియామక పత్రాలు అందజేశారు.

విమోచన దినం అధికారికంగా నిర్వహించాలి


రెవెన్యూ సిబ్బందికి మెమోరాండం సమర్పిస్తున్న కార్యకర్తలు

శామీర్‌పేట్: ప్రభుత్వం అధికారికంగా విమోచన దినం నిర్వహించాలని కోరుతూ సోమవారం బీజేపీ మండల నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... కేవలం ఓటు బ్యాంకు కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినంను అధికారికంగా జరుపకపోవడం తెలంగాణ అమర వీరులను అవమాన పర్చడమే అని అన్నారు. వైస్‌ఎంపీపీ హృదయ్‌కుమార్, లాల్‌గడిమలక్‌పేట్ సర్పంచ్ బీర్కురి వెంకటేశ్, శ్రీనివాస్, ఈశ్వర్, నాగరాజు, మాధవరెడ్డి పాల్గొన్నారు.

అనుమతి లేని దుకాణాలను తొలగించాలి

మేడ్చల్: మేడ్చల్ మీదుగా వెళ్లే 44వ జాతీయ రహదారి పక్కన పారిశ్రామిక వాడ వద్ద వెలిసిన దుకాణాలను తొలగించాలని పట్టణ టీఆర్‌ఎస్ నాయకుడు బండమీది రవికుమార్ ముదిరాజ్ (బీఆర్‌ఎం) డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణ ఫర్నీచర్ వ్యాపారులతో కలిసి నగరపంచాయతీ కమిషనర్ రాంరెడ్డికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారి పక్కన ఉన్న స్థలంలో కొంతమంది వ్యాపారులు స్థలాలు అద్దెకిచ్చి 25 దుకాణాల వరకు ఏర్పాటు చేశారన్నారు. వాటికి ఎలాంటి అనుమతులు లేకున్నా రోడ్లపై యథేచ్ఛగా నడిపిస్తూ వ్యాపారుల పొట్టకొడుతున్నారని అన్నారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించాలని ఆయన వినతి పత్రంలో కోరారు.

వేధిస్తున్న భర్తపై కేసు నమోదు

ఘట్‌కేసర్: భార్యను వేధిస్తున్న భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని అన్నోజిగూడకు చెందిన ప్రియాంకను వరంగల్‌జిల్లా వర్ధన్నపేట మండలంలోని రామదాన్ తాండాకు చెందిన రవితో 2008 పెళ్లి చేసుకున్నాడు. ఏడాది తరువాత భర్త ఆమెను అనుమానించడమే కాక అసభ్య పదజాలంతో దూషించేవాడు. పది రోజుల క్రితం ఆమెను తీవ్రంగా గాయపరిచాడు. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యువతిని వేధిస్తున్న యువకుడిపై కేసు

ఘట్‌కేసర్: యువతని ప్రేమ పేరుతో వేధిస్తున్న యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌదరిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటాద్రి టౌన్‌షిప్‌లో నివాసం ఉండే విద్యార్థిని కొర్రెముల సమీపంలోని నల్లనర్సింహారెడ్డి కాలేజీలో చదువుతోంది. అదే కాలేజీలో చదువుతున్న వినోద్ ప్రేమ పేరుతో ఆమెను వేధిస్తున్నాడు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జూదరుల అరెస్ట్

శామీర్‌పేట: గుట్టుచప్పుడు కాకుండా పేకాడుతున్న వారిని శామీర్‌పేట్ పోలీసులు అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్‌కు తరలించారు. శామీర్‌పేట్ సీఐ భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... శామీర్‌పేట్ మండలం తూంకుంటలోని ఓ గదిలో పేకాడుతున్నట్లు సమాచారం అందడంతో ఆదివారం సాయంత్రం ఆ స్థావరంపై దాడి చేసి ఏడుగురిని అరెస్ట్ చేసిన విషయం విధితమే. వారి నుంచి బైక్‌లు, సెల్‌ఫోన్‌లు, నగదును స్వాధీనం చేసుకుని సోమవారం రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు.

సాక్షి కుత్బుల్లాపూర్

హైదరాబాద్

మంగళవారం । ఆగస్టు । 29 । 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

చింతల్ సాక్షి కార్యాలయం: 23081086, కుత్బుల్లాపూర్: 97053 47192, జగద్గిరిగుట్ట: 95530 22224, సుభాష్‌నగర్: 7989383158, దుండిగల్: 93908 40390, సూరారం: 98493 50144, గాజులరామారం: 99516 16081, చింతల్: 98666 59286, జీడిమెట్ల: 99085 05819, రంగారెడ్డినగర్: 9346431550, నిజాంపేట్: 97053 48167

న్యూస్ బాక్స్

అంగన్‌వాడీ సెంటర్ల అభివృద్ధికి కృషి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ కవిత

కుత్బుల్లాపూర్: అంగన్‌వాడీ సెంటర్ల అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఎంపీపీ సన్న కవిత అన్నారు. కొంపల్లి గ్రామంలోని పోచమ్మగడ్డలో రూ.6 లక్షలతో నూతనంగా నిర్మించనున్న అంగన్‌వాడీ భవన నిర్మాణానికి సోమవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో అంగన్‌వాడీ సెంటర్లకు సొంత భవనాలను సమకూర్చేందుకు చొరవ తీసుకుంటున్నానని, ఈ విషయంపై ఇప్పటికే మంత్రి కేటీఆర్‌కు, జిల్లా కలెక్టర్‌కు వివరించానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జెమ్మి నాగమణి, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది ఉన్నారు.

'ఫోన్ ఇన్'కు ఫిర్యాదుల వెల్లువ



సమస్యలు తెలుసుకుంటున్న జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ మాధవి

జీడిమెట్ల: జీడిమెట్ల బస్‌డిపోలో సోమవారం నిర్వహించిన 'ఫోన్ ఇన్' కార్యక్రమంలో పలు ఫిర్యాదులు అందాయి. డిపో మేనేజర్ మాధవి వివిధ సమస్యలు రాసుకుని వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. గాజులరామారం నుంచి కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డుకు బస్సులు నడపాలని రాఘవేంద్రరావు, అపురూప కాలనీ నుంచి ఉప్పల్‌కు బస్సులు వేయాలని లావణ్య, షాపూర్‌నగర్ నుంచి దుండిగల్‌కు బస్సు సర్వీసులు పెంచాలని కృష్ణ, శ్రీనివాస్ నగర్ నుంచి దుండిగల్‌కు బస్సులు నడపాలని చంద్రశేఖర్, జగద్గిరిగుట్ట నుంచి కాచిగూడకు బస్సులు వేయాలని బాలాజీ, అపురూప కాలనీ నుంచి దూలపల్లికి బస్సులు నడపాలని వేణుగోపాల్ కోరారు. అలాగే అపురూపా కాలనీ నుంచి వేవ్‌రాక్‌కు బస్సు సర్వీసులు పెంచాలని సత్యనారాయణ, దుండిగల్ నుంచి బాలానగర్‌కు ఉదయం వేళల్లో బస్సు ట్రిప్పులు పెంచాలని మల్లేశ్ కోరగా స్పందించిన మేనేజర్ ఉన్నతాధికారులకు సమస్యను నివేదించి పరిష్కరిస్తామన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 13,14వ పేజీలో

చినుకుపడితే గుబులే..!



వర్షం పడితే చెరువు అలుగు ఇలా (ఫైల్)

- చిన్నపాటి వర్షానికే వణుకుతున్న గాయత్రినగర్, గోదావరి హోమ్స్ కాలనీలు
- మంత్రి కేటీఆర్ ఆదేశించినా తీరని కష్టాలు



మంత్రి కేటీఆర్‌కు సమస్య వివరిస్తున్న వృద్ధురాలు (ఫైల్)

కుత్బుల్లాపూర్: చిన్నపాటి వర్షం పడినా ఆ రెండు కాలనీవాసులు భయం గుప్పెట్లో గడుపుతున్నారు. అధికారులు సర్వే చేశారు.. వర్షం నీరు సాఫీగా వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అయినా ఆ పనులు ఇంతవరకు కార్యరూపం దాల్చకపోవడంతో వారి బాధలు వర్ణనాతీతం. వాన కురిసిన ప్రతిసారి ఆ రెండు కాలనీలు, పదుల సంఖ్యలో అపార్ట్‌మెంట్‌లు ముంపునకు గురవుతున్నాయి. తమ బాధలు ఇంకా ఎన్నాళ్లు అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదీ కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్, గాయత్రి నగర్ వాసుల దుస్థితి.

గత ఏడాదే రూ.3 కోట్లతో ప్రణాళికలు..

వెన్నెలగడ్డ ఎన్నా చెరువు నుంచి అలుగు పొంగడం పరిపాటిగా మారింది. ఎగువ ప్రాంతంలో ఉండే మురుగుతో పాటు వర్షపు నీరు సైతం ఈ చెరువులోనే కలుస్తూ వచ్చింది. తాజాగా రూ.80 లక్షలతో సివరేజి లైన్ ఏర్పాటు చేసి మురుగును చెరువులో కలువకుండా 1.2 కిలోమీటర్ల మేర పైపులైన్ విస్తరించారు. ఇంత వరకు బాగానే ఉంది. వర్షపు నీరు వెళ్లేందుకు 2016 అక్టోబర్‌లో ప్రాజెక్ట్ అధికారులు, ఇరిగేషన్, రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ నాలుగు శాఖలు అటు ఫాక్స్‌సాగర్, ఇటు వెన్నెలగడ్డ ఎన్నాచెరువులో చేరి పొంగి పొర్లే వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు రూ.12 కోట్లతో అంచనాలు రూపొందించారు. వీటిలో రూ.3 కోట్ల మేర వెన్నెలగడ్డ చెరువు అలుగు నుంచి గాయత్రి నగర్, గోదావరి హోమ్స్ మీదుగా సుభాష్‌నగర్ నాలాలో కలిసేలా 450 మీటర్లు ఉందని తేల్చారు. సంవత్సరం గడుస్తున్నా ఇంత వరకు వర్షపు నీటి నాలా ఊసే లేదు.

వర్షం పడితే ఈ ప్రాంత వాసులకు చుక్కలే..

గాయత్రి నగర్ మొత్తం 20 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 300 వరకు పైగా ప్లాట్లు ఉండగా వాటిలో ఇప్పటి వరకు 60 శాతం నిర్మాణాలు మరో 20 శాతం అపార్ట్‌మెంట్లు వెలిశాయి. ఈ కాలనీకి ఆనుకుని గోదావరి హోమ్స్ 120 ప్లాట్లల్లో విస్తరించి ఉంది. అంతేకాకుండా సుమారు 20 నుంచి 30కి పైగా బహుళ అంతస్తుల నిర్మాణాలు ఉన్నాయి. వీరికి వర్షం పడిందంటే చుక్కలే కనిపిస్తున్నాయి. రాత్రిపూట పడితే జాగారం చేయాల్సిన దుస్థితి. మూడు రోజులుగా కురుస్తున్న వానలకు వీరు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. విష సర్పాలు కూడా ఇళ్లలోకి వస్తున్నాయని గగ్గోలు పెడుతున్నారు. దుర్గంధం భరించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు వచ్చి వెళ్తున్నారే తప్ప తమ సమస్యను పరిష్కరించడం లేదని వాపోతున్నారు.

మంత్రి కేటీఆర్‌కు వివరించాం



గత వర్షాకాలంలో మంత్రి కేటీఆర్ వెన్నెలగడ్డ చెరువు ప్రాంతాన్ని సందర్శించారు. మేము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయనకు వివరించాం. అధికారులు వెంటనే శాశ్వత పరిష్కారాన్ని చూపాలి. ఇప్పటికే అంచనాలు రూపొందించి సర్వే చేసిన ఆధారంగానే వర్షపు నీరు వెళ్లేందుకు నాలా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత వాసులుగా అందరం సంతోషిస్తాం. సమస్యను మంత్రి కేటీఆర్ సత్వరం పరిష్కరించాలి. – జి.శ్రీదేవి, గాయత్రీనగర్ వాసి

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



ప్రగతినగర్ అంబీర్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న సైబరాబాద్ సీపీ సందీప్ శాండిల్య

జగద్గిరిగుట్ట: ప్రగతినగర్ అంబీర్ చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను సోమవారం సైబరాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్య పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని కేపీహెచ్‌బీ, బాచుపల్లి పోలీసులకు సూచించారు. ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తులను ఎవరిని నేరుగా చెరువులోకి దిగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో కేపీహెచ్‌బీ సీఐ కుషాల్‌కర్, బాచుపల్లి సీఐ బాలకృష్ణారెడ్డి, ఎస్‌ఐ శంకర్ ఉన్నారు.

విద్యుత్ అమరవీరులకు నివాళి



ఐడీపీఎల్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

చింతల్: పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని 2000వ సంవత్సరంలో రైతులు ఛలో అసెంబ్లీ నిర్వహించగా వారిపై కాల్పులు జరిపి 9 మంది రైతులను అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పొట్టన బెట్టుకున్నారని సీపీఎం నాయకుడు కీలుకాని లక్ష్మణ్ ఆరోపించారు. రైతులపై కాల్పుల ఘటన జరిగిన 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం ఐడీపీఎల్ చౌరస్తాలో అమరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కె.వరప్రసాద్, బి.లింగస్వామి, బి.సత్యం, బి.నర్సింహులు, అంజయ్య, అశోక్, తిమ్మప్ప, అంజనీ తదితరులు పాల్గొన్నారు.

బొజ్జ గణపయ్యలకు పూజలు



కొంపల్లిలో ఎంపీ మల్లారెడ్డి పూజలు

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పలు మండపాల్లో కొలువైన గణనాథులు విశేష పూజలు అందుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో బొజ్జ గణపయ్యలను డప్పు చప్పుళ్లు, నృత్యాల మధ్య నిమజ్జనాలకు తరలించారు. చెరువుల వద్ద చిట్టి వినాయకులను నిమజ్జనం చేస్తూ చిన్నారులు ఫొటోలు దిగుతూ కనిపించారు.

– కుత్బుల్లాపూర్


అయోధ్యనగర్‌లో పూజల్లో పాల్గొన్న జైకుమార్‌గౌడ్, రాజేష్ యాదవ్


జీడిమెట్ల మల్లికార్జున స్వామి ఆలయంలో..


మాణిక్యనగర్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు


సుభాష్‌నగర్ డివిజన్ పూజల్లో సురేష్‌రెడ్డి


పీపీ నగర్‌లో పూజల్లో పాల్గొన్న కొలన్ హన్మంతరెడ్డి


యూనిక్‌స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన గణనాథులు


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్


పీపీఎస్ ఎన్విరాన్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఆకట్టుకుంటున్న మట్టి గణపతి


వెన్నెలగడ్డలోని పోచమ్మ, ఎల్లమ్మ ఆలయంలో పూజల్లో నాయకులు


ప్రగతినగర్ చెరువు వద్ద ఫొటో దిగుతున్న చిన్నారులు


మార్కండేయనగర్‌లో పూజల్లో భక్తులు


గాజులరామారం గ్రామంలో పూజల్లో పాల్గొన్న కూన శ్రీనివాస్‌గౌడ్


చింతల్‌లో నిమజ్జన సందడి

హైదరాబాద్ | మంగళవారం | ఆగస్టు | 29 | 2017 సాక్షి

పండగలను సామరస్యంగా జరుపుకోవాలి

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: గణేశ్ ఉత్సవాలు, బక్రీద్ పండుగను సామరస్యంగా జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భద్రత ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. వినాయక నిమజ్జన సందర్భంగా నియోజకవర్గంలోని వెన్నెలగడ్డ ఎన్నా చెరువు, లింగ్యా చెరువు, పెరికి చెరువు, సూరారం కట్టమైసమ్మ చెరువుల వద్ద భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. సమావేశంలో డీసీలు సుధాంశ్, విజయ్ కుమార్, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, దుండిగల్ సీఐ శంకరయ్య, ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్, ఆర్ అండ్ బి డీఈ రవీందర్‌గౌడ్, విద్యుత్ ఏడీఈ రాములు, ఇరిగేషన్ ఏఈ రామారావు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో పర్యటన

సూరారం హెచ్‌ఎంటీ సొసైటీ, షాపూర్‌నగర్, పాపయ్యయాదవ్ నగర్‌లలో వర్షాలకు పాడైన రోడ్లను సోమవారం ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డీఈ లాల్‌సింగ్‌లు పరిశీలించారు. తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే

సుచిత్ర జంక్షన్‌లో సుచిత్ర అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారంలో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీసీ సుధాంశ్, ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, మేనేజర్ పద్మారావులు పాల్గొన్నారు. అదే విధంగా దూలపల్లి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన హరిత హారం కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్‌లు పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో జెడ్పీ వైఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ చింతల లక్ష్మి, ఎంపీడీవో అరుణ పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో 'సెయింట్ ఆన్స్' ప్రతిభ



వాలీబాల్ పోటీల్లో ద్వితీయ స్థానం దక్కించుకున్న సెయింట్ ఆన్స్ హైస్కూల్ జట్టు

కుత్బుల్లాపూర్: తెలంగాణ ఐసీఎస్‌ఇ/ఐసీఐ స్కూల్స్ వాలీబాల్ టోర్నమెంట్‌లో కొంపల్లి సెయింట్ ఆన్స్ హైస్కూల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాలో జరిగిన పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొన్న సెయింట్ ఆన్స్ హైస్కూల్ విద్యార్థులు తమదైన శైలిలో విజృంభించి ఆడారు. హర్షిత్‌రెడ్డి మెరుగైన ఆట తీరుతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఫైనల్స్‌లో తడబడ్డ సెయింట్ ఆన్స్ హైస్కూల్ ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది. సోమవారం విద్యార్థులను స్కూల్ యాజమాన్యంతో పాటు పీఈటీ జోగిరెడ్డి అభినందించారు.

ప్రగతినగర్‌లో జలమండలి అధికారుల పర్యటన



ఉప సర్పంచ్ సుధీర్‌రెడ్డితో సమావేశమైన అధికారులు

జగద్గిరిగుట్ట: ప్రగతినగర్ గ్రామంలో సోమవారం జలమండలి అధికారులు పర్యటించారు. గోదవరి జలాల సరఫరా నిమిత్తం గ్రామ ఉప సర్పంచ్ చల్లా సుధీర్‌రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అధికారులు పలు అంశాలపై చర్చించారు. గ్రామ జనాభా, నీటి పైపులైన్లు, భవిష్యత్ అవసరాలు తదితర అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. ప్రగతినగర్‌లో పైలాన్ నిర్మించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్లు

దుండిగల్: డీపోచంపల్లి గ్రామ పరిధిలోని శ్రీ సాయిపూజా కాలనీలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కంటి, దంత, స్త్రీ, పురుషులు, పిల్లలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. శిబిరంలో పాస్టర్స్ కె.ఆర్.ప్రసాద్‌రావు, జోనాథన్, రుజువెట్, దశరథ నాయుడు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ నిర్లక్ష్యం.. వాహనదారుల ఇక్కట్లు



స్కూల్ వ్యాన్‌ను నెట్టుతున్న ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులు

సూరారం: అసలే గుంతలు.. ఆపై ఇరుకు రోడ్డు.. అయినా తనకేం అంటూ ఓ డ్రైవర్ తన వాహనాన్ని రోడ్డు మధ్యలో వదిలేసి వెళ్లడంతో వెనుక ఉన్న వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. హరన్‌లు ఎంతసేపు మోగించినా స్పందించకపోవడంతో అనుమానం వచ్చిన ఇతర వాహనదారులు ఆగివున్న వాహనం దగ్గరకు వెళ్లి చూడగా అందులో డ్రైవర్ లేకపోవడంతో అవాక్కయ్యారు. సోమవారం ఐడీపీఎల్ చౌరస్తాలో ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు రోడ్డు మధ్యలో నిలిచిపోయింది. డ్రైవరు ఎంత ప్రయత్నించినా స్టార్ట్ కాకపోవడంతో బస్సును రోడ్డుమధ్యలో వదిలేసి వెళ్లిపోయాడు. దీంతో అక్కడ విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది అక్కడికి చేరుకుని బస్సును పక్కకు తప్పించారు.

ఆంజనేయ స్వామిపై లఘు చిత్ర నిర్మాణం



సీడీని ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

దుండిగల్: దుండిగల్ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామిపై లఘు చిత్రాన్ని నిర్మించారు. శంభుని కుమార్ రచించిన శ్రీ దుండిగల్ ఆంజనేయ ద్విశతి ఆధారంగా నిర్మించిన చిత్ర సీడీలను సోమవారం గ్రామంలోని ఆలయంలో పలువురు వక్తలు ఆవిష్కరించారు. ఆలయంలో గణేశ్ నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని, ఆంజనేయ స్వామి లఘు చిత్రాన్ని నిర్మించడం ఆనందంగా ఉందని చైర్మన్ కె.ఎం.రావు తెలిపారు. కార్యక్రమంలో రవీంద్రనాథ్, చినంగి వెంకటేశం ముదిరాజ్, అమరం కృష్ణారెడ్డిలు ఉన్నారు. లఘు చిత్రాన్ని యూ ట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

తడి, పొడి చెత్తపై అవగాహన



మల్లారెడ్డినగర్‌లో మండపాల వద్ద చెత్త డబ్బాలు ఏర్పాటు చేసిన దృశ్యం

సుభాష్‌నగర్: తడి, పొడి చెత్తను వేరు చేసే విధానాన్ని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అధికారులు వినూత్న ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం గాజులరామారం డివిజన్ మల్లారెడ్డినగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద తడి, పొడి చెత్త సేకరణకు డబ్బాలను ఏర్పాటు చేశారు. ఏఎంహెచ్‌ఓ శివప్రసాద్ మాట్లాడుతూ విగ్రహాలను నిమజ్జనానికి తరలించేంత వరకు తడి, పొడి చెత్తను వేరు చేసే విధానాన్ని మండప నిర్వాహకులకు తెలియజేశారు. ఇదే విషయం మండపానికి వచ్చే భక్తులకు అవగాహన కల్పించాలని సూచించారు.

శునకాల స్వైర విహారం

యువకునిపై వీధి కుక్క దాడి



గాయపడిన యువకుడు

చింతల్: చింతల్ డివిజన్‌లో వీధి కుక్కలు రోజు రోజుకు విజృంభిస్తున్నాయి. పలు కాలనీల్లో గుంపులు గుంపులుగా తిరుగుతూ రోడ్డు వెంబడి వెళ్లే వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రోడామేస్త్రీనగర్, భగత్‌సింగ్ నగర్‌లలో వీటి బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నారు. శునకాలు దాడిచేసిన సమయంలో హడావిడి చేసే అధికారులు కొన్ని రోజుల అనంతరం వాటి విషయాన్ని మరచిపోతున్నారని విమర్శిస్తున్నారు. సోమవారం భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన ఏలెపు సూరిబాబు అనే వ్యక్తిని గాయపరిచి మరో ఇద్దరిని వెంబడించిందని స్థానికులు పేర్కొన్నారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న టీఆర్‌ఎస్ నేత కేపీ విశాల్

సుభాష్‌నగర్: గాజులరామారంలోని షరీఫ్ హజరత్ సయ్యద్ షా అలీ దర్గాలో ఆదివారం రాత్రి చందనోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు. టీఆర్‌ఎస్ నాయకుడు కేపీ విశాల్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ గణేశ్

దుండిగల్: గ్రామంలో యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు దుండిగల్ సర్పంచ్ కావలి గణేశ్ అన్నారు. గ్రామంలోని మున్నురు బస్తీలో రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పలు వీధుల్లో ముందుగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసిన తరువాత రోడ్లను వేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి, పీఏసీఎస్‌ఇ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రాజు పటేల్, సత్యనారాయణ, యాదమ్మ తదితరులు ఉన్నారు.

సాక్షి ఉప్పల్

హైదరాబాద్

మంగళవారం | ఆగస్టు | 29 | 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

ఉప్పల్: 97053 48172, ఏఎస్‌రావునగర్: 99511 36595
కాప్రా: 97053 47198, బోడుప్పల్: 97053 47203
రామంతాపూర్: 90102 00203, నాచారం: 97054 44097
కుషాయిగూడ: 98482 67088, మల్లాపూర్: 90100 15503
హబ్సిగూడ: 9849460939, మేడిపల్లి: 90100 15963

న్యూస్ బాక్స్

3న ఉచిత ఆయుర్వేద సలహా శిబిరం

ఏఎస్‌రావునగర్: రుషి పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ట్రస్ట్ కార్యాలయం (ప్లాట్ నెంబర్ 1–19–46, హెచ్‌ఐజీ, ఎ–40 ఉషోదయా సూపర్ మార్కెట్ వెనుక, ఏఎస్‌రావునగర్)లో ఉచిత ఆయుర్వేద సలహా శిబిరం ఏర్పాటు చేసినట్లు ట్రస్టీ మారేపల్లి సూర్యనారాయణ తెలిపారు. సలహా శిబిరంలో ఆయుర్వేద వైద్యురాలు గాయత్రీదేవి అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తారని వివరించారు. వివరాలకు 040–271032550లో సంప్రదించవచ్చు.

'ప్రజావాణి' దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

ఏఎస్‌రావునగర్: 'ప్రజావాణి' ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పంకజ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో జరిగిన 'ప్రజావాణి'లో వివిధ విభాగలకు చెందిన నాలుగు దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో వాల్యువేషన్ అధికారి రవీందర్, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఎంటామాలజీ ఏఈ శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు.

దాడికి పాల్పడ్డ వారిని అరెస్టు చేయాలి



కుషాయిగూడ ఏసీపీ కలిసిన ప్రొగ్రెసీవ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఉమెన్ రాష్ట్ర అధ్యక్షురాలు

కుషాయిగూడ: పేదలకు అండగా నిలిచిన తెలంగాణ ప్రగతి మహిళ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సయ్యద్ యూసూబీపై దాడికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ప్రోగ్రెసీవ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఉమెన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంధ్య డిమాండ్ చేశారు. సోమవారం బాధితురాలితో కలిసి కుషాయిగూడ ఏసీపీ సయ్యద్ రఫీక్‌కు ఆమె వినతిపత్రం అందజేశారు. హెచ్‌బీకాలనీ కై లాసరిగిలో జాఫిర్‌బీ, జమ్లీబాయ్‌లకు చెందిన స్థలాల్లో నిర్మించుకున్న బీస్‌మెంట్ కూల్చివేతల అంశంలో వారికి అండగా నిలిచిన యూసూబీపై గుండాళ్ల దాడికి పాల్పడటం అప్రజాస్వామికమన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను ఆమె తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన రాందాసు, అతని అనుచరులను వెంటనే అరెస్టు చేయకపోతే ఆందోళన చేపడతామన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 13,14,18వ పేజీల్లో

మురుగు సమస్యకు పరిష్కారమెప్పుడో?

- ఏడాది నుంచి రోడ్లపై డ్రైనేజీ మురుగు
- అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని వైనం



వెంకటసాయినగర్ కాలనీ ప్రధాన రహదారిలో ..



తొలగించిన మ్యాన్ హోల్‌పై కప్ప

బోడుప్పల్: చెంగిచర్ల వెంకటసాయినగర్‌లో డ్రైనేజీ మురుగు సమస్య తీవ్రంగా ఉంది. ఏడాది కాలం నుంచి ఈ సమస్యను కాలనీవాసులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారిలో వెళ్లాలంటే నరకంగా మారింది. వాహనదారులు కూడా వెళ్లలేని పరిస్థితి. రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీటితో విపరీతమైన దుర్వాసనతో పాటు ఈగలు, దోమలు వృద్ధి చెంది కాలనీవాసులకు కంటిపై కునుకులేకుండా చేస్తున్నాయి. ఈ రహదారిపై వెళ్లాలంటే ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తుంది. ఇదే విషయమై అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

రోడ్లపైనే మురుగు ప్రవాహం

చెంగిచర్లలోని వెంకటసాయినగర్ కాలనీ 2011లో ఏర్పడింది. సుమారు 235 పైగా కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. ఇక్కడ నివసించే వారంత పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే. కాలనీ ఏర్పడినప్పుడు కాలనీలోని అన్ని వీధుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టి ప్రతి ఇంటికీ డ్రైనేజీ కనెక్షన్ ఇచ్చారు. కాలనీ నుంచి వచ్చే మురుగునీరు బయటకు పోవడానికి అవుట్ లెట్ లేదు. దీంతో కాలనీలో చేపట్టిన పైపులైన్లు నిండి పోయి ఇళ్లలోనే వెనకకు వస్తుంది. కొంత మంది కాలనీవాసులు తమ ఇళ్లలోకి రాకుండా ఉండటం కోసం రోడ్డుపై డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ మూతలు తొలగించారు. ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరంతా ప్రస్తుతం ఏడాది కాలంగా రోడ్లపైనే ప్రవహిస్తుంది.

కాలనీ పట్ల వివక్ష



మున్సిపల్‌కు అన్ని రకాల పన్నులు సకాలంలో కడుతున్నా మాకాలనీ పట్ల అధికారులు వివక్షత చూపుతున్నారు. సంవత్సర కాలంగా తమ కాలనీలో మురుగునీరు ప్రవహిస్తున్నా ఇప్పటి వరకు పరిష్కారం చూపడం లేదు. మురికి కూపంగా మారి కాలనీవాసులు అంటువ్యాధుల బారిన పడుతున్నారు. – రాములు, వెంకట సాయినగర్‌కాలనీ అధ్యక్షుడు

అనారోగ్యానికి గురవుతున్నాం



వెంకటసాయినగర్ కాలనీలో డ్రైనేజీకి శాశ్వత పరిష్కారం చూపాలి. కాలనీ ఏర్పడినప్పటి నుంచి డ్రైనేజీ సమస్య ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యకు పరిష్కారం చూపడం లేదు. దోమలు, ఈగలతో అనారోగ్యానికి గురవుతున్నాం. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం. – తాడూరి వెంకన్న, కాలనీవాసి

శాశ్వత పరిష్కారం చూపుతాం

కాలనీకి అవుట్ లెట్ లేకపోవడంతో సమస్య తలెత్తుతుంది. కాలనీ దిగువ ప్రాంతంలో పెద్ద సెప్టిక్ ట్యాంక్‌ను నిర్మిస్తున్నారు. ఆ పనులు పూర్తి కాగానే కాలనీ ప్రధాన రహదారిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడతాం. ఎస్టిమేషన్ వేసి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. రాగానే పనులు ప్రారంభిస్తాం. – శ్రీనివాస్‌రావు, ఇంజనీరింగ్ విభాగం ఏఈ

మంత్రి కేటీఆర్‌ను కలిసిన భేతి సుభాష్‌రెడ్డి



మంత్రి కేటీఆర్‌ను కలిసిన సుభాష్‌రెడ్డి

హబ్సిగూడ : తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను ఉప్పల్ నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్‌చార్జి భేతి సుభాష్‌రెడ్డి సోమవారం ఆయన నివాసంలో కలిసి ప్రజా సమస్యలపై వివరించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన మంత్రిని కోరారు. మంత్రిని కలిసిన వారిలో ఉప్పల్ టీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, లేతాకుల రఘుపతిరెడ్డి ఉన్నారు.

పందుల స్వైర విహారం




మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవానీనగర్, న్యూభవానీనగర్ కాలనీలో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో స్థానిక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీవాసులు రోగాల బారిన పడే అవకాశం ఉంది. మున్సిపల్ సిబ్బంది స్వైర విహారం చేస్తున్న పందులు, కుక్కలను పట్టుకెళ్లాలి.

– పి.నిర్మల, భవానీనగర్

(మల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)

పబ్లిక్ డిమాండ్

కుక్కలు బాబోయ్..



కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్ చక్రిపురం కాలనీలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా తిరుగుతూ రోడ్డు వెంట వెళ్తున్న వారిపై దాడులకు పాల్పడుతూ భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు చొరవ తీసుకోవాలి.

– రాఘవరెడ్డి (చక్రిపురం కాలనీ)

(చర్లపల్లి డివిజన్ సాక్షి గ్రూప్‌లో పోస్టు చేశారు)

విఘ్నరాజా నమోస్తుతే..!



పార్వతీ తనయుడి సేవలో నగరవాసులు తరిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించి భక్తిభావంతో గడుపుతున్నారు. ఎటు చూసినా ఆధ్యాత్మిక వాతావరణమే.. ఏ గల్లీలో వెతికినా ఆనంద సందోహమే..! ఆ చిత్రాల్నే పలువురు సాక్షి డివిజన్ వాట్సప్ గ్రూప్‌లలో పోస్ట్ చేశారు.




తాళ్ల బాలకృష్ణ, ఎస్వీనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు
(చర్లపల్లి డివిజన్ గ్రూప్‌లో పోస్టు చేశారు)



చక్రిపురంలో విజయ్‌కుమార్‌రెడ్డి దంపతులు.
(చర్లపల్లి డివిజన్ గ్రూప్‌లో పోస్టు చేశారు)



యాదిరెడ్డి (రెడ్డి కాలనీ)
(చర్లపల్లి డివిజన్ గ్రూప్‌లో పోస్టు చేశారు)



ముంబైలోని కమాటీపురలో పూజ చేస్తున్న అక్క, బావ
- ఎ.సురేష్, కుషాయిగూడ (చర్లపల్లి గ్రూప్‌లో పోస్టు చేశారు)



చర్లపల్లి కొలనులో వినాయకున్ని నిమజ్జనం చేస్తున్న రాఘవరెడ్డి కుటుంబ సభ్యులు
(చర్లపల్లి డివిజన్ గ్రూప్‌లో పోస్టు చేశారు)



సూర్యానగర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బీజేపీ మహిళా నాయకురాలు శశికళ
(మల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)



ఓల్డ్ మల్లాపూర్ పఠాన్ బస్తీలో గణనాథుడికి ప్రత్యేక పూజలు
(మల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)



ఎస్వీనగర్‌లో అన్నదానం
(మల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)



మల్లాపూర్‌లో నిమజ్జనానికి వినాయకుడిని తరలిస్తున్న శైలేష్‌రెడ్డి
(మల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)



బ్రహ్మపురి కాలనీలో ప్రత్యేక పూజలు
(మల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)

గణపతి బొప్పా మోరియా

నియోజక వర్గంలో వినాయక ఉత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు స్థానిక భక్తులు, అధికార, అనధికార ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అక్కడక్కడ ఏర్పాటు చేసిన భారీ మండపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సాయంత్రం కాగానే నియోజక వర్గంలో పండగ వాతావరణం కనిపిస్తుంది. వివిధ మండపాల వద్ద ఏర్పాటు చేసిన రంగు రంగుల విద్యుద్దీపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

\- ఉప్పల్ జోన్ బృందం


ఫీర్జాదిగూడలోని మల్లికార్జున్‌నగర్‌లో..


రాఘవేంద్ర నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఫేస్-2లో...


కాప్రా చెరువు వద్ద ..


నాచారం భవానీ నగర్ కాలనీలో..


చర్లపల్లి డివిజన్ వీఎన్‌రెడ్డినగర్‌లో..తాడూరి, గొల్లూరి


ఉప్పల్ స్వరూప్‌నగర్ సంజన మాలతి అపార్టుమెంట్‌లో ..


ఫ్రెండ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


మాడిశెట్టి సుదర్శన్ ఆధ్వర్యంలో..


ఉప్పల్ గాంధీ బొమ్మ వద్ద ఏర్పాటుచేసిన వినాయకుడు


ఉప్పల్ డివిజన్ హైకోర్టు కాలనీ వద్ద ..

ఆకస్మిక తనిఖీ



ఏఎస్‌రావునగర్: ఈసీఐఎల్ చౌరస్తా సమీపంలోని టీఎస్‌ఐఐసీ కాలనీ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌ను సోమవారం రాష్ట్ర మహిళా అభివృద్ధి సంస్థ చైర్మన్ గుండు సుధారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డితో కలసి హాస్టల్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. హాస్టల్ భవనం వివరాలను వార్డెన్ బుచ్చమ్మను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అభివృద్ధి సంస్థ మేనేజర్ విజయశ్రీ, టీఆర్‌ఎస్‌నాయకులు పి. మణిపాల్‌రెడ్డి, సురేందర్, టింకు, నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘అభయ’ ఉషాకు ‘ఉమెన్ ఎక్స్‌లెన్సీ’ అవార్డు ప్రదానం

ఏఎస్‌రావునగర్: మహిళాభివృద్ధి కోసం విశేష కృషి చేస్తున్న అభయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు ధీరం ఉషాకు మధర్ థెరిస్సా పుట్టిన రోజు సందర్భంగా ఇండియన్ ఉమెన్ సమ్మిట్ 2017 పేరుతో ఫిలింనగర్‌లోని తెలుగు పిల్మ్ చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో ‘ఉమెన్ ఎక్స్‌లెన్సీ అవార్డు’ను ప్రదానం చేశారు. ప్రో ఫ్యాషన్‌ఇనిస్టిట్యూట్ డైరెక్టర్‌గా 20 ఏళ్ల నుంచి కుట్టుశిక్షణ, ఫ్యాషన్ డిజైనింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, జ్యూట్, పేపర్ వస్తువుల తయారీ, పెయింటింగ్స్ తదితర కోర్సులో మహిళలకు ఉచిత శిక్షణ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఉషా మాట్లాడుతూ.. అవార్డు బాధ్యత మరింత పెరిందని, మహిళ అభ్యున్నతి కోసం శక్తి వంన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

చర్లపల్లిలో స్పెషల్ డ్రైవ్

కుషాయిగూడ: చర్లపల్లి పారిశ్రామికవాడలోని ఆయిల్ కంపెనీల వద్ద ఐలా అధికారులు సోమవారం స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించారు. కంపెనీల ఎదుట ఇష్టారాజ్యంగా లారీలను పార్కు చేయడంతో అనేక సమస్యలు, ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించినట్లు ఐలా జోనల్ మేనేజర్ మాధవి తెలిపారు. రోడ్డు వెంట నిలిపిన వాహనాలను క్లియర్ చేయించి లారీ అసోసియేషన్, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఐలా కమిషనర్ విజయ, ఐలా సెక్రటరీ రోషిరెడ్డి, డీఈ శ్రీనివాస్, రాంబాబు, గోపాల కృష్ణ పాల్గొన్నారు.


స్పెషల్ డ్రైవ్‌లో ఐలా అధికారులు

కల్యాణ మండపం కూల్చివేసిన వ్యక్తిపై కేసు

బోడుప్పల్: ఆర్చీ, కల్యాణ మండపం కూల్చివేసిన ఓ వ్యక్తిపై మేడిపల్లి పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మేడిపల్లి చౌరస్తా వద్ద సర్వే నంబరు 12, 13, 14, 15లో రామాలయం ఉంది. ఆ రామాలయానికి చెందిన ఆర్చీని, కల్యాణ మండపాన్ని రమేష్‌గౌడ్‌తో పాటు అతని అనుచరులు కూల్చివేశారు. స్థానికుల ఫిర్యాదుల మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్‌ఎఫ్‌సీ వద్ద రోడ్డు మరమ్మతులు



కుషాయిగూడ: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు పలుచోట్ల మరమ్మతులు చేపట్టారు. ఎన్‌ఎఫ్‌సీ ఎదురుగా రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారడంతో సోమవారం కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య మాన్‌సూన్ టీం సాయంతో రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చే సమస్యలపై సత్వరమే స్పందించాలన్నారు. ఇంజనీరింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి పాల్గొన్నారు.

మురుగు పరుగు



ఏఎస్‌రావునగర్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా కాప్రా డివిజన్ సాయిరాంనగర్‌లో డ్రైనేజీ పొంగిపొర్లి రోడ్డు మీద నడవలేని పరిస్థితి నెలకొంది. అధికారులకు ఫిర్యాదు చేసిన లాభం లేకుండా పోతుందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పడిన ప్రతి సారి పరిస్థితి ఇలాగే ఉంటుందని, తీవ్ర దుర్గంధం, దుర్వాసనతో కాలనీలో ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైన శాశ్వత పరిష్కరం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

సకాలంలో సర్టిఫికేట్లు ఇవ్వాలని వినతి

బోడుప్పల్: ఆదాయ సర్టిఫికేట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సకాలంలో అందించాలని కోరుతూ బోడుప్పల్ బీజేవైఎం అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌గౌడ్ మేడిపల్లి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు, వివాహం జరిగిన వారికి కల్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులకు సకాలంలో ఆదాయ సర్టిఫికేట్లు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒక వేళ దరఖాస్తుదారులు అప్లికేషన్‌లు తిరస్కరిస్తే వెంటనే వారికి సమాచారం ఇవ్వాలని ఆయన వినతి పత్రంలో కోరారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగపర్చుకోవాలి


సర్టిఫికేట్లను అందజేస్తున్న శేఖర్‌రావు

మేడిపల్లి : స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి పీఅండ్‌టీ కాలనీ శ్రీటెక్నాలజీ మేడిపల్లి–బోడుప్పల్ ఆధ్వర్యంలో ఆశ్రిత మహిళా మండలి సహకారంతో నిర్వహించిన ఉచిత బ్యూటీషియన్, టైలరింగ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సోమవారం సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమానికి కేంద్ర యువజన క్రీడా శాఖ, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ వైస్ చైర్‌పర్సన్ పేరాల శేఖర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బిక్కు నాయక్, బోడుప్పల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు గోనే శ్రీనివాస్, విజయ, నిర్వాహకులు సరోజిని దేవి, అంజన్, వినోద, సతీష్, మధుసూదన్ పాల్గొన్నారు.

ఇంగ్లిష్

ద డార్క్ టవర్:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.20; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.2.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.2.30, రా.8.10; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.35;

ఆనబెల్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.30, రా.8.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.00, మ.2.15, రా.8.30; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) సా.4.15; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, మ.3.40, రా.11.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.15, సా.5.25, రా.10.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.30, రా.10.45; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.12.30, సా.5.15, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.30, సా.4.55, రా.8.20; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.15, మ.1.45, సా.5.05, రా.10.40; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.4.55;

హిందీ

ఏ జెంటిల్‌మ్యాన్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.50, రా.7.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.30, రా.7.45; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) సా.4.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.2.00, రా.7.30, 10.20; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.40, రా.10.30; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.40, మ.1.35, రా.7.15, 10.10; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.25, సా.4.25, రా.11.05; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.00, మ.12.50, రా.7.35, 10.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.00, మ.3.20, రా.7.45, 10.30; లక్ష్మీకళ సినీప్రైడ్ (మూసాపేట్) సా.5.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.55, రా.7.45, 10.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.10, మ.1.05, రా.7.25, 10.50; రామకృష్ణ (అబిడ్స్) సా.6.00, రా.9.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.00, మ.3.15, సా.5.45, రా.11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.45, మ.12.50, సా.5.00, రా.7.55, 10.50; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) రా.10.45; సెన్సేషన్ ఇన్‌సోమ్నియా (ఖైరతాబాద్) మ.12.00, రా.7.00, 10.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.15, రా.9.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, రా.7.40, 10.30; వెంకటరమణ మెగాప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15;

ఖైదీ బ్యాండ్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) మ.1.55, రా.10.55; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.30; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) ఉ.11.30, మ.2.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.05; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.5.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.8.15; పి.వి.ఆర్. సెంట్రల్ సా.5.05; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.40, రా.8.00; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.12.50, రా.7.30;

బరేలీ కీ బర్ఫీ:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.20; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.5.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) రా.10.00;

బాబు మొషాయ్ బందూక్ బాజ్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) సా.4.40;బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.1.40; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.4.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.7.35; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00; పద్మావతి సినీప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.10.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.5.00;

టాయ్‌లెట్–ఏక్ ప్రేమ్ కథ:
ఐనాక్స్ (బంజారాహిల్స్) రా.10.20; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.10.10; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.1.40;

స్నిఫ్:
ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) సా.4.55; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.12.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.35; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.55; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.3.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.3.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.8.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.3.00;

కదిలిన అధికార యంత్రాంగం

రూ. 2 కోట్ల తో భూగర్భ డ్రైనేజీ పనులు చేపడతామన్న జోనల్ కమిషనర్

సాక్షి ఎఫెక్ట్..

నాచారం: 'సాక్షి'లో వచ్చిన మురుగునీటిలో ఇందిరానగర్ కథనంపై సోమవారం జీహెచ్‌ఎంసీ అధికారులు, రెవెన్యూ అధికారులు స్పందించారు. సోమవారం జీహెచ్ ఎంసీ ఈస్ట్ జోనల్ కమిషనర్ గంగాధర్‌రెడ్డి కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, కాప్రా సర్కిల్ అధికారులతో కలసి ఇందిరా నగర్‌లో పర్యటించారు. ఆర్‌డీఓ హన్మంతురెడ్డి ఉప్పల్ రెవెన్యూ అధికారులతో కలసి నాచారం ఇందిరా నగర్ కాలనీలో పర్యటించారు. అనంతరం వర్షానికి కుంగి పోయిన షిల్ట్ చాంబర్‌ను అధికారులు పరిశీలించారు. పెద్ద పైపులతో షిల్ట్ చాంబర్‌కు మరమ్మతులు చేయాలని కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ కోరారు. స్పందించిన జోనల్ కమిషనర్ జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్ రెడ్డి తో ఫోన్‌లో మాట్లాడి ఇందిరానగర్ దుస్థితి వివరించారు. అనంతరం రూ. 2 కోట్ల జీహెచ్‌ఎంసీ నిధులతో ఇందిరానగర్ భూగర్భ డ్రైనేజీకి మరమ్మతులు చేస్తామని, 600 ఎంఎం డయా పైపులతో మరమ్మతులు చేస్తామని తెలిపారు. ఎస్‌సీ. రాజేందర్, కాప్రా సర్కిల్ డీసీ పంకజ, ఈఈ కోటేశ్వర్ రావు, డీఈ మాత్రు నాయక్, ఏఈ అభిషేక్, ఎఎంహెచ్‌ఓ మంజుల, ఇరిగేషన్ డీఈ ప్రసాద్, ఉప్పల్ రెవెన్యూ అధికారులు స్థానిక నాయకులు సాయిజెన్ శేఖర్, మల్లికార్జున్‌గౌడ్, పోతగాని గోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.



ఆక్రమణదారుల నుంచి ఆలయాన్ని కాపాడండి

మేడిపల్లి: మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వరంగల్ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సర్వే నంబర్. 12, 13, 14, 15లలో శ్రీరాములు ఆలయం ఆక్రమణకు గురైందని బీజేపీ ఫీర్జాదిగూడ అధ్యక్షుడు ఎడవల్లి రఘువర్దన్‌రెడ్డి స్థానికులతో కలసి సోమవారం ఎస్సైకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయానికి 12 గుంటల భూమిని కేటాయించినట్లు సీల్‌డీడ్ డాక్యుమెంటు 6317/78లో ఉందన్నారు. అయితే గుడి వారసులమని చెప్పుకుంటూ రాముగౌడ్, అతని అనుచరులు గుడిలోని కల్యాణమండపాన్ని తొలగించారని తెలిపారు. విగ్రహాలను తొలగించి గుడి స్థలాన్ని ఆక్రమించిన సదరు వ్యక్తులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని, గుడి స్థలాన్ని రక్షించాలని, గుడిని మరల పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చంద్రయ్యగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, స్వరూప్, మోహన్‌జీ, రాజిరెడ్డి, జయపాల్‌రెడ్డి, పవన్ రెడ్డి, సంకీర్త్, దామోదర్‌రెడ్డి, రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఎస్సైకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సహస్ర లింగేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్‌గా జ్ఞానేశ్వర్

ఏఎస్‌రావునగర్: టీఎస్ఐఐసీ కాలనీలోని శ్రీసహస్ర లింగేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్‌గా జ్ఞానేశ్వర్ ఎన్నికయ్యారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సీహెచ్. ప్రణీత్‌కుమార్ తొలుత ఆలయ ట్రస్టీలు నియామకమైన సత్యనారాయణ గుప్తా, జ్ఞానేశ్వర్, గొల్ల పద్మ, నారా జనార్దన్, ఉట్ల యాదగిరి, సురేష్‌శర్మలచే ప్రమాణం చేయించారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో జ్ఞానేశ్వర్‌ను చైర్మన్‌గా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా ఎన్నికైన జ్ఞానేశ్వర్‌చే ప్రమాణ స్వీకారం చేయించారు. కార్పొరేటర్ పజ్జూరి పావనీ రెడ్డి, ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, ఆలయ ఈఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

ఏఎస్‌రావునగర్: నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాలమల్లేష్ విమర్శించారు. సోమవారం అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం కమలానగర్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో జరిగింది. సమావేశంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములుయాదవ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం మాటల గారడీతో యువతను మోసగిస్తుందని ఆరోపించారు. సమావేశంలో జిల్లా నాయకులు ఐలయ్య, దశరథ, దామోదర్‌రెడ్డి, లక్ష్మి, కృష్ణమూర్తి, మహేష్, సత్యప్రసాద్, బాలు, సోమాచారి పాల్గొన్నారు.




హర్షవర్ధన్‌రెడ్డి, నాగోల్



అమరావతి, బోడుప్పల్



ప్రత్యూష, శేఖర్, రామంతాపూర్



జయంత్, బోడుప్పల్



మణికంఠ, బోడుప్పల్



ప్రవళికారెడ్డి, రామంతాపూర్



విశ్వనాథ్, రామంతాపూర్



నల్ల కిరణ్, నాగారం



నేహారెడ్డి, కాప్రా



రామ్‌దాస్, కాప్రా



రోహన్ మిర్యాల, మేడిపల్లి



కిశోర్, రామంతాపూర్



హర్షిత, కుషాయిగూడ



శశాంక్, బోడుప్పల్



శ్రీధర్, రామంతాపూర్